జాతీయ దినపత్రిక
Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020
# ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం
Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi
సంపుటి :04 సంచిక :95 పేజీలు 8 వెల : 5 మంగళవారం 16 డిసెంబర్ 2025






## ప్రభుత్వ మెడికల్ కాలేజీలపై కమీషన్ల కక్కుర్తి
పీపీపీ అనే దుర్మార్గమైన మోడల్ అమలు
ప్రభుత్వ తీరుపై మండిపడ్డ అంబటి రాంబాబు

## స్టార్స్ ప్రాజెక్ట్ కింద రూ.4,400 కోట్ల
# ఆర్థిక సాయం

### రూ.1,270 కోట్ల అదనపు నిధుల మంజూరు చేయండి

### కేంద్రమంత్రి ప్రధాన్‌తో మంత్రి లోకేశ్ భేటీ



న్యూఢిల్లీ: సమగ్ర శిక్ష సంస్కరణల్లో భాగంగా స్టార్స్ ప్రాజెక్ట్ కింద రాష్ట్రానికి రూ.4,400 కోట్ల ఆర్థిక సాయం అందించి మద్దతుగా నిలవాలని కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను ఏపీ రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ కోరారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన రూ.1,270 కోట్ల అదనపు నిధుల మంజూరుకు ఆమోదం తెలిపాలని, పీఎం పోషణ్ పథకం కింద పైలట్ ప్రాతిపదికన రాష్ట్రంలో 155 స్మార్ట్ కిచెన్ల ఏర్పాటుకు అనుమతించాలని నారా లోకేష్ కేంద్రమంత్రికి విజ్ఞప్తి చేశారు. సోమవారం కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంధ్ర ప్రధాన్‌తో నారా లోకేష్ న్యూఢిల్లీలో సమావేశం అయ్యారు. రాష్ట్రంలో విద్యా ప్రమాణాల పెంపు కోసం కూటమి ప్రభుత్వం చేపడుతున్న చర్యలను ఈ సందర్భంగా కేంద్ర మంత్రికి వివరించారు. ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు కనీస సామర్థ్యాలైన పఠన, గణన నైపుణ్యాలు సాధించేందుకు గ్యారెంటీడ్ ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలు పెంపొందించేందుకు క్లిక్కర్ ఆధారిత ఇంటరాక్టివ్ క్లాస్ రూమ్ రెస్పాన్స్ సిస్టమ్ ను ప్రవేశపెట్టామని కేంద్రమంత్రితో లోకేష్ వెల్లడించారు. చిన్న వయసులోనే రాజ్యాంగ హక్కులు, బాధ్యతల గురించి తెలియజేసేందుకు రాజ్యాంగ దినోత్సవం నాడు 'ఆంధ్రప్రదేశ్ పాఠశాల శాసనసభ' పేరుతో విద్యార్థుల మాక్ అసెంబ్లీ నిర్వహించామని చెప్పారు. బాలల భారత రాజ్యాంగాన్ని పుస్తక రూపంలో తీసుకువచ్చామని.. దేశంలోనే మొదటిసారిగా ప్రభుత్వ పాఠశాలలు స్వయంగా నిర్వహించే సెంట్రల్ స్మార్ట్ కిచెన్ ను కడపలో ప్రారంభించామని మంత్రి వివరించారు. విద్యా ప్రమాణాలు పెంచడానికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ అభినందించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన 11 జవహర్ నవోదయ విద్యాలయాల(ఏఔ÷ఎ) మంజూరుతో పాటు, రాష్ట్రానికి ఇటీవల కాలంలో కేంద్రం కేటాయించిన 12 కేంద్రీయ విద్యాలయాల(ఐ÷ఎ) ఏర్పాటు, కార్యాచరణకు చర్యలు తీసుకోవాలని కోరారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో గుంటూరు జిల్లా చినకాకానిలో అభివృద్ధి చేసిన మోడల్ ఆటిజం సపోర్ట్ సెంటర్ ను ప్రారంభించాలని కేంద్ర ధర్మేంద్ర ప్రధాన్ ను ఈ సందర్భంగా మంత్రి లోకేష్ ఆహ్వానించారు. ఈ సమావేశంలో మంత్రి లోకేష్ వెంట కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, సహాయ మంత్రి పెమ్మసాని, ఎంపీలు పాల్గొన్నారు.

# కన్హా శాంతివనం
## సందర్శించిన చంద్రబాబు

### రెయిన్ ఫారెస్ట్..వృక్షశాస్త్ర పరిశోధనలపై ప్రశంసలు



రంగారెడ్డి: ఆధ్యాత్మికత ద్వారానే విశ్వ చైతన్యం సాధ్యమవుతుందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. సోమవారం హైదరాబాద్ శివారులోని కన్హా శాంతి వన ఆశ్రమాన్ని సందర్శించారు. ఈ సందర్శనలో భాగంగా కన్హా శాంతి వనం నిర్వాహకులు, శ్రీరామ చంద్ర మిషన్ ప్రెసిడెంట్ దాజీతో సమావేశమయ్యారు. శాంతివనంలో ప్రపంచంలోనే అతిపెద్ద ధ్యాన కేంద్రం ఉంది. అలాగే వెల్‌నెస్ సెంటర్, యోగా చేసుకునేందుకు సౌకర్యం, హార్ట్‌ఫుల్‌నెస్ ఇంటర్నేషనల్ స్కూల్, పుల్లెల గోపీచంద్ స్టేడియం వంటివి ఉన్నాయి. వీటిని దాజీతో కలిసి సీఎం చంద్రబాబు సందర్శించారు. కన్హా శాంతి వనం స్వర్గాన్ని తలపించేలా ఉందని, పర్యావరణాన్ని కాపాడుతూ శాంతి వనాన్ని తీర్చిదిద్దిన తీరు అద్భుతమని వ్యాఖ్యానించారు. రేపటి తరం నాయకులను తీర్చిదిద్దేలా హార్ట్‌ఫుల్‌నెస్ ఇంటర్నేషనల్ స్కూల్ నడుపుతున్నారని సీఎం ప్రశంసించారు. అలాగే శాంతివనంలో జరుగుతోన్న శాస్త్రీయ, వృక్షశాస్త్ర పరిశోధనల గురించి ముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు. శాంతి వనంలో చేపడుతున్న జీవ వైవిధ్యం, పర్యావరణ కార్యక్రమాలను వీక్షిస్తూ సీఎం చంద్రబాబు రెయిన్‌ఫారెస్ట్‌ను సందర్శించారు. రెయిన్ ఫారెస్ట్ రూపకల్పన, దానికి ఉన్న ఆధ్యాత్మిక ప్రాముఖ్యతను సీఎంకు దాజీ వివరించారు. అలాగే ధ్యాన మందిరం వెలుపల ఉన్న వర్షపు నీటి సంరక్షణ ప్రాంతమైన బాబాజీ వనాన్ని సీఎం సందర్శించారు. హార్ట్‌ఫుల్‌నెస్ గోపీచంద్ ఇంటర్నేషనల్ ట్రైనింగ్ అకాడమీని, ప్రపంచ స్థాయి శిక్షణా కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ..కన్హా శాంతి వనంలో ఆధ్యాత్మికత ఉట్టిపడే వాతావరణం ఉందన్నారు.

విద్యా రంగంలో కొత్త ప్రమాణాలు పాటిస్తూ హార్ట్‌ఫుల్‌నెస్ ఇంటర్నేషనల్ స్కూల్ చేపడుతున్న కార్యక్రమాలు బాగున్నాయన్నారు. ఏపీ ముఖ్యమంత్రి శాంతివనాన్ని సందర్శించడం సంతోషాన్నిస్తోందని శ్రీరామ చంద్ర మిషన్ ప్రెసిడెంట్ దాజీ అన్నారు. అలాగే విద్య, ఆరోగ్య సంరక్షణ, పర్యావరణ పరిరక్షణ వంటి రంగాల్లో సేవలను అందిస్తున్నామని దాజీ తెలిపారు.



## జోర్డాన్ చేరుకున్న ప్రధాని మోడీ
ఘనంగా స్వాగతించిన భారత సంతతి ప్రజలు

2లో..



# ముగిసిన మూడోదశ పోలింగ్ ప్రచారం

17న పోలింగ్... మూడ్రోజులపాటు మద్యం బంద్

ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్

2లో..



## 2029 ఎన్నికల్లో పోటీ చేస్తా: కవిత

హైదరాబాద్: తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత కీలక వ్యాఖ్యలు చేశారు. 2029 ఎన్నికల్లో పోటీ చేయనున్నట్లు తెలిపారు. ఆస్క్ కవిత పేరుతో ఎక్స్ వేదికగా నెటిజన్లతో ఆమె ముచ్చటించారు. ఈ సందర్భంగా ఓ నెటిజన్ అడిగిన ప్రశ్నకు ఆమె ఈ మేరకు సమాధానమిచ్చారు. పలు సామాజిక అంశాలపై పలువురు ప్రశ్నించగా.. వాటికి ఆమె సమాధానాలు చెప్పారు.

## ఉపాధిహామీని దెబ్బతీసే కుట్ర
పేదలను, రాష్ట్రాలను వంచిస్తున్న కేంద్రం

కొత్త చట్టాన్ని వెంటనే ఉపసంహరించాలి: సీతక్క




2లో..



2లో..

## కొత్త సర్పంచ్‌లను ఇబ్బంది పెడితే సహించం
వారికి అండగా జిల్లాల్లో ప్రత్యేక న్యాయ విభాగం ఏర్పాటు

నూతన సర్పంచుల సన్మాన కార్యక్రమంలో కెటిఆర్



2లో..

## జీహెచ్ఎంసీలో డివిజన్ల పెంపుపై సవాలు
హైకోర్టులో రాంనగర్ వాసి పిటిషన్

నేడు విచారణ జరపనున్న హైకోర్టు

# 50% రిజర్వేషన్ల పరిమితిని రద్దు చేయాల్సిందే

### ఢిల్లీలో బీసీ నేతల ధర్నా



ఢిల్లీ: దేశంలో రిజర్వేషన్లపై విధించిన 50% పరిమితిని ఎత్తివేసి, జనాభా ప్రకారం వాటిని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీసీ సంఘాల నేతలు సోమవారం ఢిల్లీలోని జంతర్‌మంతర్‌లో ధర్నా నిర్వహించారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ కమిటీ ఇచ్చిన 'చలో ఢిల్లీ' పిలుపు మేరకు ఆ సంఘం అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో బీసీలు మహాధర్నా నిర్వహించారు. తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, సీపీఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ, మాజీమంత్రి శ్రీనివాస్‌గౌడ్, ఎంపీలు వద్దిరాజు రవిచంద్ర, మల్లు రవి, మాజీ ఎంపీలు వి.హనుమంతరావు, రాపోలు ఆనందభాస్కర్, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కుంతియా, బీసీ సంక్షేమ సంఘం ఏపీ రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు, మహారాష్ట్ర అధ్యక్షుడు సచిన్ రాజోల్కర్‌లు పాల్గొని సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జనాభా నిష్పత్తి ప్రకారం రిజర్వేషన్లు అమలు చేయాలని బీసీలు సుదీర్ఘ పోరాటం చేస్తున్నా కేంద్రం తమ డిమాండ్లను విస్మరించడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధాని మోదీ బీసీ అయి ఉండి బీసీలకు న్యాయం చేయకపోవడం దురదృష్టకరమన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి అఖిలపక్షంతో వచ్చి ఈ అంశంపై ప్రధానిని కలవాలని డిమాండ్ చేశారు. ఒకవైపు భాజపా రిజర్వేషన్లు అమలు కాకుండా అడుగడుగునా అడ్డు పడుతోందని.. మరోవైపు రాహుల్‌గాంధీ, మల్లికార్జునఖర్గే వంటి నేతలు పార్లమెంటులో దీని గురించి కనీసం మాట్లాడటం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. బీసీ జేఏసీ వర్కింగ్ ఛైర్మన్ గుజ్జ కృష్ణ కార్యక్రమానికి సమన్వయకర్తగా వ్యవహరించారు.

**దేశవ్యాప్త ఉద్యమం చేస్తాం: ఆర్.కృష్ణయ్య**

చట్టసభల్లో బీసీ రిజర్వేషన్లను అమలు చేయాలన్న డిమాండ్‌తో దేశవ్యాప్త ఉద్యమం చేయనున్నట్లు రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య ప్రకటించారు. ఈ అంశంపై ఇక్కడి తెలంగాణభవన్‌లో నిర్వహించిన సెమినార్‌లో ఆయన మాట్లాడారు. దేశంలోని చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లు అమలు చేయాలని కేంద్రం నిర్ణయించిన నేపథ్యంలో బీసీలకూ తప్పనిసరిగా జనాభా ప్రకారం ఆ ప్రయోజనాలు అందించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ, ఏపీల్లో స్థానిక సంస్థల్లో బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించేందుకు రాజ్యాంగ సవరణ చేయాలని డిమాండ్ చేశారు.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం

# ముగిసిన మూడోదశ పోలింగ్ ప్రచారం




హైదరాబాద్: రాష్ట్రంలో తుది విడత పంచాయతీ ఎన్నికల ప్రచారం ముగిసింది.

సోమవారం సాయంత్రంతో ప్రచారం ముగియగా, బుధవారం ఎన్నికలు జరుగనున్నాయి. డిసెంబర్ 11న తొలి విడత, 14న రెండో విడత పంచాయతీ ఎన్నికలు జరిగాయి. తుది విడత ఎన్నికలు డిసెంబర్ 17న జరగనున్నాయి. దీంతో అభ్యర్థుల ఎన్నికల ప్రచారం సోమవారం ముగిసింది. ఇన్ని రోజులు గ్రామాల్లో హోరెత్తించిన మైకులు మూగబోయ్యాయి. డిసెంబర్ 17న 182 మండలాలు 4157 గ్రామ పంచాయతీలు,28, 406 వార్డుల్లో పోలింగ్ జరగనుంది. తుది విడతలో 394 గ్రామ పంచాయతీలు ఏకగ్రీవమయ్యాయి. తుది విడత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో 53 లక్షల 6వేల 401 మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకో నున్నారు. ఇందులో 26 లక్షల 1861 పురుష ఓటర్లు, 27 లక్షల 4 వేల 394 మంది మహిళా ఓటర్లు ఉన్నారు. అలానే146 మంది ఇతర ఓటర్లు ఉన్నారు. తుది విడత పంచాయతీ ఎన్నికల కోసం 36 వేల 483 పోలింగ్ కేంద్రాలను రాష్ట్ర ఎన్నికల సంఘం ఏర్పాటు చేసింది. ఎన్నికలు జరుగనున్న గ్రామాల్లో సోమవారం సాయంత్రం 6 గంటల నుంచి బుధవారం సాయంత్రం 6 గంటల వరకు మద్యం దుకాణాలు మూతపడనున్నాయి. బుధవారం ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు తుది విడత గ్రామ పంచాయతీ పోలింగ్ జరగనుంది. 2గంటల నుంచి కౌంటింగ్ జరిగిప ఫలితాలు ప్రకటిస్తారు. ఇక రెండో విడత పంచాయతీ ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ దుమ్మురేపింది. మొత్తం 4,333 స్థానాల్లో సగాని కంటే ఎక్కువ గెలిచి ఆధిక్యాన్ని చాటారు. సిద్దిపేట, కుమురం భీం, జనగామ, నిర్మల్ జిల్లాల మినహా మిగిలిన జిల్లాల్లో కాంగ్రెస్ బలపరిచిన వారే మెజారిటీ స్థానాలను కైవసం చేసుకున్నారు. తొలి విడత మాదిరిగానే రెండో విడతలోనూ ప్రతిపక్ష బీఆర్ఎస్ గట్టి పోటీ ఇచ్చి రెండో స్థానంలో నిలిచింది. బీజేపీ మద్దతుదారులకు నిర్మల్ జిల్లాలో మెజారిటీ స్థానాలు వచ్చాయి. మూడో విడతలో మొత్తం 394 గ్రామ పంచాయతీలు ఏకగ్రీవమయ్యాయి. పోలింగ్‌ను దృష్టిలో ఉంచుకుని,

పోలింగ్ ప్రశాంతంగా జరిగేందుకు పటిష్ట భద్రత ఏర్పాట్లు చేస్తున్నారు. అయితే.. ఇప్పటి వరకు జరిగిన రెండు విడతల్లో అధికార కాంగ్రెస్ పార్టీ హవా

కొనసాగుతోంది. రెండో స్థానంలో బీఆర్ఎస్ అభ్యర్థులు విజయాలు సాధిస్తుండగా.. మూడో స్థానంలో బీజేపీ అభ్యర్థులు గెలుపొందుతున్నారు. అంతేకాకుండా.. కొన్ని కొన్ని చోట్ల ఓట్లు సమంగా రావడంతో అభ్యర్థులు చివరకు టాస్ తో విజయం సాధిస్తున్నారు.

# ఉపాధిహామీని దెబ్బతీసే కుట్ర



హైదరాబాద్: మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తోందని తెలంగాణ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క ఆరోపించారు. పథకం పేరునే కాకుండా దాని ఆత్మను, అమలు విధానాన్ని మార్చేలా కేంద్రం వ్యవహరిస్తోందని విమర్శించారు. కేంద్రం తన నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. గ్రామీణ పేదలకు ఉపాధి భరోసా కల్పించాలన్న మహాత్మాగాంధీ ఆలోచనలకు విరుద్ధంగా కేంద్రం తీసుకుంటున్న నిర్ణయాలను ఆమె తప్పుబట్టారు. కేంద్ర విధానం పేదలను, రాష్ట్రాలను శిక్షించే విధంగా ఉందని ఆక్షేపించారు. మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును ' వికసిత్ భారత్–గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అజీవిక మిషన్' గా మార్చేందుకు కేంద్ర ప్రభుత్వం లోక్‌సభలో ప్రవేశపెట్టిన బిల్లును ఆమె తప్పుబట్టారు. గతంలో వంద శాతం నిధులు వెచ్చించి.. పథకాన్ని అమలు చేసిన కేంద్రం ఇప్పుడు తన వాటాను 60 శాతానికి తగ్గించి, మిగిలిన 40 శాతం భారాన్ని రాష్ట్రాలపై మోపడం అన్యాయమని మంత్రి సీతక్క అన్నారు. ఇది రాష్ట్రాల ఆర్థిక స్థితిపై తీవ్ర ప్రభావం చూపే నిర్ణయమని, కేంద్రం తన బాధ్యతల నుంచి తప్పించుకునే ప్రయత్నమేనని విమర్శించారు. పథకం పేరు నుంచి మహాత్మా గాంధీ పేరును తొలగించడం ద్వారా గాంధీజీ ఆలోచనలు, విలువల పట్ల కేంద్ర ప్రభుత్వానికి ఉన్న వ్యతిరేక వైఖరి స్పష్టంగా కనిపిస్తోందని సీతక్క ఆరోపించారు. మొదటి నుంచే ఈ పథకం నరేంద్ర మోదీ ప్రభుత్వానికి ఇష్టం లేదని, అందుకే దశలవారీగా బలహీనపరిచే కుట్రలకు తెరలేపుతోందని విమర్శించారు.

# రాష్ట్రంలో కాంగ్రెస్ గూండాగిరి

**సోమార్‌పేట్ గ్రామ ఘటనపై కెటిఆర్ ఆగ్రహం**

**తక్షణ చర్యలు తీసుకోవాలని ఎస్పీకి ఫోన్‌లో ఫిర్యాదు**

హైదరాబాద్: రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి శాంతిభద్రతలు క్షీణిస్తున్నాయని, ఆ పార్టీ నాయకుల గూండాగిరి రోజురోజుకూ శృతి మించుతోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గంలో జరిగిన అమానుష ఘటనపై ఆయన తీవ్రంగా స్పందించారు. సర్పంచ్ ఎన్నికల ఫలితాల అనంతరం కాంగ్రెస్ నేతలు భౌతిక దాడులకు తెగబడటం పిరికిపంద చర్య అని మండిపడ్డారు.

ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని సోమార్‌పేట్ గ్రామంలో సర్పంచ్ ఎన్నికల ఫలితాల అనంతరం ఉద్రిక్తత చోటుచేసుకుంది. గ్రామంలో బీఆర్ఎస్ తరపున సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసిన బిట్ల బాలరాజు, ఫలితాల తర్వాత తన కుటుంబ సభ్యులు, అనుచరులతో కలిసి ఇంటి ముందు కూర్చుని ఉన్నారు. ఈ క్రమంలో ఎన్నికల్లో గెలుపొందిన కాంగ్రెస్ అభ్యర్థి స్థానిక మండల అధ్యక్షుడు సాయిబాబా ట్రాక్టర్‌తో అక్కడకు వచ్చి బీభత్సం సృష్టించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంది. నన్ను ఎవరూ ఏం చేయలేరు అంటూ విర్రవీగుతూ.. నిల్చున్న వారిపైకి ట్రాక్టర్ ఎక్కించి ఢీకొట్టారు. ఈ దాడిలో బీఆర్ఎస్ అభ్యర్థి బాలరాజుతో పాటు ఆయన అనుచరులకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే స్పందించిన స్థానికులు వారిని ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న వెంటనే కేటీఆర్, ఎల్లారెడ్డి నియోజకవర్గ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్‌కు ఫోన్ చేశారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను అడిగి తెలుసుకున్నారు. గాయపడిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తల ఆరోగ్య పరిస్థితిపై వాకబు చేశారు. పార్టీ వారికి అండగా ఉంటుందని, అధైర్య పడవద్దని భరోసా కల్పించారు. అనంతరం కామారెడ్డి జిల్లా ఎస్పీకి కేటీఆర్ స్వయంగా ఫోన్ చేశారు. సోమార్‌పేట్ ఘటనను వివరించి, బాధ్యులపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అధికారం ఉంది కదా అని కాంగ్రెస్ నేతలు హత్యాయత్నాలకు పాల్పడుతుంటే పోలీసులు చూస్తూ ఊరుకోవాలా అని ప్రశ్నించారు. దాడికి పాల్పడిన వారిపై వెంటనే క్రిమినల్ కేసులు నమోదు చేసి అరెస్టు చేయాలని కోరారు. రాష్ట్రంలో ఇదే పరిస్థితి కొనసాగితే బీఆర్ఎస్ శ్రేణులు చూస్తూ ఊరుకోబోవని, ప్రజలు, కార్యకర్తలు తిరగబడే రోజు దగ్గర్లోనే ఉందని కేటీఆర్ హెచ్చరించారు. అదే జరిగితే రాష్ట్రంలో శాంతిభద్రతల సమస్య తలెత్తుతుందని, అప్పుడు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. చట్టం తన పని తాను చేయకపోతే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని స్పష్టం చేశారు. గాడి తప్పిన కాంగ్రెస్ నేతలను కట్టడి చేయాల్సిన బాధ్యత పోలీసులదే అని ఆయన తేల్చిచెప్పారు.

# ఓట్ చోరీ వ్యవహారం కాంగ్రెస్‌దే

**ఇండియా కటమికి దానితో సంబంధం లేదు**

**కాశ్మీర్ సిఎం ఒమర్ అబ్దుల్లా సంచలన వ్యాఖ్య**

శ్రీనగర్: ఓట్ల చోరీ ఆరోపణలతో విపక్ష పార్టీలు కేంద్రాన్ని లక్ష్యంగా చేసుకుంటున్నాయి. ముఖ్యంగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ దీన్ని ప్రధాన అస్త్రంగా మలచుకున్నారు. ఈ క్రమంలోనే ప్రతిపక్ష 'ఇండియా' కూటమిలోని ఎన్సీ నేత, జమ్మూకశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా కీలక వ్యాఖ్యలు చేశారు. ఓట్ల చోరీ అంశాన్ని కాంగ్రెస్ లేవనెత్తుతోందని, దీనికి 'ఇండియా' కూటమికి ఎటువంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ఆరోపిస్తున్న ఓట్ల చోరీ, ఎన్నికల్లో అక్రమాలపై సీఎం ఒమర్ అబ్దుల్లా మాట్లాడుతూ.. ఇండియా కూటమికి ఈ వ్యవహారంతో ఎటువంటి సంబంధం లేదు. ప్రతి పార్టీకి తన సొంత అజెండాను నిర్దేశిరచుకునే స్వేచ్ఛ ఉంది. ఓట్ల చోరీ, ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)లను హస్తం పార్టీ తన ప్రధాన అంశాలుగా చేసుకుంది. ఏం చేయాలో వాళ్లకి మనం చెప్పలేం కదా అని అన్నారు. ఈ అంశంపై కాంగ్రెస్ దిల్లీలో 'ఓట్ చోర్... గద్దీ ఛోడ్' బహిరంగ సభ నిర్వహించిన మరుసటి రోజే ఆయన ఈమేరకు స్పందించారు.'ఇండియా' కూటమి పరిస్థితి వెంటిలేటర్‌పై ఉన్నట్లుందని ఒమర్ అబ్దుల్లా ఇటీవల వ్యాఖ్యానించిన విషయం తెలిసిందే. బిహార్ ఎన్నికల విషయంలో విపక్ష కూటమి పట్టింపు లేనట్లుగా వ్యవహరించిందని ఆరోపించారు. మరోవైపు.. దిల్లీ సభలో రాహుల్ గాంధీ ప్రసంగిస్తూ.. కేంద్రంలోని మోదీ సర్కారును గద్దె దించేందుకు కాంగ్రెస్ కంకణం కట్టుకుందని, సత్యం.. అహింసా మార్గంలోనే దానిని సాధిస్తామన్నారు. భాజపా కోసం ఎన్నికల సంఘం పనిచేస్తోందని ఆరోపించారు.

# టిమ్స్ హాస్పిటల్స్ పనుల్లో వేగం పెంచాలి

**నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేయాలి**

**ఆర్ అండ్ బి స్పెషల్ సిఎస్ వికాస్ రాజ్**

హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు,రోడ్లు భవనాలు శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి సూచనల మేరకు ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్ సోమవారం అల్వాల్ టిమ్స్ హాస్పిటల్ నిర్మాణ పనులను పరిశీలించారు. నిర్మాణ ప్రాంగణం కలియతిరిగిన స్పెషల్ సిఎస్ వికాస్ రాజ్ ఇంజనీర్లను,వర్క్ ఏజెన్సీని పనుల పురోగతిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా ఆర్ అండ్ బి అధికారులకు,నిర్మాణ సంస్థకు పలు కీలక ఆదేశాలు జారీచేశారు.

రాష్ట్ర ప్రభుత్వం టిమ్స్ హాస్పిటల్స్ నిర్మాణం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుందని,త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని కృత నిశ్చయంతో ఉందని అన్నారు. అల్వాల్ టిమ్స్ హాస్పిటల్ 12,14,060 చదరపు అడుగుల విస్తీర్ణంలో సుమారు 1196 కోట్ల అంచనా వ్యయంతో నిర్మిస్తున్నామని, ముఖ్యమంత్రి ఆర్ అండ్ బి శాఖ మంత్రి రెగ్యులర్ గా నిర్మాణ పురోగతిపై మానిటరింగ్ చేస్తున్నారని చెప్పారు. ఇప్పటికే పూర్తి నాణ్యతతో స్ట్రక్చరల్ వర్క్ పూర్తయిందని,95శాతం బ్రిక్ వర్క్, ప్లాస్టరింగ్ పూర్తయిందని, 60శాతం , ఫ్లోరింగ్, పెయింటింగ్ వర్క్స 50శాతం మేర పూర్తయి వేగంగా పనులు జరుగుతున్నాయని అన్నారు. మొత్తంగా టిమ్స్ అల్వాల్ పనులు 70శాతం శాతం పూర్తయ్యాయని చెప్పారు. 2026 మార్చి చివరి నాటికి అన్ని రకాల పనులు పూర్తయి,ప్రారంభానికి సిద్ధం చేయాలని ఆర్ అండ్ బి ఇంజనీర్లను, వర్క్ ఏజెన్సీని స్పెషల్ సిఎస్ వికాస్ రాజ్ ఆదేశించారు. ఆరోగ్య శాఖ అధికారులను

సమన్వయం చేసుకుంటూ పనులు పూర్తి చేయాలని అన్నారు. రెగ్యులర్ గా ఫీల్డ్ విజిట్ చేస్తానని అందరూ అలెర్ట్ గా పనిచేస్తూ..ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చేందుకు కృషి చేయాలని అన్నారు. ఆయన వెంట ఆర్ అండ్ బి సి.ఈ లు రాజేశ్వర్ రెడ్డి,లింగారెడ్డి,పలువురు ఈ.ఈ, డి.ఈ లు ఫీల్డ్ ఇంజనీర్లు,ఆఇఅ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్ట్స్ నిర్మాణ సంస్థ ప్రతినిధులు తదితరులు ఉన్నారు.

# జోర్డాన్ చేరుకున్న ప్రధాని మోడీ

**ఘనంగా స్వాగతించిన భారత సంతతి ప్రజలు**

అమ్మాన్:భారతీయ సంతతి భారత్–జోర్డాన్ సంబంధాలకు గణనీయమైన కృషి చేస్తున్నారని భారత ప్రధాని నరేంద్ర మోదీ చెప్పారు. ప్రధాని మోదీకి జోర్డాన్ రాజధాని అమ్మాన్‌లో భారతీయ సంతతి నుంచి అపూర్వ స్వాగతం లభించింది. మూడు దేశాల పర్యటనలో భాగంగా సోమవారం మొదటి జోర్డాన్‌కు చేరుకున్న ప్రధాని మోదీని హోటల్ వద్ద జోర్డాన్ లోని భారత సంతతికి చెందిన వారు

భారత జాతీయ జెండాను చేతబట్టి ప్రధాని మోదీకి నమస్కరించి స్వాగతం చెప్పారు. ఈ సందర్భంగా ప్రధాని వారిని ప్రేమతో పలుకరించారు. యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ప్రధాని నరేంద్ర మోదీ ఇవాళ డిసెంబర్ 15 నుంచి 18 వరకు జోర్డాన్, ఇథియోపియా, ఒమన్ మూడు దేశాల్లో పర్యటిస్తారు. ఈ పర్యటన ద్వారా ఆయా దేశాలతో పురాతన సంస్కృతిక సంబంధాలతో పాటు ఆధునిక ద్వైపాక్షిక భాగస్వామ్యాలను మరింత బలోపేతం చేయాలన్నది ప్రధాని పర్యటన ప్రధాన లక్ష్యం. ప్రధాని మోదీ.. జోర్డాన్ సందర్శన భారత్–జోర్డాన్ దౌత్య సంబంధాల 75వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని జరుగుతోంది. ఈ పర్యటనలో ప్రధాని మోదీ.. జోర్డాన్ రాజు అబ్దుల్లా ఎఐ ఇబ్న్ అల్ హుస్సేన్, ఆ దేశ ప్రధాని జాఫర్ హసన్‌లతో భేటీ కానున్నారు. జోర్డాన్ పర్యటన అనంతరం ప్రధాని మోదీ ఇథియోపియా, ఒమన్ దేశాల్లో పర్యటిస్తారు.

# కొత్త సర్పంచ్‌లను ఇబ్బంది పెడితే సహించం

రాజన్నసిరిసిల్ల:రాష్ట్రంలో కొత్తగా ఎన్నికైన సర్పంచులను ఇబ్బంది పెట్టాలని చూస్తే సహించేది లేదని, వారి రక్షణ కోసం ప్రతి జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ తరఫున ప్రత్యేక న్యాయ విభాగాన్ని ఏర్పాటు చేస్తున్నామని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రకటించారు. సిరిసిల్లలోని తెలంగాణ భవన్‌లో రాజన్న సిరిసిల్ల జిల్లా నుంచి గెలుపొందిన నూతన సర్పంచుల సన్మాన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా గెలిచిన అభ్యర్థులను అభినందిస్తూ, వారికి భవిష్యత్ కార్యాచరణపై దిశానిర్దేశం చేశారు. సర్పంచ్ ఎన్నికల్లో గెలిచిన బీఆర్ఎస్ మద్దతుదారులు కాంగ్రెస్ పార్టీ బెదిరింపులకు భయపడవద్దని కేటీఆర్ భరోసా ఇచ్చారు. 'మిమ్మల్ని సస్పెండ్ చేస్తాం, ఇబ్బంది పెడతాం అని ఎవరైనా అధికారులు గానీ, పాలకపక్ష నేతలు గానీ బెదిరిస్తే ఒక్క క్షణం కూడా ఆలోచించకండి. వెంటనే పార్టీని సంప్రదించండి. మీ కోసం ప్రతి జిల్లాలో లీగల్ సెల్ ఏర్పాటు చేస్తున్నాం. అరగంటలో పార్టీ యంత్రాంగం మీకు అండగా నిలుస్తుంది, కోర్టు ద్వారా మన హక్కుల కోసం కొట్లాడుదాం' అని కేటీఆర్ స్పష్టం చేశారు. రాజ్యాంగబద్ధంగా గ్రామాలకు రావాల్సిన ÷నాన్స్ కమిషన్ నిధులను ఎవరూ ఆపలేరని, ఆ నిధులు సాధించుకునే బాధ్యత తాము తీసుకుంటామని హామీ ఇచ్చారు. కేవలం రెండేళ్ల పాలనలోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చిందని కేటీఆర్ విమర్శించారు. రైతుబంధు, రుణమాఫీ, పెన్షన్లు, మహిళలకు తులం బంగారం వంటి హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని మండిపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో 40 నుండి 70 శాతం స్థానాల్లో బీఆర్ఎస్ మద్దతుదారులు గెలవడమే ఇందుకు నిదర్శనమని అన్నారు. సూర్యాపేట జిల్లాలో మల్లయ్య యాదవ్ హత్య, తిప్పర్తిలో కిడ్నాప్ వంటి ఘటనలను ప్రస్తావిస్తూ.. కాంగ్రెస్ పాలనలో ప్రజాస్వామ్యం ఖూనీ అవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి పంచాయతీ ఎన్నికల్లో ప్రచారం చేసిన ప్రజల వ్యతిరేకత నుంచి కాంగ్రెస్‌ని కాపాడలేకపోయారని కేటీఆర్ అన్నారు. మంత్రులు ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీ నాయకుల అరాచకాలకు బెదరకుండా భయపడకుండా ప్రజలు మా పార్టీ నేతలు నిలబడ్డారని.. అందుకే అత్యధిక స్థానాల్లో ప్రతిపక్షంలో ఉన్న మా పార్టీని గెలిపించారని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పట్ల నెలకొన్న తీవ్రమైన అసంతృప్తికి వ్యతిరేకతకు పంచాయతీరాజ్ ఎన్నికల ఫలితాలు నిదర్శనం అన్నారు.సర్పంచులు కేవలం పదవులను అలంకారప్రాయంగా కాకుండా, గ్రామ అభివృద్ధికి సాధనంగా వాడుకోవాలని కేటీఆర్ సూచించారు. సూర్యాపేట జిల్లాలోని 'ఏపూర్' గ్రామాన్ని ఉదాహరణగా తీసుకుంటూ.. అక్కడ చెక్ డ్యాంలు, వైకుంఠధామం, పల్లె ప్రకృతి వనం వంటి నిర్మాణాలతో ఆ గ్రామం దేశంలోనే ఉత్తమ పంచాయతీగా అవార్డు పొందిందని గుర్తుచేశారు. ఐదేళ్ల తర్వాత ప్రజలు మనల్ని గుర్తుపెట్టుకోవాలంటే, మనం చేసిన పనే మనకు శ్రీరామరక్ష అని హితవు పలికారు. ప్లలె ప్రగతి ద్వారా ప్రతి ఊరిలో నర్సరీ, డంప్ యార్డ్, ట్రాక్టర్, వైకుంఠధామం వంటివి ఏర్పాటు చేసి గ్రామాల రూపురేఖలు మార్చామని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ పూర్తయిన వెంటనే, గెలిచిన సర్పంచులు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీలకు పంచాయతీరాజ్ చట్టం, విధులు, హక్కులపై అవగాహన కల్పించేందుకు నిపుణులతో ప్రత్యేక వర్క్‌షాప్ నిర్వహిస్తామని కేటీఆర్ వెల్లడించారు. మిగిలిన విడత ఎన్నికల్లోనూ పార్టీ శ్రేణులు కష్టపడి గులాబీ జెండా ఎగురవేయాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. దేశ జనాభాలో కేవలం 3 శాతం ఉన్న తెలంగాణ, కేంద్రం ప్రకటించిన ఉత్తమ పంచాయతీ అవార్డుల్లో 30 శాతం కైవసం చేసుకుందని, ఇది కేసీఆర్ పాలన దక్షతకు నిదర్శనమని కేటీఆర్ పేర్కొన్నారు. ఈ రికార్డును దేశంలో ఏ రాష్ట్రం కూడా సాధించలేదని అన్నారు. ప్రతి గ్రామంలో కనీస మౌలిక వసతులను ఏర్పాటు చేశామని ప్రతి గ్రామానికి పరిశుద్ధ నిర్వహణ నుంచి మొదలుకొని పచ్చదనం వరకు తాగునీటి సరఫరా వరకు అన్ని రంగాల్లో అద్భుతమైన అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. అందుకే తెలంగాణ పంచాయతీ రాజ్ వ్యవస్థకు కేంద్రం నుంచి అనేక అంశాల్లో ఉత్తమ గ్రామ పంచాయతీలు ఉత్తమ జిల్లా పరిషత్తులు అవార్డులను దక్కించుకున్నాయని అన్నారు.

# జీహెచ్‌ఎంసీలో డివిజన్ల పెంపుపై సవాలు

హైదరాబాద్: జీహెచ్‌ఎంసీలో డివిజన్ల పెంపును సవాలు చేస్తూ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. హైదరాబాద్‌లోని రాంనగర్‌కు చెందిన వినయ్ కుమార్ అనే వ్యక్తి ఈ పిటిషన్‌ను దాఖలు చేశారు. దీన్ని అత్యవసరంగా విచారించాలని న్యాయస్థానాన్ని విజ్ఞప్తి చేశారు. డివిజన్ల పునర్విభజనలో అభ్యంతరాలను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోలేదని వినయ్‌కుమార్ తన పిటిషన్‌లో పేర్కొన్నారు. రాంనగర్ డివిజన్‌పై తన అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకునేలా ఆదేశాలు జారీ చేయాలని కోరారు. ఈ పిటిషన్‌పై విచారణను జస్టిస్ విజయ్‌సేన్ రెడ్డి ధర్మాసనం మంగలశారం వాయిదా వేసింది. ఇదిలా ఉంటే.. జీహెచ్‌ఎంసీ డివిజన్ల విభజన అశాస్త్రీయంగా జరిగిందని ఆరోపిస్తూ కమిషనర్‌కు బీఆర్ఎస్ వినతి పత్రం అందజేశారు. వార్డుల విభజనను పునఃపరిశీలించాలని కోరారు. జీహెచ్‌ఎంసీలో డివిజన్ల పునర్విభజనకు ఆదేశాలిస్తూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో నగరాన్ని 300 డివిజన్లుగా విభజించారు. ఆయా డివిజన్లకు హద్దులను ప్రకటిస్తూ కొన్నిరోజుల క్రితం ప్రభుత్వం గెజిట్

ప్రచురించింది. గతంలోని డివిజన్లతో పోలిస్తే పాత జీహెచ్‌ఎంసీలోని డివిజన్ల సంఖ్య దాదాపు రెట్టింపయ్యింది. దీంతో జీహెచ్‌ఎంసీలో పునర్విభజన ప్రక్రియపై అభ్యంతరాలు పోటెత్తుతున్నాయి. అధికార పార్టీ నేతల నుంచి విపక్షాలు, కాలనీ సంఘాలు, స్థానికులు ఇలా అన్ని వర్గాలు తీవ్రంగా సర్కారును తీరును ఎండగడుతున్నాయి. వార్డులోని ఓటర్ల సంఖ్య, భౌగోళిక స్వరూపం, సరిహద్దులను సమన్వయం చేసుకుని చేపట్టాల్సిన వార్డుల విభజనలో శాస్త్రీయత ఏ మాత్రం పాటించలేదంటూ భగ్గుమంటున్నాయి. 300 వార్డులను విభజించిన అధికారులు గందరగోళ పరిస్థితుల్లోకి తీసుకువచ్చారని, ఇంత హడావుడిగా విలీనం, వికేంద్రీకరణ ప్రక్రియను చేపట్టాల్సిన అవసరం ఏం వచ్చిందంటూ మండిపడుతున్నారు. ఈ నేపథ్యంలోనే డీలిమిటేషన్ పై అభ్యంతరాలు, సలహాల స్వీకరణ వారం వ్యవధి గడువు తుది దశకు చేరింది. బీఆర్ఎస్, ఎంఐఎం ఎమ్మెల్యేలు, బీజేపీ కార్పొరేటర్లు పెద్ద ఎత్తున పునర్విభజన జరుగుతున్న తీరుపై విమర్శించారు. రెండు రోజుల్లో అభ్యంతరాల గడువు ముగియనున్నది. ఇప్పటి వరకు 1328 మంది అభ్యంతరాలను వ్యక్తం చేశారు. ప్రధానంగా అభ్యంతరాలను 25 వేల ఓటర్లకు మించకుండా వార్డులను ఏర్పాటు చేయాలని, ప్రస్తుతం ఉన్న వార్డుల పేర్లను మార్చాలని అభ్యంతరాలను వ్యక్తం చేస్తుండడం గమనార్హం. జీహెచ్‌ఎంసీలోకి 27 పట్టణ స్థానిక సంస్థల విలీనం, వార్డుల డీలిమిటేషన్ పై ఈ నెల 16న జరగనున్న కౌన్సిల్‌లో బలంగా గళం విన్పించేందుకు బీఆర్ఎస్, బీజేపీ కార్పొరేటర్లు సిద్ధమయ్యారు.. వార్డుల పునర్విభజనపై జీహెచ్‌ఎంసీ అభ్యంతరాలు, సలహాలు స్వీకరిస్తుండగా, ఇప్పటికే పలువురు మేయర్‌ను కలిసి పునర్విభజన అశాస్త్రీయంగా, ఒక వర్గానికి రాజకీయ ప్రయోజనాన్ని చేకూర్చేలా జరుగుతున్నదని ఆరోపించారు. ఈ క్రమంలోనే కౌన్సిల్ సమావేశంలో కూడా పునర్విభజనపై నిరసనలు చేపట్టేందుకు సిద్ధమైన వేళ మంగళవారం జరిగే కౌన్సిల్ సమావేశం సర్వత్రా ఆసక్తి నెలకొంది.

# పహల్గాం ఉగ్రదాడి కేసు

న్యూఢిల్లీ: పహల్గాం ఉగ్రదాడి కేసులో దర్యాప్తు చేస్తున్న నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ సోమవారంనాడు జమ్మూలోని ప్రత్యేక కోర్టులో ఛార్జిషీటు దాఖలు చేసింది. దాడి ప్రధాన సూత్రధారిగా పాకిస్థాన్ నుంచి ఉగ్రవాద కార్యకలాపాలు సాగిస్తున్న లష్కరే తొయిబా కమాండర్ జాజిద్ జాట్ ను పేర్కొంది. హహల్గాం దాడి కేసులో లష్కరే తొయిబా, దాని ఫ్రంట్ ఆర్గనేజైషన్ 'ది రెసిస్టెన్స్ ఫ్రంట్'తో సహా ఏడుగురు నిందితులపై ఎన్ఐఏ ఛార్జిషీటు నమోదు చేసింది. హహల్గాం దాడిలో పాకిస్థాన్ కుట్ర, నిందితుల పాత్ర, వాటిని బలపరచే సాక్ష్యాలను ఛార్జిషీటులో ఎన్ఐఏ చేర్చింది. నిషేధిత ఎల్ఈటీ/టీఆర్ఎఫ్ సంస్థ ఈ కుట్రకు ప్రణాళిక రచించి దాన్ని అమలు చేసినట్టు తెలిపింది. మతం పేరు అడిగిమరీ పాక్ స్పాన్సర్డ్ ఉగ్రవాదులు ఈ దారుణానికి పాల్పడ్డారని, ఒక పౌరుడు సహా 25 మంది టూరిస్టులను పొట్టనపెట్టుకున్నారని పేర్కొంది. ఈ మేరకు 1,597 పేజీల ఛార్జిషీటును ప్రత్యేక కోర్టుకు ఎన్ఐఏ సమర్పించింది. ఉగ్రదాడి అనంతరం జూలైలో చేపట్టిన ఆపరేషన్ మహదేవ్‌లో భారత బలగాలు మట్టుబెట్టిన ముగ్గురు పాక్ ఉగ్రవాదుల పేర్లను కూడా ఛార్జిషీటులో ఎన్ఐఏ చేర్చింది. ఈ ఉగ్రవాదులను ఫైసల్ జాట్ అలియాస్ సులేమాన్ షా, హబీబ్ తాహిర్ అలియాస్ జిబ్రాన్, హమ్జా అఫ్గానిగా పేర్కొంది. ఈ ముగ్గురితో పాటు సాజిద్ జాట్, ఎల్ఈటీ/టీఆర్ఎఫ్‌పై వివిధ సెక్షన్ల కింద అభియోగాలను మోపింది. ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పించారనే కారణంగా జూన్ 22న అరెస్టు చేసిన మరో ఇద్దరు నిందితులు పర్వేజ్ అహ్మద్, బషీర్ అహ్మద్‌ల పేర్లను కూడా ఛార్జిషీటులో ఎన్ఐఏ చేర్చింది. ఇంటరాగేషన్‌లో ఈ ఇద్దరూ దాడిలో ప్రమేయమున్న మరో ముగ్గురు సాయుధ ఉగ్రవాదుల వివరాలను వెల్లడించారు. ఈ ముగ్గురూ ఎల్ఈటీ ఉగ్రవాద సంస్థకు అనుబంధంగా పనిచేసిన పాక్ ఉగ్రవాదులని అంగీకరించారు.పాక్‌కు చెందిన మోస్ట్ వాంటెండ్ టెర్రరిస్టు సాజిద్ జాట్. ఇతనిపై ఎన్ఐఏ రూ.10 లక్షల రివార్డు కూడా ప్రకటించింది. అతని అసలు పేరు హబీబుల్లా మాలిక్. పాకిస్థాన్ పంజాబ్ ప్రావిన్స్‌లోని కసూర్ జిల్లావాసి. సైఫుల్లా, నోమి, నూమన్, లంగ్డా, అలీ సాజిద్, ఉస్మాన్ హబీబ్, షాని అనే పేర్లు కూడా ఇతనికి ఉన్నాయి. టీఆర్ఎఫ్ టాప్ కమాండర్‌గా జమ్మూకశ్మీర్‌లో జరిగిన పలు ప్రధాన ఉగ్రదాడుల్లో ఇతని ప్రమేయం ఉంది.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



## అవార్డు తో బాధ్యత పెంచిందన్న మానస వీణ

**ఉదయం ప్రతినిధి శ్రీకాళహస్తి డిసెంబర్ 15**



మహారాష్ట్ర ఔరంగాబాద్ జిల్లాలో ప్రపంచ మానవ హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన భారత సామాజిక సేవ అవార్డు" మానవ హక్కుల అవగాహన కార్యక్రమంలో విశేష సేవలు అందించినందుకు శ్రీకాళహస్తి చెందిన ఉడమలపాటి మానసవీణ కు ప్రతిష్టాత్మక అవార్డు అందజేశారు. మానవ హక్కుల పరిరక్షణ, అవగాహన కార్యక్రమాల్లో నిరంతరంగా సేవలు అందిస్తున్నందుకు గాను ఈ అవార్డును ప్రతిష్టాత్మకంగా ప్రదానం చేశారు. అవార్డు స్వీకరించిన అనంతరం మానసవీణ విలేకరులతో మాట్లాడుతూ, ఈ అవార్డు రావడం తో బాధ్యత మరెంత పెరిగిందన్నారు.మానవ హక్కుల కోసం తాను చేసిన పోరాటాలకు ప్రోత్సాహం, సహకారం అందిస్తున్న జాతీయ అధ్యక్షులు అన్సార్ కి, రాష్ట్ర అధ్యక్షులు మస్తాన్ కి కృతజ్ఞతలు తెలియజేశారు. భవిష్యత్తులో కూడా మానవ హక్కుల పరిరక్షణ కోసం మరింత ఉత్సాహంతో పనిచేస్తానని స్పష్టం చేశారు.

## హెల్మెట్ బరువు కాదు.. బాధ్యత: డీఎస్పీ

**ఉదయం ప్రతినిధి శ్రీకాళహస్తి డిసెంబర్ 15**



శ్రీకాళహస్తి లో పోలీస్ సిబ్బంది హెల్మెట్ ధరించి ప్రజలకు అవగాహన కల్పించేందుకు నాలుగు మాడవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పి కే నరసింహమూర్తి మాట్లాడుతూ హెల్మెట్ ఉంటేనే ద్విచక్ర వాహనాలకు పెట్రోల్ నింపండి లేకుంటే పట్టకూడదు మీ నిర్ణయాన్ని కచ్చితంగా పెట్రోల్ బంక్ నిర్వాహకులు అమలు చేయాలని ఆయన కోరారు. ద్విచక్ర వాహనం లో వస్తే హెల్మెట్ ధరించాల్సిందేనని స్పష్టం చేశారు తలకు హెల్మెట్ ఇది కుటుంబం పెట్టుకున్న బాధ్యతగా భావించండి అని తెలిపారు. రోడ్లపైకి వచ్చే సమయంలో తప్పనిసరిగా హెల్మెట్ ధరించండి మీ ప్రాణాలకు మీ అమ్మా నాన్న ఆశల్ని మీ భార్య పిల్లలు భవిష్యత్తును మీ తల మీద పెట్టుకుని కాపాడుకోవాలని ఆయన సూచించారు. ప్రతి ద్విచక్ర వాహన దారుడు హెల్మెట్ ధరించి తీరాల్సిందేనని స్పష్టం చేశారు లేకుంటే కేసులు నమోదు చేసి రవాణా శాఖకు వాహనాలను అప్పగిస్తామంటూ హెచ్చరించారు ఇప్పటికే శ్రీకాళహస్తిలో అన్ని పెట్రోల్ బంకుల నిర్వాహకులకు హెల్మెట్ ఉంటేనే పెట్రోల్ పంపాలంటూ ఆదేశాలు జారీ చేశామన్నారు. హెల్మెట్ పెట్టుకోమన్నది మీ క్షేమం కోసమే మీ కుటుంబం బాగుండాలనే దీనిని శిక్ష గా కాదు.. బాధ్యతగా తీసుకోండి లేకుంటే కేసులు పెడతాం అని యువతకు తెలియజేశారు.

## ముగిసిన గురు రాజా పాఠశాలలో యాన్యువల్ స్పోర్ట్స్ డే వేడుకలు

**నంద్యాల ప్రతినిధి ఉదయం న్యూస్**



పట్టణం లోని ఎన్జీవో కాలనీ నందు శ్రీ గురురాజా ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో నిర్వహించిన యాన్యువల్ స్పోర్ట్స్ డే వేడుకలను ఘనంగా ముగిశాయి. పాఠశాల క్రీడామైదానంలో నిర్వహించిన యాన్యువల్ స్పోర్ట్స్ డే వేడుకలను శ్రీ గురురాజా ఇంగ్లీష్ మీడియం పాఠశాల డైరెక్టర్ పెద్దిరెడ్డి షేక్షావలి రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించగా విజేతల జట్లకు గురు రాఘవేంద్ర విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ సలహా పెద్దిరెడ్డి దస్తగిరి రెడ్డి, శ్రీ రామకృష్ణ కళాశాలల చైర్మన్ డాక్టర్ జి రామకృష్ణారెడ్డి చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. ముగింపు వేడుకల్లో అతిథులు మాట్లాడుతూ క్రీడా పోటీలు విద్యార్థి దశ నుంచే ఎంతో దోహదపడతాయని చెప్పారు. క్రీడలే మానసిక శారీరక ఆరోగ్యాన్ని పెంపొందిస్తాయని గుర్తు చేశారు. క్రీడా పోటీల్లో పాల్గొనడం వల్ల దేహదారుద్యం పెంపొందుతుందని గుర్తు చేశారు. యాన్యువల్ స్పోర్ట్స్ డే వేడుకల్లో పాల్గొన్న ప్రతిభ చాటిన క్రీడాకారులకు టీం జట్లను వ్యాయామ ఉపాధ్యాయులను వారు అభినందించారు.

గురురాజా యాన్యువల్ స్పోర్ట్స్ డే వేడుకల విజేతల జట్లు..

హ్యాండ్ బాల్ బాలికల విభాగంలో లోటస్ జట్టు విన్నర్ గా నిలువగా రన్నర్ గా సన్ఫ్లవర్ జట్టు నిలిచింది.

క్రికెట్ బాలికల విభాగంలో డైమండ్ జట్టు విజేతగా నిలువగా ఒపల్ జట్టు రన్నర్ గా నిలిచింది.

వాలీబాల్ బాలుర విభాగంలో స్ట్రైకర్స్ జట్టు విజేతగా నిలువగా లెజెండ్ జట్టు రన్నర్గా నిలిచింది. హ్యాండ్బల్ బాలుర విభాగంలో డ్రాగన్ జట్టు విన్నర్గా నిలువగా పాంథర్స్ జట్టు రన్నర్ గా నిలిచింది.

## భారతరత్న మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి విగ్రహ ప్రతిష్ఠకుసహకరించిన అందరికీ పేరు,పేరు న కృతజ్ఞతలు.

...అభిరుచి మధు ను ఆదరిస్తున్న మీ ఋణం తీర్చుకుంటా.



**నంద్యాల ప్రతినిధి ఉదయం న్యూస్**

భారత రత్న మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి విగ్రహ ప్రతిష్ఠకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరు పేరున నంద్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు అభిరుచి మధు కృతజ్ఞతలు తెలిపారు.నంద్యాల పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రివద్ద మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి విగ్రహ ప్రతిష్ఠ విజయవంతం కావడానికి అందరి సహకారంతోనే జరిగిందన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి విగ్రహ ప్రతిష్ఠకు మున్సిపల్,రెవెన్యూ,రహదారులు, భవనాలు,విద్యుత్,పోలీస్,ట్రాఫిక్,మీడియా,ప్రజలు,తెలుగుదేశం,బిజెపి,జన సేన,విద్యార్థులు,అభిమానులు,స్నేహితులు అందరి సహకారంతో విజయవంతం చేసిన ప్రతిఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.రైతు కుటుంబంలో జన్మించి ,వ్యాపారపరంగా అందరికీ పరిచయం అయ్యానన్నారు.అభిరుచి హొటల్ స్థాపించి రుచికరమైన, నాణ్యమైన ఆహారాన్ని అందించడంతో మంచి గుర్తింపు వచ్చిందన్నారు.అభిరుచి అనేది ఇంటిపేరుగా మారిపోయిందన్నారు.వ్యాపారాలు చేస్తూ ,వచ్చిన ఆదాయంలో కొంత భాగం సేవా కార్యక్రమాలకు చేతనైన సహాయం చేసేవారన్నారు.వ్యాపారాలు చేస్తూ,రాజకీయాల్లో అడుగుపెట్టి బిజెపి పార్టీ లో సామాన్య కార్యకర్తగా చేరి నంద్యాల బిజెపి అధ్యక్ష స్థానానికి చేరుకోవడం మీ అందరి అభిమానం అన్నారు.దేశం గర్వించదగ్గ నేత మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి విగ్రహ ప్రతిష్ఠ నా హయంలో జరగడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు.నంద్యాల ప్రజలు అనుకుంటే ఏదైనా సాధిస్తారని నా విషయంలోనే అర్థం అయిందన్నారు.నంద్యాల ప్రజల ఋణం తీర్చుకుంటానని అన్నారు.ప్రజలు,నేతలు,అధికారులు,మీడియా ఎల్లవేళల మీ ఆశీర్వాదాలు కావాలని కోరారు.

## గోదాదేవి ఉత్సవ విగ్రహాన్ని రంగనాథ స్వామి దేవాలయానికి అందజేసిన పారా రామన్న కుమారులు

**మద్దికేర:ఉదయం న్యూస్:**



మద్దికేర మండల పరిధిలోని గల పెరవలి గ్రామంలో వెలసిన శ్రీ రంగనాథ స్వామి దేవాలయమునకు ప్రముఖ విరాళాధాత పారా రామన్న కుమారులు పారా రామచంద్ర ప్రసాద్,పారా విశ్వనాథ్ లు శ్రీ గోదాదేవి ఆండాళ్ అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని చేయించి దేవాలయమునకు విరాళంగా అందజేశారు.సోమవారం రోజున పారా రామన్న నివాసం నుండి మేళ తాళాలతో గోదాదేవి ఉత్సవ విగ్రహాన్ని గ్రామంలోని ప్రధాన వీధులలో ఊరేగింపు చేసి దేవాలయమునకు అందజేశారు.ఈ కార్యక్రమంలో పారా రామచంద్ర ప్రసాద్,పారా విశ్వనాథ్, పారా జయవర్ధన్,ఆలయ కమిటీ అధ్యక్షులు పారా రవి,అర్చకులు,గ్రామ పెద్దలు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సిఐటియు అఖిలభారత మహాసభలను జయప్రదం చేయండి

**హొలగుంద ఉదయం న్యూస్**



మండల కేంద్రంలో సోమవారం ఈనెల 31 నుండి జనవరి 4వ తేదీ వరకు జరుగు సిఐటియు అఖిలభారత 18వ మహాసభ నేపథ్యంలో దేశవ్యాప్తంగా అరుణపతాక ఆవిష్కరించాలన్న రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు..వెంకటేష్ అధ్యక్షతన సీఐటీయూ మండల కార్యదర్శి నాగరాజు సీఐటీయూ జెండాను ఆవిష్కరించాడం జరిగింది ఈ సందర్భంగా వెంకటేష్ నాగరాజు మాట్లాడుతూ

మన రాష్ట్రం లో పారిశ్రామిక రాజధాని అయిన విశాఖ మహానగరంలో మొట్టమొదటిగా జరుగుతున్న సిఐటియు అఖిల భారత మహాసభలు జయప్రదం చేయాలని, దేశంలో కార్మికుల సంక్షేమం కార్పొరేట్ చేతుల్లోకి వెళ్లిపోయిందని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక చట్టాలలో రద్దు చేస్తూ కార్మికులను బానిసలుగా మార్చే సంస్కృతి తేస్తున్నారని పేర్కొన్నారు. కార్మిక చట్టాలను మొత్తంగా కలిపి నాలుగు లేబర్ కోడ్ ల రూపంలో తీసుకురావడం ద్వారా కార్మికుల హక్కులను హరించే ప్రయత్నం జరుగుతుందని విమర్శించారు కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి కార్మికుల కష్టార్జితం ద్వారా ఏర్పడిన ప్రభుత్వ సంస్థలను ప్రైవేటు వ్యక్తులకు కారు చౌకగా అమ్మడం, మూసేయడం జరుగుతుందని విమర్శించారు ప్రభుత్వ రంగ సంస్థలను మూసేయడం కానీ అమ్మడం కానీ జరుగుతున్నందున కార్మికులు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కోల్పోయి రోడ్డున పడుతున్నారని తెలిపారు,బ్రిటిష్ కాలం నుండి పోరాటాల ద్వారా సాధించుకున్న చట్టాలను రద్దుచేసి 8 గంటల పని13 గంటలు చేస్తూ సమాన పనికి సమానవేతనం,పని భద్రత లేకుండా కార్మికులను బానిసలుగా మారుస్తున్నారని గుర్తు చేశారు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దొంగాటా ఆడుతున్నాయని విమర్శించారు. అ సంఘటితంగా కార్మికులకు సమగ్ర కార్మిక చట్టం స్కీం వర్కర్లకు కనీస వేతనాలు అమలుపై సమరశీల పోరాటాలకు సిద్ధమవుదామని ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో హమాలీ హులిగప్ప నాగరాజు విరేష్ కార్తీక్ తదితరులు పాల్గొన్నారు

## ఆదోని జిల్లా సాధన కై ప్రజలు ఉద్యమించాలి




దీక్షకు సంఘీభావంగా ఎస్సీ ఎస్టీ బీసీ. మహిళా సమైక్య నాయకులు

**ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**

ఎమ్మిగనూరు పట్టణంలో వైయస్సార్ సర్కిల్లో ఆదోని జిల్లా సాధన జేఏసీ ఆధ్వర్యంలో 6వ రోజు రిలే నిరాహార దీక్షకు సంఘీభావంగా ఎస్సీ ఎస్టీ బీసీ మహిళ ఐక్యవేదిక జిల్లా అధ్యక్షురాలు ఈరమ్మ నాయకులు ఏలీషమ్మ మరియమ్మ హుస్సేన్ బి రంగమ్మ కాసింబి దీక్షకు కూర్చున్నారు వారు మాట్లాడుతూ ఆదోని జిల్లా ఏర్పడితే ఎమ్మిగనూరు మంత్రాలయం ఆలూరు పత్తికొండ నియోజకవర్గం ప్రయాణపరంగా సౌకర్యంగా ఉంటుందని ఆదోని జిల్లా డిమాండ్ ఈనాటిది కాదని 2012 సంవత్సరము నుండి అది ఉందని ఆనాడు ప్రతిపక్షంలో ఉన్న టీడీపీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ యువగలం పాదయాత్రలో హామీ కూడా ఇవ్వడం జరిగిందని కాబట్టి ఆదోని జిల్లా డిమాండ్ ఈనాటిది కాదని అన్నారు ఆదోని జిల్లా సమంజసమైన నిర్ణయం అనే రైల్వే సౌకర్యం భౌగోళిక పరిస్థితులు రీత్యా కేంద్రంగా ఉంటుందని కొందరు నాయకులు దీన్ని తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని ఉద్యమం లో ప్రజలు నిదానంగా తీసుకొని ఇది ప్రజల శ్రేయస్సుకై పశ్చిమ ప్రాంత అభివృద్ధి వలసలు కరువు ఆగాలంటే ఆదోని జిల్లాగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు గతంలో ఆదోని జిల్లా కోసం ఎన్నో ఉద్యమాలు చేపట్టామని ముస్ముందు కూడా ఇంకా చేపడతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు శేఖర్ కృష్ణ ఉదయ్ కాజా రఘు అప్రిది నల్లారెడ్డి జేఏసీ నాయకులు గణేష్ బతకన్నా వామపక్ష పార్టీ నాయకులు సత్తెన్న మరియు సత్యనారాయణ రెడ్డి ఇతర సంఘాల నాయకులు పాల్గొన్నారు

## 17న బొందిమడుగుల గ్రామానికి ఎమ్మెల్యే శ్యాంబాబు రాక

అభివృద్ధి పనులను ప్రారంభించనున్న ఎమ్మెల్యే. గ్రామ సర్పంచ్ ఎండా చౌడప్ప.

**తుగ్గలి:ఉదయం న్యూస్:**



తుగ్గలి మండల పరిధిలోని గల బొందిమడుగుల గ్రామంలో ముగిసిన అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి పత్తికొండ శాసనసభ్యులు కేఈ శాంబాబు బుధవారం రోజున ఉదయం 10 గంటలకు విచ్చేయుచున్నట్లు బొందిమడుగుల గ్రామ సర్పంచ్ ఎండా చౌడప్ప,సర్పంచ్ గౌరవ సలహాదారులు సలింద్ర ప్రతాప్ యాదవ్ లు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో 9 లక్షల నిధులతో ఏర్పాటు చేసిన సీసీ రోడ్డును మరియు 49.5 లక్షల నిధులతో ఏర్పాటు చేసిన బొందిమడుగుల బ్రిడ్జిను బుధవారం రోజున ఎమ్మెల్యే ప్రారంభిస్తున్నట్లు వారు తెలియజేశారు. కావున ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి మండల పరిధిలోని గల టిడిపి నాయకులు,ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు తెలియజేశారు.

# రోడ్డువిస్తీర్ణం చేసేందుకు అనుమతులు ఇవ్వాలి ఎఫ్ డి ఓ విజయ్ కుమార్ కి వినతి పత్రం ఇచ్చిన కొమరం భీమ్ గౌరవాధ్యక్షులు వై.ఆశీర్వాదం

**ఉదయం న్యూస్ రాజు శ్రీశైలం ప్రాజెక్ట్**



శ్రీశైలం నియోజవర్గంలో స్థానిక ఫారెస్ట్ గెస్ట్ హౌస్ నందు ఫీల్డ్ డైరెక్టర్ ఎఫ్ డి ఓ విజయ్ కుమార్ కు కొమరం భీం ఆదివాసి చెంచు గిరిజన సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు వై ఆశీర్వాదం వినతి పత్రం ఇచ్చి ఆయనతో మాట్లాడుతూ శ్రీశైల ముఖద్వారం నుండి పుణ్యక్షేత్రం వరకు ఫారెస్ట్ నుండి రోడ్డు విస్తీర్ణం చేసేందుకు అనుమతి ఇవ్వాలని శని ఆదివారాల్లో శ్రీశైల పుణ్యక్షేత్రానికి వేల వాహనాలు రావడంతో సాక్షి గణపతి అటకేశ్వరం దగ్గర ట్రాఫిక్ అంతరాయాలు జరుగుతున్నాయని భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని దృష్టిలో పెట్టుకొని రోడ్డు విస్తరణ చేసేందుకు అనుమతి ఇవ్వాలని.అదేవిధంగా ఇష్టకామేశ్వరి గేటు నుండి నక్కంటి వరకు రోడ్లు మరమ్మత్తు చేయాలని. ఇష్టకామేశ్వరి దర్శనానికి పోయే భక్తులు ఇబ్బందులు పడుతున్నారని చెంచులు అనారోగ్య సమస్యలతో రావాలంటే ప్రాణాలు అరచేతను పెట్టుకొని వస్తున్నారని రోడ్డు మరమ్మతులు చేయించాలని. అదేవిధంగా సాక్షి గణపతి దగ్గర చెంచులకు వ్యాపారాలు చేసుకునేందుకు అనుమతి ఇవ్వాలని.

బేస్ క్యాంపు టైగర్ టాకీస్ ప్రొడక్షన్ వాచ్ గార్బేర్ ట్రైనింగ్ ఫోర్స్ అనేక పనిచేస్తున్న తాతకాల ఉద్యోగస్తులకు కాలానికి అనుకూలంగా జీతాలు పెంచాలని. కొంతమందికి పిఎఫ్ ఈపీఎఫ్ సంక్రమంగా పడలేదని ఈ సమస్యలను ఎఫ్డిగా దృష్టికి తీసుకెళ్లడం జరిగింది స్పందించిన ఆయన సిసిఎఫ్ గారు దృష్టికి దృష్టికి తీసుకెళ్తానని ఆయన తెలిపారు ఆయన కలిసిన వారిలో కొమరం భీం ఆదివాసి చెంచు గిరిజన సంఘం చెవుల మల్లికార్జున శివపార్టలో చెంచు గిరిజన సంక్షేమ సంఘం కామేశ్వరి బాబు పిట్ట మల్లికార్జున. చెంచు గిరిజనులు పాల్గొన్నారు




## నంద్యాల వాసి, ఖలీల్ సిద్ధీఖి హైస్కూల్, నేషనల్ కళాశాల పూర్వ విద్యార్థి పురా?న్ నదీమ్ కు ఎన్ఐటి సిల్చర్ డాక్టరేట్.

**నంద్యాల ప్రతినిధి ఉదయం న్యూస్**

నంద్యాల పట్టణానికి చెందిన ఖలీల్ సిద్ధీఖి పాఠశాల విశ్రాంత ఉపాధ్యాయులు యం. ఫైరోజ్ షా సిద్ధీఖి మరియు ఉపాధ్యాయురాలు రెహానా బేగం దంపతుల తనయుడు పురా?న్ నదీమ్ ప్రతిష్టాత్మక నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎన్ఐటి), సిల్చర్ నుంచి ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ (పవర్ సిస్టమ్స్) విభాగంలో డాక్టరేట్ (పిహెచ్. డి) పట్టాను డిశంబర్1,2025న విజయవంతంగా సాధించారు. పాఠశాల విద్యలో ఉర్దూ మీడియంలో చదివి, నేషనల్ కళాశాలలో ఇంటర్ చదివిన నంద్యాల విద్యార్థి ప్రొఫెసర్ గ్రూప్ గోస్వామి మార్గదర్శకత్వంలో "స్ట్రాటజిక్ మేనేజ్మెంట్ ఆఫ్ వర్చువల్ పవర్ ప్లాంట్స్ ఫార్ డీరెగ్యూలేటర్ ఎనర్జి మార్కెట్స్ ఇన్ స్మార్ట్ గ్రిడ్ ఎన్విరాన్మెంట్స్" కాగా ఇది ఆధునిక స్మార్ట్ గ్రిడ్ వ్యవస్థలు, విద్యుత్ మార్కెట్ల స్వేచ్ఛా కరుణ పరిస్థితులలో పవర్ ప్లాంట్ల సమర్థ నిర్వహణపై దృష్టి సారించింది. ఈ పరిశోధన ద్వారా విద్యుత్ వ్యవస్థలో ప్రణాళిక, నిర్వహణతో పాటు ఖర్చు తగ్గింపులో కీలకమైన సూచనలు లభించాయని నిపుణులు వెల్లడించారు. డా. ఫుల్ ఖాన్ సమర్పించిన థీసిస్ ను ఎన్ఐటి సిల్చర్ డాక్టరల్ కమిటీతో పాటు ప్రొఫెసర్ శుభోజిత్ ఘోష్ విస్తృతంగా మూల్యాంకనం అనంతరం అధ్యాపకులు సమక్షంలో థీసీస్ కు ఆమోదించారు. పురా?న్ ప్రచురించిన ఏడు పరిశోధనలకు అంతర్జాతీయ ప్రతిష్టాత్మక ఎస్ సి ఐ సూచిక గల జర్నల్స్ లో, కాన్ఫరెన్సుల్లో ప్రచురితమై వేయ్యికి మించి సైటేషన్స్ లభించడం గమనార్హం. ఆ సందర్భంగా స్థానిక జమాఅతె ఇస్లామీ హింద్ కార్యాలయంలో అధ్యక్షులు అబ్దుల్ సమద్ ఆధ్వర్యంలో డా. ఫుల్ ఖాన్ నదీమ్ కు శాలువా కప్పి మెమోంటోతో ఘనంగా సత్కరించారు. అబ్దుల్ సమద్ మాట్లాడుతూ డా. ఫుల్ ఖాన్ ను సన్మానించడం ఆనందంగానూ, గర్వంగా ను ఉందని నదీమ్ సాధించిన డాక్టరేట్ ఘనత నంద్యాల ప్రాంతానికి గౌరవంగా ఉందన్నారు. డా.పురా?న్ కు దక్కిన గౌరవం యువతకు ఆదర్శం అన్నారు. డా. పురా?న్ నదీమ్ మాట్లాడుతూ విద్యా మెట్లు కష్టమైనా ప్రతిఫలం మరవలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో పురా?న్ తండ్రిగారు ఫైరోజ్ సిద్ధీఖి, జమాఅత్ సభ్యులు అబ్దుల్ ఖాదర్ జీలాని, సి. యం. జక్రియా, ముహమ్మద్ ఫయాజ్, ముహమ్మద్ యూనూస్, అబ్దుల్ అలీం, అన్సార్ బాషా,మహబూబ్ తదితర మిత్రులు హాజరై సన్మానించారు.

## ఘనంగా తహసిల్దార్ కార్యాలయం నందు పొట్టి శ్రీరాములు వర్ధంతి వేడుకలు

చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన తహసిల్దార్ రవి.

**తుగ్గలి:ఉదయం న్యూస్:**



మండల కేంద్రమైన తుగ్గలి లో గల స్థానిక తహసిల్దార్ కార్యాలయం నందు అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి వేడుకలను సోమవారం రోజున అధికారులు నిర్వహించారు.తుగ్గలి తహసిల్దార్ రవి అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా తహసిల్దార్ రవి మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలు అర్పించిన గొప్ప వ్యక్తి అని ఆయన కొనియాడారు. మహాత్మా గాంధీ స్ఫూర్తితో స్వాతంత్ర పోరాటంలో ప్రధాన పాత్రను పోషించారని ఆయన తెలియజేశారు. స్వాతంత్ర పోరాటంలో ఆయన పాత్ర చాలా గొప్పదని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ సుధాకర్ ,సీనియర్ అసిస్టెంట్లు సుధాకర్ రెడ్డి,రాముడు,వీఆర్వోలు కృష్ణారెడ్డి, నాగేంద్ర,తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గోదాదేవి ఉత్సవ విగ్రహాన్ని రంగనాథ స్వామి దేవాలయానికి అందజేసిన పారా రామన్న కుమారులు

**మద్దికేర:ఉదయం న్యూస్:**



మద్దికేర మండల పరిధిలోని గల పెరవలి గ్రామంలో వెలసిన శ్రీ రంగనాథ స్వామి దేవాలయమునకు ప్రముఖ విరాళాధాత పారా రామన్న కుమారులు పారా రామచంద్ర ప్రసాద్,పారా విశ్వనాథ్ లు శ్రీ గోదాదేవి ఆండాళ్ అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని చేయించి దేవాలయమునకు విరాళంగా అందజేశారు.సోమవారం రోజున పారా రామన్న నివాసం నుండి మేళ తాళాలతో గోదాదేవి ఉత్సవ విగ్రహాన్ని గ్రామంలోని ప్రధాన వీధులలో ఊరేగింపు చేసి దేవాలయమునకు అందజేశారు.ఈ కార్యక్రమంలో పారా రామచంద్ర ప్రసాద్,పారా విశ్వనాథ్, పారా జయవర్ధన్,ఆలయ కమిటీ అధ్యక్షులు పారా రవి,అర్చకులు,గ్రామ పెద్దలు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# గొట్లమిట్ట ప్రజలను సర్పంచ్ అభ్యర్థి ఉంగరం గుర్తుకు ఓటు వేయాలని

**వేడుకుంటున్న చింతలపల్లి విజయ, రాజారెడ్డి**

**కోహెడ ప్రతినిధి, ఉదయం న్యూస్**




గొట్లమిట్ట గ్రామంలో సర్పంచ్ అభ్యర్థి చింతలపల్లి విజయ, రాజారెడ్డి ప్రజల నుంచి విశేష స్పందన: గొట్లమిట్ట గ్రామపంచాయతీలో సర్పంచ్ పదవికి పోటీ చేస్తున్న చింతలపల్లి విజయ, రాజారెడ్డి గ్రామ ప్రజల నుంచి మంచి ఆదరణ లభిస్తోంది. గ్రామ అభివృద్ధిని లక్ష్యంగా చేసుకుని చింతలపల్లి విజయ, రాజారెడ్డి గ్రామస్తులతో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుంటున్నారు. ప్రచారంలో భాగంగా మాట్లాడుతూ. గ్రామంలో పలు అభివృద్ధి పనుల చేస్తానని చెరువు సుందరీ కరణ, సీసీ రోడ్లు, డ్రైనేజీలు, ఇండ్ల నిర్మాణాలు, గ్రామ పరిసర శుభ్రత, తాగునీటి సమస్య, విధి దీపాల ఏర్పాటు మరియు చెరువు సుందరీకరణ, వంటి ప్రధాన సమస్యలను పరిష్కరించడం నా మొదటి కర్తవ్యంగా భావిస్తున్నాను. గ్రామ అభివృద్ధి కోసం నా ఆత్మసాక్షిగా ప్రమాణం చేస్తున్నాను. అని ప్రజలకు హామీ ఇచ్చారు. గ్రామంలో పలువురు పెద్దలు, మహిళలు, యువత ప్రచారంలో పాల్గొని మద్దతు వ్యక్తం చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా పరిష్కారానికి నోచుకోని సమస్యలను ఎదుర్కొంటున్న గ్రామ ప్రజలు, అభివృద్ధి పట్ల తనకున్న నిజమైన కట్టుబాటు, సేవాభావం వల్ల..చింతలపల్లి విజయ, రాజారెడ్డి కు, గెలుపు అవకాశాలు ఉన్నాయని అభిప్రాయ పడుతున్నారు. చింతలపల్లి విజయ, రాజారెడ్డి ప్రచార బృందం తెలిపిన వివరాల ప్రకారం, గొట్లమిట్ట గ్రామంలో పలు వాడల్లో ప్రజల తో ప్రచారం చేస్తున్నారు. గ్రామాభివృద్ధి కోసం స్పష్టమైన కార్యాచరణ ప్రణాళికను ప్రజల ముందు పెడతా అని, సర్పంచ్ అభ్యర్థి చింతలపల్లి విజయ, రాజారెడ్డి అన్నారు. గ్రామాభివృద్ధి కోసం ప్రతి ఒక్కరి సహకారం కోరారు. గ్రామంలోని మహిళా సంఘాలు, యువజన సంఘాల నుంచి కూడా సర్పంచ్ అభ్యర్థికి సహకారం లభిస్తున్నట్లు ప్రచార బృందం తెలిపింది. గ్రామంలో సంక్షేమం, అభివృద్ధి, పారదర్శక పాలనపై కేంద్రీకరించిన ప్రచారంతో ముందుకు పోతున్న చింతలపల్లి విజయ, రాజారెడ్డి భారీ మెజారిటీతో గెలుపు సాధించగలరని ఆయన అనుచరులు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. సర్పంచ్ అభ్యర్థి చింతలపల్లి విజయ, రాజారెడ్డి ఉంగరం గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీ తో గెలిపించగలరని గొట్లమిట్ట గ్రామస్తులను వేడుకుంటున్నారు.

# నంద్యాలలో కోటి సంతకాల కార్యక్రమంలో కదం తొక్కిన వైఎస్సార్సీపీ శ్రేణులు

**నంద్యాల ప్రతినిధి ఉదయం న్యూస్**




నంద్యాల జిల్లా నుండి కోటి సంతకాల ప్రజాఉద్యను వినతి పత్రాల బాక్స్ లను తాడేపల్లికి తరలింపునంద్యాలలో కోటి సంతకాల కార్యక్రమంలో వైఎస్సార్సీపీ శ్రేణులు కదం తొక్కారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ నంద్యాల జిల్లాలోని 7 అసెంబ్లీ నియోజకవర్గాలలో ప్రజల నుండి సేకరించిన కోటి సంతకాల వినతిపత్రాల బాక్సను నంద్యాల జిల్లా పార్టీ కార్యాలయం నుండి వేలాదిగా తరలి వచ్చిన వైసీపీ నేతలు, పార్టీ శ్రేణులతో భారీ ర్యాలీగా బయలుదేరి మున్సిపల్ కార్యాలయం ఎదురుగా పద్మావతినగర్ మెయిన్ రోడ్డు డా.అబుల్ కలాం ఆజాద్ సర్కిల్ వద్దకు తరలించడం జరిగింది. సంధిత బాక్స్ లను తాడేపల్లిలోని వైఎస్సార్సీపీ కేంద్రకార్యాలయానికి తరలించే కార్యక్రమాన్ని జెండా ఊపి మాజీ ఎమ్మెల్యే జిల్లా అధ్యక్షుడు కాటసాని రాంభూపాల్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు కాటసాని రామిరెడ్డి, శిల్పా చక్రపాణిరెడ్డి, మాజీ ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, నంద్యాల పార్లమెంట్ పరిశీలకురాలు ఎమ్మెల్సీ కల్పలతారెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాష, జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, రాష్ట్ర మాజీ మార్కెఫెడ్ చైర్మన్ వీపీ నాగిరెడ్డి, నందికోట్కూర్ ఇంచార్జి డా. ధార సుధీర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేశం సుధాకర్ రెడ్డి ప్రారంభించారు. నంద్యాల జిల్లా ఉపాధ్యక్షుడు దాల్మిల్ అమీర్ బాష, వైసీపీ నేతలు చల్లా విఘ్నేశ్వరరెడ్డి, శశికళారెడ్డి, బుడ్డా శేషిరెడ్డి, సూర్యనారాయణ రెడ్డి, మున్సిపల్ చైర్పర్సన్ మాబున్నీ స్లా, ఎంపీపీ శెట్టి ప్రభాకర్, ఆర్థర్ సైమన్, శిల్పా భువనేశ్వరరెడ్డి , రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్స్, ముఖ్యవైసీపీ నేతలు పాల్గొన్నారు. వైసీపీ నేతలు మాట్లాడుతూ....వైఎస్ జగన్మోహన్ రెడ్డికి మంచి పేరువస్తుదన్న దురుద్దేశంతోనే మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేసేందుకు కూటమి ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబు కుట్రపూరిత నిర్ణయాన్ని తీసుకోవడం జరిగిందని, ఇది దుర్మార్గమైన చర్యలని మాజీ ఎమ్మెల్యే నంద్యాల జిల్లా వైఎస్సార్సీపీ అధ్యక్షుడు కాటసాని రాంభూపాల్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ నంద్యాల జిల్లాలోని 7 నియోజకవర్గాల నుండి దాదాపు 4లక్షల సంతకాలను సేకరించడం జరిగిందన్నారు. ఈ వినతి పత్రాలను నంద్యాల జిల్లా నుండి తాడేపల్లిలోని వైఎస్సార్సీపీ కేంద్రకార్యాలయానికి పంపించే కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. ప్రజలు పార్టీలకు, రాజకీయాలకు అతీతంగా మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సంతకాలు చేశారన్నారు. కూటమి ప్రభుత్వం కేవలం డబ్బుల కోసమే పీపీపీ విధానాన్ని అమలు చేసేందుకు నిర్ణయం తీసుకున్నారని విమర్శించారు. రాష్ట్రానికి కూటమి ప్రభుత్వం తీసుకున్న 2లక్షల 66వేల కోట్ల రూపాయలలో కేవలం 5శాతం మెడికల్ కళాశాల ఏర్పాటుకు కేటాయించాలని కోరారు. ప్రభుత్వ స్థలంలో నిర్వహించే మెడికల్ కళాశాలలు ప్రభుత్వమే నిర్వహించాలని, అప్పుడే పేద ప్రజలకు వైద్య విద్య అందుతుందని, లేని పక్షంలో పేద విద్యార్థులకు మెడికల్ విద్య ఎంతో ఖర్చుతో కూడుకున్నదన్నారు. ప్రభుత్వం పీపీపీ విధానాన్ని ఉప సంహరించుకోవాలని, వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గత వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో అనుమతులు కలిగిన 17 మెడికల్ కళాశాలలో తొలిదశలో 5 మెడికల్ కళాశాలను ప్రారంభమయ్యాయని, మరి కొన్ని నిర్మాణాలు పూర్తికాబడి ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయన్నారు. వీటన్నింటిని కూటమి ప్రభుత్వం పూర్తి చేయాలని కోరారు. 17 మెడికల్ కళాశాలలు ఏర్పాటైతే ఆ మెడికల్ కళాశాలలకు అనుబంధంగా సూపర్ స్పెషాలిటీ హాస్పెటల్స్ ఏర్పాటు జరుగుతుంది, తద్వార పేదలకు మంచి వైద్య సేవలు లభిస్తాయని తెలిపారు. ప్రజావ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న కూటమి ప్రభుత్వం రానున్న ఎన్నికల్లో ఓటమి పాలు అవుతుందని విమర్శించారు. మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేస్తే వైద్యవిద్యను అమ్మినట్లేనని అభిప్రాయపడ్డారు. భారీ ర్యాలీకి పెద్ద ఎత్తున తరలి వచ్చిన వైఎస్సార్సీపీ నేతలకు, కార్యకర్తలకు, అభిమానులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలోని వివిధ విభాగాల నాయకులు, ఎంపీటీసీలు, ఎంపీపీలు, సర్పంచ్ లు, కౌన్సిలర్లు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు పాల్గొన్నారు. ఈనెల 18వ తేది కోటి సంతకాల వినతి పత్రాలను మాజీ ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి మరియు వైసీపీ నేతలు రాష్ట్ర గవర్నర్ కు అందజేయడం జరుగుతుందని పేర్కొన్నారు.

# నారాయణపూర్ ప్రజలను సర్పంచ్ అభ్యర్థి ఉంగరం గుర్తుకు ఓటు వేయాలని

**వేడుకుంటున్న హరి పుష్పలత, అశోక్**

**కోహెడ ప్రతినిధి, ఉదయం న్యూస్**




నారాయణపూర్ గ్రామంలో సర్పంచ్ అభ్యర్థి హరి పుష్పలత, అశోక్ ప్రజల నుంచి విశేష స్పందన: నారాయణపూర్ గ్రామపంచాయతీలో సర్పంచ్ పదవికి పోటీ చేస్తున్న హరి పుష్పలత, అశోక్ గ్రామ ప్రజల నుంచి మంచి ఆదరణ లభిస్తోంది. గ్రామ అభివృద్ధిని లక్ష్యంగా చేసుకుని హరి పుష్పలత, అశోక్ గ్రామస్తులతో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుంటున్నారు. ప్రచారంలో భాగంగా మాట్లాడుతూ. గ్రామంలో పలు అభివృద్ధి పనుల చేస్తానని చెరువు సుందరీ కరణ, సీసీ రోడ్లు, డ్రైనేజీలు, ఇండ్ల నిర్మాణాలు, గ్రామ పరిసర శుభ్రత, తాగునీటి సమస్య, విధి దీపాల ఏర్పాటు మరియు చెరువు సుందరీకరణ, వంటి ప్రధాన సమస్యలను పరిష్కరించడం నా మొదటి కర్తవ్యంగా భావిస్తున్నాను. గ్రామ అభివృద్ధి కోసం నా ఆత్మసాక్షిగా ప్రమాణం చేస్తున్నాను. అని ప్రజలకు హామీ ఇచ్చారు. గ్రామంలో పలువురు పెద్దలు, మహిళలు, యువత ప్రచారంలో పాల్గొని మద్దతు వ్యక్తం చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా పరిష్కారానికి నోచుకోని సమస్యలను ఎదుర్కొంటున్న గ్రామ ప్రజలు, అభివృద్ధి పట్ల తనకున్న నిజమైన కట్టుబాటు, సేవాభావం వల్ల.. హరి పుష్పలత, అశోక్ గెలుపు అవకాశాలు ఉన్నాయని అభిప్రాయ పడుతున్నారు. హరి పుష్పలత, అశోక్ ప్రచార బృందం తెలిపిన వివరాల ప్రకారం, నారాయణపూర్ గ్రామంలో పలు వాడల్లో ప్రజల తో ప్రచారం చేస్తున్నారు. గ్రామాభివృద్ధి కోసం స్పష్టమైన కార్యాచరణ ప్రణాళికను ప్రజల ముందు పెడతా అని, సర్పంచ్ అభ్యర్థి హరి పుష్పలత, అశోక్ అన్నారు. గ్రామాభివృద్ధి కోసం ప్రతి ఒక్కరి సహకారం కోరారు. గ్రామంలోని మహిళా సంఘాలు, యువజన సంఘాల నుంచి కూడా సర్పంచ్ అభ్యర్థికి సహకారం లభిస్తున్నట్లు ప్రచార బృందం తెలిపింది. గ్రామంలో సంక్షేమం, అభివృద్ధి, పారదర్శక పాలనపై కేంద్రీకరించిన ప్రచారంతో ముందుకు పోతున్న హరి పుష్పలత, అశోక్ భారీ మెజారిటీతో గెలుపు సాధించగలరని ఆయన అనుచరులు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. సర్పంచ్ అభ్యర్థి హరి పుష్పలత, అశోక్ ఉంగరం గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీ తో గెలిపించగలరని నారాయణపూర్ గ్రామస్తులను వేడుకుంటున్నారు.

# ఉప్పెనలా వైకాపా కోటి సంతకాల సమరం

**రాయచోటి ,డిసెంబర్ 15: (ఉదయం ప్రతినిధి)**

కోటి సంతకాల సమరంతో అన్నమయ్య జిల్లా హోరెత్తింది జిల్లా వ్యాప్తంగా అన్ని పట్టణాలలో వైఎస్ఆర్సిపి ఆధ్వర్యంలో నిర్వహించిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమం ఘనంగా జరిగింది ముఖ్యంగా రాయచోటి పట్టణంలో సోమవారం వైకాపా కోటి సంతకాల సమరం ఉప్పెనల సాగింది. రాయచోటిలో గర్జించిన ప్రజా స్వరం..వైద్యవిద్యను కాపాడుకు నేందుకు కదం తొక్కిన ప్రజలు..ఉద్యమ జ్వాలలతో దద్దరిల్లిన రాయచోటి.ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ భగ్గుమన్న అన్నమయ్య జిల్లా ప్రజలు.అన్నమయ్య జిల్లాలో సేకరించిన 3 లక్షలకు పైగా కోటి సంతకాల పత్రాలను వాహనంలో నింపి .. రాయచోటి పట్టణం చెక్ పోస్ట్ శివాలయం నుంచి బంగ్లా వరకు వైఎస్ఆర్ సీపీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ.స్వచ్ఛంధంగా,వేలాదిగా తరలివచ్చిన యువత, విద్యార్థులు, మేధావులు, విద్యావంతులు, వ్యాపారస్తులు, అన్ని వర్గాల ప్రజలు,వైఎస్ఆర్ సీపీ శ్రేణులు.అన్నమయ్య జిల్లాలోని 3 లక్షల కోటి సంతకాల పత్రాలను నింపిన వాహనానికి జెండా ఊపి రాయచోటి నుంచి తాడేపల్లి వైఎస్ఆర్ సీపీ కేంద్ర కార్యాలయానికి పంపిన వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు, ఎంఎల్ఏ ఆకేపాటి అమరనాథరెడ్డి, పార్లమెంట్ పరిశీలకులు సురేష్ బాబు, తంబల్లపల్లె ఎంఎల్ఏ పెద్దిరెడ్డి ద్వారకనాథ రెడ్డి,ఎం ఎల్ సి రమేష్ యాదవ్, పీలేరు మాజీ ఎంఎల్ఏ చింతల రామచంద్రా రెడ్డి, కోడూరు మాజీ ఎంఎల్ఏ కొరముట్ల శ్రీనివాసులు, మదనపల్లె నియోజక వర్గ ఇంచార్జి నిస్సార్ అహమ్మద్ తదితర వైఎస్ఆర్ సిపి నేతలు.మెడికల్ కళాశాలలను పిపిపి పేరుతో ప్రైవేటీకరించే చంద్రబాబు ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా వైఎస్ఆర్ సీపీ చేపట్టిన కోటి సంతకాల ప్రజా ఉద్యమం అన్నమయ్య జిల్లాలో మహోద్యమంగా మారింది. పేదల వైద్యవిద్య హక్కును కాపాడాలన్న సంకల్పంతో సాగిన ఈ ఉద్యమం రాయచోటి ఎ ట ణ ా ని కదిలించింది.అన్నమయ్య జిల్లా కేంద్రం నుంచి తాడేపల్లి వైఎస్ఆర్ సీపీ కేంద్ర కార్యాలయానికి కోటి సంతకాల పత్రాల తరలింపు సందర్భంగా రాయచోటిలో నిర్వహించిన భారీ ర్యాలీకి ప్రజలు ఉప్పెనలా తరలివచ్చారు. జిల్లాలో సేకరించిన 3 లక్షల సంతకాల పత్రాలతో నింపిన వాహనం రాయచోటి చెక్‌పోస్ట్ శివాలయం నుంచి బంగ్లా వరకు సాగిన ర్యాలీలో ప్రజాగ్రహం ప్రతిబింబించింది.స్వచ్ఛందంగా ముందుకొచ్చిన ప్రజలుయువత, విద్యార్థులు, మేధావులు, విద్యావంతులు, ప్రజాసంఘాలు, వైఎస్ఆర్ సీపీ శ్రేణులు స్వచ్ఛందంగా పాల్గొని ప్రభుత్వ తీరుపై నిరసన గళం వినిపించారు. ప్రజల



హక్కైన వైద్యవిద్యను ప్రైవేటు బినామీలకు అప్పగించడాన్ని సహించబోమని స్పష్టం చేశారు.ప్రభుత్వ ఆధ్వర్యంలోనే వైద్యవిద్య ఉండాలిమెడికల్ కళాశాలలు ప్రభుత్వ ఆధ్వర్యంలోనే కొనసాగాలని, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల ద్వారా ప్రజలకు అధునాతన వైద్యసేవలు అందించాలని ప్రజలు డిమాండ్ చేశారు. పిపిపి మోడల్ పేరుతో ప్రజా వైద్యంపై జరుగుతున్న కుట్రలను తిప్పికొట్టాలని నినదించారు.ర్యాలీలో పాల్గొన్న ప్రముఖ నేతలుఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి, అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే ఆకేపాటి అమరనాథ్ రెడ్డి, పార్లమెంట్ పరిశీలకులు సురేష్ బాబు, తంబళ్లపల్లె ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి, ఎం ఎల్ సి రమేష్ యాదవ్, పీలేరు మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, కోడూరు మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు, మదనపల్లె నియోజకవర్గ ఇంచార్జి నిస్సార్ అహ్మద్ ,పుంగనూరు నేతలు శ్రీనాథ రెడ్డి,అనూష రెడ్డి తదితరులు పాల్గొన్నారు.నినాదాలతో హోరెత్తిన రాయచోటివైద్యవిద్య అమ్మకానికి కాదు ఇది ప్రజల హక్కు", "పిపిపి మోడల్ రద్దు చేయాలి",ప్రజా వైద్యంపై కూటమి కుట్రలను తిప్పికొడదాం"
అంటూ నినాదాలతో రాయచోటి పట్టణం హోరెత్తింది.

## ఎమ్మెల్యే మేఘారెడ్డి గపై తప్పుడు ప్రచారం: బీఆర్ఎస్ నేతల తీరును తీవ్రంగా ఖండించిన వనపర్తి జిల్లా NSUI. జిల్లా నాయకుడు శ్రీకాంత్

**ఉదయం న్యూస్ వనపర్తి.**



నమస్కారం, వనపర్తి నియోజకవర్గ ప్రజల కు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పై కొందరు రాజకీయ విరోధులు, ముఖ్యంగా ప్రతిపక్ష పార్టీ నాయకులు సోషల్ మీడియా వేదికగా నిరాధారమైన, కుట్రపూరిత తప్పుడు ప్రచారాలను తీవ్రంగా ఖండిస్తునం. ఆ ప్రచారాల వెనుక నిజమెంత? ఎమ్మెల్యే మేఘారెడ్డి స్థానిక ఎన్నికల ప్రచారంలో చేసిన వ్యాఖ్యలను ఉద్దేశపూర్వకంగా వక్రీకరించి, వాటిని తప్పుగా ప్రచారం చేస్తున్నారు. కేవలం అభివృద్ధికి ఆటంకం కలగకూడదనే ఏకైక లక్ష్యంతో ఆయన చేసిన వ్యాఖ్యలను రాజకీయం చేసి, సానుభూతిని పొందేందుకు ఈ దుష్ప్రచారానికి తెరలేపారు. నిజాయితీ, నిబద్ధతతో పనిచేస్తున్న నాయకుడి ప్రతిష్టను దిగజార్చడానికి చేస్తున్న ఈ నీచ రాజకీయ పన్నాగాలను ప్రజలు ఎవరూ నమ్మవద్దని %NSUI% విజ్ఞప్తి చేస్తుంది . అభివృద్ధి రథ సారథి మేఘారెడ్డి ఎమ్మెల్యే మేఘారెడ్డి పదవి చేపట్టిన అతి తక్కువ కాలంలోనే వనపర్తి నియోజకవర్గంలో అద్భుతమైన అభివృద్ధి పనులు ప్రారంభించారు. నియోజకవర్గ సర్వతోముఖాభివృద్ధికి, మీ సంక్షేమానికి ఆయన నిరంతరం, నిస్వార్థంగా కృషి చేస్తున్నారు. ఆయన చిత్తశుద్ధి, పారదర్శకత వనపర్తి ప్రజలందరికీ తెలిసిన విషయమే. ప్రజల తీర్పుకు పిలుపుప్రియమైన వనపర్తి ప్రజలారా, మీ కళ్ల ముందు కనిపిస్తున్న నిజమైన అభివృద్ధిని నమ్మండి. కల్లబొల్లి కబుర్లు, విషపూరిత ప్రచారాలను తిప్పికొట్టండి. ఎమ్మెల్యే మేఘారెడ్డి గారిపై జరుగుతున్న ఈ కుట్ర రాజకీయాలను గుర్తించి, ఆయనకు అండగా నిలవాలని కోరుతున్నాము.బీ.శ్రీకాంత్ %NSUI% వనపర్తి జిల్లా నాయకులు.

# ఇంధన పొదుపు వారోత్సవాలను ప్రజల భాగస్వామ్యంతో విజయవంతం చేయాలి

**ఫైవ్ స్టార్ రేటింగ్ పరికరాల వినియోగంతో విద్యుత్ ఆదా సాధ్యం**

**జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి**

**నంద్యాల, ప్రతినిధి ఉదయం న్యూస్**




ఇంధనాన్ని పొదుపు చేస్తూ భావితరాలకు నాణ్యమైన విద్యుత్ అందించడమే లక్ష్యంగా ఇంధన పొదుపు వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లోని ప్రజా పరిష్కార వేదిక కార్యక్రమం అనంతరం సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ పలు అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్, డిఆర్ఓ రాము నాయక్, విద్యుత్ శాఖ ఎస్ఈ సుధాకర్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.లిఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఇంధనాన్ని సమర్థవంతంగా వినియోగించాలనే ఉద్దేశంతో 2001వ సంవత్సరంలో ఇంధన పొదుపు చట్టాన్ని ప్రవేశపెట్టినట్లు తెలిపారు. పెట్రోలు, డీజిల్, గ్యాస్, విద్యుత్ వంటి సహజ వనరులు మన నిత్య జీవితంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని, వాటిని అవసరమైన మేరకు మాత్రమే వినియోగిస్తూ ప్రత్యామ్నాయ వనరులపై కూడా దృష్టి సారించాలని సూచించారు. గృహోపకరణాల విషయంలో ఫైవ్ స్టార్ రేటింగ్ ఉన్న పరికరాలు వినియోగిస్తే విద్యుత్ బిల్లుల్లో గణనీయమైన ఆదా సాధ్యమవుతుందని తెలిపారు. సాధారణ బల్బుల స్థానంలో ఎల్ఈడి లైట్లు ఉపయోగించడం ద్వారా సుమారు 50 శాతం వరకు విద్యుత్ ఆదా చేయవచ్చన్నారు. అవసరం లేని సమయంలో ఫ్యాన్లు, లైట్లు, టీవీలు ఆన్‌లో ఉంచకూడదని, ముఖ్యంగా ఎసీలను 24 డిగ్రీల ఉష్ణోగ్రత వద్ద ఉపయోగిస్తే సుమారు 6 శాతం విద్యుత్ ఆదా అవుతుందని వివరించారు. ఇళ్లకు లేత రంగులు వేయడం వల్ల తక్కువ విద్యుత్ వినియోగంతోనే ఇల్లు ప్రకాశవంతంగా ఉండే అవకాశం ఉంటుందని తెలిపారు. అలాగే రిఫ్రిజిరేటర్లలోని రబ్బర్ సీల్ పాడైతే వెంటనే మార్చుకోవడం ద్వారా విద్యుత్ వృథా తగ్గుతుందన్నారు. పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా నీరు, గ్యాస్, ఇతర సహజ వనరులను వృథా చేయవద్దని ప్రజలకు కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. కార్బన్ డయాక్సైడ్, గ్రీన్‌హౌస్ వాయువుల పెరుగుదల వల్ల కాలుష్యం అధికమై ప్రపంచంపై ప్రతికూల ప్రభావం పడుతుందని హెచ్చరించారు. రిఫ్రిజిరేటర్లను వేడి వనరుల దగ్గర గానీ, గోడకు చాలా దగ్గరగా గానీ ఉంచవద్దని, వేడి పదార్థాలను ఫ్రిజ్‌లో ఉంచకూడదన్నారు. అవసరం లేకుండా ఎసీలను ఆన్‌లో ఉంచడం నివారించాలని సూచించారు.
విద్యుత్ శాఖ ఎస్ఈ సుధాకర్ మాట్లాడుతూ, ఇంధన పొదుపు వారోత్సవాల సందర్భంగా పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులకు వక్తృత్వ, వ్యాస రచన పోటీలు నిర్వహించి బహుమతులు కూడా అందజేస్తున్నట్లు చెప్పారు. అనంతరం ఇంధన పొదుపు వారోత్సవాలకు సంబంధించిన గోడ పత్రికలను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఇంధన పొదుపు నియంత్రణ ప్రతిజ్ఞను అధికారులతో కలెక్టర్ చేయించారు.లి

## ఆళ్లగడ్డ పట్టణంలోని గురుకుల విద్యాలయం ని ఆకస్మిక తనిఖీలు చేసిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారు...

**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**



ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారు, భోజనశాలను మరియు హాస్టల్ ను పరిశీలించి, అనంతరం పిల్లలతో కలిసి భోజనం చేయడం జరిగింది, పిల్లలందరికీ నాణ్యతమైన భోజనాన్ని పెట్టాలని భోజన విషయంలో ఏదైనా నాణ్యతలేని భోజనం పెడితే ఊరుకునేది లేదని స్కూల్ యాజమాన్యానికి తెలిపిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారు... పిల్లలు తినడానికి డైనింగ్ హాల్ చిన్నగా ఉందని 600 మంది పిల్లలు తినడానికి సరిపోడం లేదని, ఈ విషయమై మంత్రి నారా లోకేష్ అన్న గారితో మాట్లాడి, డైనింగ్ హాల్ పెద్దగా కట్టిచ్చేలాగా చూసుకుంటామని. అప్పటిదాకా పిల్లలు ఎవరు ఇబ్బంది పడకుండా. ఆల్టర్నేట్ గా ఏదైనా చేసి అందరూ ఒకేసారి తినేలాగా చూసుకుంటామని, అలాగే పిల్లలకి తాగడానికి ఆర్వో ప్లాంట్ మంజూరు చేయడం జరిగింది అని తెలిపిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారు..అనంతరం ల్యాబ్ మరియు స్కూల్ టీచింగ్ రూములను తనిఖీ చేసి పిల్లలతో మాట్లాడి ఎలాంటి అసౌకర్యాలు ఉన్నా కూడా నాకు వెంటనే తెలియజేయండి నేను చూసుకుంటానని తెలిపారు, యాజమాన్యానికి కూడా ఏదైనా సమస్యలు ఉంటే అధికారులకు తెలియజేయండి వాళ్లు స్పందించకుంటే వెంటనే నాకు ఫోన్ చేయండి నేను యాక్షన్ తీసుకుంటానని తెలిపిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారు...పిల్లలు కింద కూర్చొని తినడం చాలా బాధగా ఉందని పిల్లలందరూ పైన కూర్చొని తినడానికి సంబంధించి 80 టేబుల్స్ కావాలని, భూమా శోభనాగిరెడ్డి ట్రస్ట్ తరఫున మేము కూడా కొన్ని ఇస్తామని, అలాగే %ూ%4 స్కీం కింద దత్తత తీసుకునేవారు 130 మంది దాకా ఉన్నారని వారు కూడా స్పందించి ముందుకు వచ్చి పిల్లలకు టేబుల్స్ మరియు పడుకోవడానికి బెడ్స్ సహాయం చేస్తే బాగుంటుందని తెలిపిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారు.. స్కూల్లో గేమ్స్ పై చాలా మక్కువగా ఉన్నారని, చెస్ రబ్బీ గేమ్ లో సెమీఫైనల్ వరకు వెళ్లడం జరిగిందని వారందరికీ మా నుంచి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారు.. అనంతరం ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారి చేతుల మీదుగా గులాబీ మొక్కను నటించిన గురుకుల విద్యాలయ యాజమాన్యం

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



# పక్షపాతం ఉన్నాడో ప్రజా నాయకుడు కాలేడు.ఎన్నికైన ప్రజాప్రతినిధులను అవమానిస్తే....ప్రజలే అంతు చూస్తారు.మాజీమంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి.

**ఉదయం న్యూస్ వనపర్తి**



బలీదుపల్లీనీ చెక్ డ్యాంల ద్వారా సస్యశ్యామలం చేశాం.వేణు యాదవ్ గెలిస్తే గ్రామ ప్రతిష్ట పెరుగుతుంది. సింగిరెడ్డి.నిరంజన్ రెడ్డి మాజీ మంత్రి. మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మూడో విడత సర్పంచ్ ఎన్నికల సందర్భంగా అడ్డాకల్ మండలం బలీదుపల్లి,కమ్మనూర్,చిన్న మునగాల్ చెడు,పెద్ద మునగాల్ చెడు,పొన్నకల్ గ్రామాల అభ్యర్థులవేణుయాదవ్,మునగాల.లక్ష్మీ,పాలెం.శ్రీనివాసులు,ఎం.వెంకటేష్ , మహమూద్ తరపున విస్తృతంగా పర్యటించి ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు అధికారం చేజిక్కించుకోవడానికి భూమి,ఆకాశం తెచ్చి మీ ముందు పెడతాం అని మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చి ప్రజలను నానాగోస పెడుతున్నారని విమర్శించారు.

రెండేండ్ల కాంగ్రెస్ పాలనలో గ్రామ అభివృద్ధి కుంటుపడిందని రైతులకు సాగు తాగు నీరు, కరెంట్,ధాన్యానికి బోనస్ లేక రైతులు అప్పుల పాలయినారని ఆవేదన వ్యక్తం చేశారు.

గ్రామాలను పట్టణాలతో సమానంగా అభివృద్ధి చేసిన ఘనత కె.సి.ఆర్ ది అని పల్లెలలో పరిశుభ్రత,పచ్చదనం కోసం 10లక్షల రూపాయలతో ట్రాక్టర్ ట్రాలీ ట్యాంకర్ ఏర్పాటు చేసి పారిశుద్ధ కార్మికులను నియమించి మొక్కలు నాటి వైకుంఠ ధామాలు నిర్మించి అభివృద్ధికి తోడ్పడినారని నేడు ట్రాక్టర్లలో డీజిల్ పోయించే దిక్కు లేక గ్రామాలు దుర్గంధంగా తయారైనాయని అని అన్నారు.

తెలంగాణ ప్రతిష్ఠ పెంచిన కె.సి.ఆర్ సంక్షేమ పథకాలు.

దేశంలోనే కె.సి.ఆర్ రైతు బంధు,మిషన్ భగీరథ,కె.సి.ఆర్ కిట్టు,కంటి వెలుగు,24గంటల కరెంట్ పథకాలు అమలు చేసి దేశంలోనే చరిత్ర సృష్టించారని కొనియాడారు.

సంక్షేమ పథకాలకు కత్తెర వేసిన కాంగ్రెస్ పార్టీని నిలదీయాలి.

ఓట్లు అడగడానికి వచ్చే కాంగ్రెస్ పార్టీ నాయకులను మహిళకు 2500,వృద్ధులకు 4000,వికలాంగులకు 6000,రైతు కూలీలకు రైతు భరోసా,ఆటో కార్మికులకు 12000,కళ్యాణ లక్ష్మీ ద్వారా తులం బంగారం, నిరుద్యోగులకు 2లక్షల ఉద్యోగాలు విద్యార్థులకు విద్యా బరోసా, విద్యార్థినులకు స్కూటీలు, ధాన్యానికి బోనస్, గ్యాస్ సబ్సిడీ, రైతులకు రైతు బీమా, రైతు భరోసా రైతు రుణ మాఫీ ఎక్కడని?నిలదీయాలని పిలుపునిచ్చారు.

బి.ఆర్.ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులకు ఓట్లు వేస్తే కె.సి.ఆర్ కి వేసినట్లే అని ఆయన అన్నారు.

బలీదుపల్లే అభ్యర్థి వేణు యాదవ్ ఉన్నత విద్యావంతుడని,ఉద్యమకారుడని,నీతి నిజాయితీ కలిగిన ప్రజాసేవకుడని ఆయనను గెలిపిస్తే గ్రామ ప్రతిష్ట పెరుగుతుంది అని అదేవిధంగా ఊరు పేరునే ఇంటి పేరుగా మార్చుకొన్న పొన్నకల్.మహమూద్ ఉద్యమకారుడు అని ఉరికి సేవ చేసే వ్యక్తిని సర్పంచిగా గెలిపించాలని కోరారు.

కె.సి.ఆర్ సుపరిపాలన మళ్ళీ రావాలంటే బి.ఆర్.ఎస్ పార్టీనీ గెలిపించాలని పిలుపునిచ్చారు.

స్కీములు లేని స్కాం కాంగ్రెస్ పార్టీని ఓడించండి.

ఆలా.వెంకటేశ్వర రెడ్డి మాజీ ఎమ్మెల్యే.

పొన్నకల్ బుగ్గ కాలువ కోసం నిరంజన్ రెడ్డి సహకారంతో 100కోట్లతో ఘనపూర్ నుండి కాలువ తెచ్చి నీళ్లు ఇచ్చామని ఇప్పుడు జీవనదిగా ఉండి రైతులు సుభిక్షంగా ఉన్నారని అన్నారు.

ఊరు, ఊరులో చెక్ డ్యాంలు కట్టి 12చెరువులు నింపాము అని అన్నారు. సంక్షేమ పథకాల ద్వారా బకాయి పడ్డ రూపాయలను ఇచ్చి ఓట్లు అడగాలని కాంగ్రెస్ నాయకులను నిలదీయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమములో మాజీ జెడ్.పి.టి.సి రఘుపతి రెడ్డి,మాజీ జెడ్.పి.టి.సి రాజశేఖర్ రెడ్డి,మాజీ ఎం.పి.పి దయాకర్,నాయకులు దామోదర్ రెడ్డి,శ్రీధర్, జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్ జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్,పట్టణ అధ్యక్షులు పలుస రమేష్ గౌడ్ ,మాజీ గొర్రెల పెంపుకం జిల్లా అధ్యక్షులు కురుమూర్తి యాదవ్, మార్క్ ఫెడ్ డైరెక్టర్ విజయ్ కుమార్,ఉంగ్లం. తిరుమల్,వేణు గోపాల్, బండారు.కృష్ణ,గులాం ఖాదర్ ఖాన్,ప్రేమ్ నాథ్ రెడ్డి, బొబ్బిలి.ప్రేమ్ కుమార్, సుధాకర్, వెంకటేష్ గౌడ్,స్టార్.రహీమ్,ఇమ్రాన్,జోహెబ్ హుస్సేన్, అరీఫ్ , డాక్టర్. డ్యానియల్, పెద్ద ముక్కల. రవి, నందిమల్ల. సాబప్ప, మంద. రాము, సూర్యవంశం.మునికుమార్అనపటి.రాము, గ్రీన్ యార్డ్స్ యూసఫ్,,అలీమ్, నవాజ్,తదితరులు పాల్గొన్నారు.

# కొలిమిగుండ్లలో పొట్టి శ్రీరాములు వర్ధంతి వేడుకలు...

**కొలిమిగుండ్ల డిసెంబర్ 15(ఉదయం న్యూస్):**

కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయం నందు నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి ఆదేశాల మేరకు ఎంపీడీవో దస్తగిరి బాబు ఆధ్వర్యంలో అమరజీవి పొట్టి శ్రీరాములు 53వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం ఎంపీడీవో దస్తగిరి బాబు, కోటపాడు శివరామిరెడ్డి, కలిసి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం పొట్టి శ్రీరాములు అమర్రహే అని వారు నినాదాలు చేశారు. అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగ ఫలితం కారణంగానే మనకు ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిందని పొట్టి శ్రీరాములు ఆంధ్ర రాష్ట్రం కోసం 58 రోజులు నిరాహార దీక్ష చేసి ప్రాణత్యాగం చేయడంతోనే 1953 అక్టోబర్ 1న కేంద్ర ప్రభుత్వం స్పందించి మద్రాస్ ప్రభుత్వం నుండి ఆంధ్రప్రదేశ్ ను ప్రత్యేక రాష్ట్రంగా గుర్తించి ప్రకటన చేశారని ఆయన సేవలు త్యాగాల గురించి టిడిపి సీనియర్ నాయకుడు కోటపాడు శివరామిరెడ్డి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో దస్తగిరి బాబు, కొలిమిగుండ్ల తహసిల్దార్ శ్రీనివాసులు, చంద్రమౌళీశ్వర గౌడ్, ఎంఈఓ అబ్దుల్ కలాం, అన్వర్ భాష, కోటపాడు శివరామిరెడ్డి, చిన్నపరెడ్డి, డిష్ గోపాల్, నాగార్జున రెడ్డి, సురేష్, చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# బంజేరుపల్లి ప్రజలను సర్పంచ్ అభ్యర్థి కత్తెర గుర్తుకు ఓటు వేయాలని వేడుకుంటున్న బాణాల సబిత, నందారెడ్డి

**కోహెడ ప్రతినిధి, ఉదయం న్యూస్**




బంజేరుపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి బాణాల సబిత, నందా రెడ్డి ప్రజల నుంచి విశేష స్పందన:

బంజేరుపల్లి గ్రామపంచాయతీలో సర్పంచ్ పదవికి పోటీ చేస్తున్న బాణాల సబిత, నందా రెడ్డి గ్రామ ప్రజల నుంచి మంచి ఆదరణ లభిస్తోంది. గ్రామ అభివృద్ధిని లక్ష్యంగా చేసుకుని బాణాల సబిత, నందారెడ్డి గ్రామస్తులతో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుంటున్నారు. ప్రచారంలో భాగంగా మాట్లాడుతూ. గ్రామంలో పలు అభివృద్ధి పనుల చేస్తానని చెరువు సుందరీ కరణ, సీసీ రోడ్లు, డ్రైనేజీలు, ఇండ్ల నిర్మాణాలు, గ్రామ పరిసర శుభ్రత, తాగునీటి సమస్య, విధి దీపాల ఏర్పాటు మరియు చెరువు సుందరీకరణ, వంటి ప్రధాన సమస్యలను పరిష్కరించడం నా మొదటి కర్తవ్యంగా భావిస్తున్నాను. గ్రామ అభివృద్ధి కోసం నా ఆత్మసాక్షిగా ప్రమాణం చేస్తున్నాను. అని ప్రజలకు హామీ ఇచ్చారు. గ్రామంలో పలువురు పెద్దలు, మహిళలు, యువత ప్రచారంలో పాల్గొని మద్దతు వ్యక్తం చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా పరిష్కారానికి నోచుకోని సమస్యలను ఎదుర్కొంటున్న గ్రామ ప్రజలు, అభివృద్ధి పట్ల తనకున్న నిజమైన కట్టుబాటు, సేవాభావం వల్ల..బాణాల సబిత, నందా రెడ్డి గెలుపు అవకాశాలు ఉన్నాయని అభిప్రాయ పడుతున్నారు. బాణాల సబిత, నందా రెడ్డి ప్రచార బృందం తెలిపిన వివరాల ప్రకారం, బంజేరుపల్లి గ్రామంలో పలు వాడల్లో ప్రజల తో ప్రచారం చేస్తున్నారు. గ్రామాభివృద్ధి కోసం స్పష్టమైన కార్యాచరణ ప్రణాళికను ప్రజల ముందు పెడతా అని, సర్పంచ్ అభ్యర్థి బాణాల సబిత, నందా రెడ్డి అన్నారు. గ్రామాభివృద్ధి కోసం ప్రతి ఒక్కరి సహకారం కోరారు. గ్రామంలోని మహిళా సంఘాలు, యువజన సంఘాల నుంచి కూడా సర్పంచ్ అభ్యర్థికి సహకారం లభిస్తున్నట్లు ప్రచార బృందం తెలిపింది. గ్రామంలో సంక్షేమం, అభివృద్ధి, పారదర్శక పాలనపై కేంద్రీకరించిన ప్రచారంతో ముందుకు పోతున్న బాణాల సబిత, నందా రెడ్డి భారీ మెజారిటీతో గెలుపు సాధించగలరని ఆయన అనుచరులు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. సర్పంచ్ అభ్యర్థి కత్తెర గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీ తో గెలిపించగలరని బంజేరుపల్లి గ్రామస్తులను వేడుకుంటున్నారు.

# టిడిపి గ్రామ కమిటీ సమావేశం

**నందవరం (ఉదయం న్యూస్)**

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఎమ్మెల్యే బివి జయ నాగేశ్వరరెడ్డి ఆదేశాల మేరకు బిసి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈరన్న గౌడ్,గ్రామ అధ్యక్షులు గుగ్గిరి నరసంహులు,టిడిపి మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ భార్గవ్ యాదవ్ ఆధ్వర్యంలో ముగతి గ్రామంలో గ్రామ కమిటీ నిర్వహించడం జరిగింది.గ్రామంలోని పలు సమస్యల గురించి చర్చించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గొర్రెలు సంఘం అధ్యక్షులు కొండారెడ్డి,ధర్మారెడ్డి,కాపు వీరారెడ్డి,మాజీ సర్పంచ్ బాలరాజు,మాజీ ఉప సర్పంచ్ తాయన్న,ఫీల్డ్ అసిస్టెంట్ కడుబూరి,మంత్రికి రాజు,మోడల్ స్కూల్ చైర్మన్ రవి,చాకలి రామకృష్ణ,అనుమన్న,నడిపి నరసన్న,దానమయ్య,ఆదామ్, నవీన్ గౌడ్, గొల్ల అర్జున యాదవ్, ఈడిగ అయ్యప్ప,మోస,గ్రామ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



# అమరజీవి పొట్టి శ్రీరాములు 73వ వర్ధంతి సందర్బంగా ఘనంగా నివాళులు అర్పించిన కూటమి నాయకులు

**పిడుగురాళ్ల, ఉదయం న్యూస్, డిసెంబర్ 15 :**



పిడుగురాళ్ల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు జరిగిన ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు తెలుగు ప్రజల కోసం, ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటు కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుడు,1901 మార్చి 16న జన్మించి, స్వాతంత్ర్య సమరయోధులుగా, సామాజిక సేవకుడిగా, 1952లో ఆంధ్ర రాష్ట్రం కోసం 58 రోజుల ఆమరణ నిరాహార దీక్ష చేసి అమరులయ్యారని, ఆయన త్యాగఫలంగానే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడిందని, అందుకే ఆయనను 'అమరజీవి' అంటారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పిడుగురాళ్ల పట్టణ తెలుగుదేశం, జనసేన మరియు బీజేపీ పార్టీల నాయకులు, మహిళలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ తెలంగాణ ప్రజల నమ్మకాన్ని కోల్పోయింది .మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి.

**ఉదయం న్యూస్ వనపర్తి.**



వనపర్తి జిల్లా వనపర్తి పట్టణంలోని మాజీ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి స్వగృహంలో పత్రిక విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి కామెంట్స్.గ్రామ పంచాయతీ ఎన్నికల ఎన్నికల నిర్వహణకు రెండు సంవత్సరాల సమయం తీసుకుంది..హామీ లు అమలు చేస్తే ఎప్పుడో ఎన్నికలు పెట్టేవారు..ప్రజల అమాయకత్వాన్ని సొమ్ము చేసుకోవడంలో కాంగ్రెస్ ముందు వుంటుంది.హామీలు అమలు చేయడం సాధ్యం కాదన్న విషయం వాళ్లకు తెలుసు.కానీ ఎన్నికల్లో లబ్ధి కోసం సీఎం, డిప్యూటీ %ఎ% సీఎం పెద్ద పెద్ద మాటలు మాట్లాడారు..ఇవాళ హామీల అమలు సమయం వచ్చేసరికి ఎవరూ మాట్లాడట్లేదు.700 మంది రైతులు.ఆత్మహత్యలుచేసుకున్నారు..అరవై మంది గురుకులాల్లో చదివే విద్యార్థులు మృతి చెందారు.చేనేత కార్మికులు ఆత్మహత్య లకు పాల్పడుతున్నారు.రాష్ట్ర ప్రభుత్వ.ఉద్యోగులకు కేంద్ర ఉద్యోగుల కంటే ఎక్కువ జీతం కేసీఆర్ ఇచ్చారు..ఒండేళ్ల నుండి రిటైర్మెంట్ బెనిఫిట్ లు ప్రభుత్వం అందజేయట్లేదు..ప్రభుత్వానికి లేఖ రాసి ఆత్మహత్య చేసుకుంటున్నారు..రాష్ట్ర రైతాంగం రోడ్డెక్కింది.బోనస్, కరెంట్, నీళ్ళు,వడ్ల కొనుగోలు, రైతు బంధు, యూరియా కోసం రైతులను ఇబ్బంది పెట్టింది.యాసంగి స్టార్ట్ అయింది. రైతు బంధు ఇస్తారో ఇవ్వరో చెప్పడం లేదు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఒకటే సీజన్ లో రైతు బంధు వేసింది.సీఎం పర్యటనలు చేసి గ్రామ పంచాయతీ ఎన్నికల కోసం ప్రచారం చేశారు.స్థానిక సంస్థల ఎన్నికలు వచ్చినపుడు అధికార పార్టీ అభ్యర్థులు గెలవడం సహజంగా జరుగుతుంది.ప్రజల మన్ననలు పొందితే అధికార పార్టీకి అనుకూలంగా తీర్పు వస్తుంది.ఎంత అధికార దుర్వినియోగం చేసిన బీ ఆర్ ఎస్ వైపు ప్రజలు మొగ్గు చూపారు.ద

# డిసెంబర్ 21న యుటిఎఫ్ జిల్లా కౌన్సిల్ ను జయప్రదం చేయండి.

**-యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మాదన విజయకుమార్ పిలుపు.**

**బద్వేలు ఉదయం ప్రతినిధి**

డిసెంబర్ 21వ తేదీ మైదుకూరులో జరిగే యుటిఎఫ్ 45వ జిల్లా కౌన్సిల్ సమావేశాలను జయప్రదం చేయాలని యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు మాదన విజయ కుమార్ పిలుపునిచ్చారు. సోమవారం ఉదయం నర్సాపురం లోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాదన విజయకుమార్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ విద్యారంగాన్ని చిన్న చూపు చూస్తున్నాయని ఆరోపించారు. అందులో భాగంగానే కేంద్ర ప్రభుత్వం నూతన జాతీయ విద్యా విధానాన్ని అమలు చేసే సాకుతో ప్రభుత్వ విద్యారంగాన్ని పూర్తిగా ప్రైవేటీకరిస్తూ ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేయచూస్తున్నదని విమర్శించారు. కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తూ సంపన్న వర్గాలకే విద్య అందుబాటులో ఉండేలా చేస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సైతం సంస్కరణల పేరుతో విద్యారంగాన్ని ప్రైవేటీకరించేందుకు ప్రయత్నిస్తున్నదని ఆరోపించారు. పాలకవర్గాలు ప్రణాళిక బద్ధంగా ప్రభుత్వ విద్యారంగ నిర్వహణ బాధ్యతల నుండి క్రమేపి తప్పుకుంటున్నారన్నారు. ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణే తమ ధ్యేయమని ఆర్భాటంగా ప్రకటించుకున్న కూటమి ప్రభుత్వం ఉపాధ్యాయులను నిరంతరం బోధనేతర కార్యక్రమాలలో భాగస్వాములను చేస్తూ పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందకుండా చేస్తున్నారన్నారు. తద్వారా ప్రభుత్వ విద్యారంగాన్ని సంక్షోభంలోకి నెట్టేందుకు కారకులవుతున్నారని పేర్కొన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఉద్యోగ, ఉపాధ్యాయుల పక్షపాతిగా ఉంటామని, ఉద్యోగుల అన్ని రకాల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీని విస్మరించిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఉద్యోగులకు మెరుగైన వేతనాలను అమలు చేస్తామని చెప్పిన కూటమి పెద్దలు, పిఆర్సీ గడువు ముగిసి రెండున్నర ఏళ్ళవుతున్నా 12వ పిఆర్సీని అమలు చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల ఆర్థిక బకాయిలను చెల్లించడంలో మీనమేషాలు లెక్కిస్తున్నారన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన 25 వేల కోట్ల రూపాయల బకాయిల చెల్లింపుకు సత్వర చర్యలను చేపట్టాలని డిమాండ్ చేశారు. పెండింగ్ డిఎ లను చెల్లించాలని, ఉపాధ్యాయులకు ఉమ్మడి సర్వీస్ రూల్స్ సమస్యను పరిష్కరించాలని కోరారు. సుప్రీంకోర్టు తీర్పును సాకుగా చూపి సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులకు టెట్ పరీక్షను నిర్వహించాలనే ఆలోచనను విరమించుకోవాలని, సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్ దాఖలు చేయాలని ఆయన కోరారు. ఇచ్చిన హామీ మేరకు ఉద్యోగ, ఉపాధ్యాయులకు జీవన్మరణ సమస్యగా ఉన్న కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం పై పోరాటాన్ని రూపొందించేందుకు డిసెంబర్ 21వ తేదీ మైదుకూరులోని డిసిఎల్ ఫంక్షన్ హాలు జిల్లా కౌన్సిల్ సమావేశాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. అదేరోజు ఉదయం 9 గంటలకు ఆర్టీసీ బస్టాండ్ వద్ద నుండి డిసిఎల్ ఫంక్షన్ హాలు వరకు ర్యాలీ నిర్వహించి, అనంతరం ప్రతినిధుల సభ నిర్వహిస్తామన్నారు. ఈ కౌన్సిల్ సమావేశాలలో ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

# విజయం సాధించిన సర్పంచులందరికి అభినందనలు తెలియజేసిన.వనపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి.

**ఉదయం న్యూస్ వనపర్తి**



ఎన్నికలు జరిగిన కాంగ్రెస్ పార్టీని భారీ మెజారిటీ సాధించింది.%మీఘా% మేఘారెడ్డి.ఆదివారం జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున విజయం సాధించిన సర్పంచులకు, వార్డు సభ్యులకు, ఉపసర్పంచ్ లకు అందరికీ వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి అభినందనలు. తెలియజేశారు.పలుచోట్ల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ఇద్దరు బరిలో ఉండడంతో ఇతరులకు అవకాశం వచ్చిన ఆ గ్రామాల్లో ఆ ఇద్దరు వ్యక్తుల ఓట్లు గెలిచిన వ్యక్తి కంటే కాంగ్రెస్ పార్టీకే ఎక్కువ పోలయ్యాయి.అంటే గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ కే అధికంగా బలం ఉంది అని నిరూపణ అయింది.కాంగ్రెస్ పార్టీలో ఉన్న కొందరు సీనియర్ నాయకుల ప్రోత్సాహంతో పలు గ్రామాల్లో ఇద్దరు వ్యక్తులు బరిలో నిలవడంతో ఫలితాలు కొద్దిగా తగ్గిన పల్లెల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరించారు.ఎన్నికలు జరిగిన ఆరు మండలాలలో ఇప్పటివరకు కాంగ్రెస్ పార్టీని భారీ మెజారిటీలో విజయ్ కేతనం ఎగరవేసింది అన్నారు.గ్రామాల్లోని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నూతన సర్పంచులు నేటి నుంచి అధిక ఉత్సాహంతో పనిచేసి గ్రామాలను అన్ని విధాలుగా అభివృద్ధి పదంలో నడిపించాలని ఆయన సూచించారు.

గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషిచేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



# దూరం తగ్గి దగ్గరైపోతారు..





భార్యభర్తల మధ్య అవగాహన, సాన్నిహిత్యం అనేది చాలా మంచిది. సాన్నిహిత్యం అంటే కేవలం శారీరకంగానే కాదు చాలా విషయంలో కూడా ఉంటుంది. అవేంటో తెలుసుకోండి. కపుల్స్ మధ్య శారీరక సాన్నిహిత్యం మాత్రమే ఉంటుందనుకుంటే పొరబాటే. ఇతర కారణాలు కూడా వారిని ఒక్కటిగా చేస్తాయి. వారి మనసులని కలుపుతాయి. అవేంటో.. పూర్తి వివరాలు తెలుసుకోండి. విజ్ఞాన సంబంధమైనవి.. ఇటీవలి కాలంలో యూత్‌లో మేధో సాన్నిహిత్యం పెరుగుతుందని చెప్పొచ్చు. ఈ విధంగా తెలివితేటలతో వ్యవహరించినప్పుడు అవి వేటికి సంబంధించినా ఇద్దరు ఒకరితో మరొకరు డిస్కస్ చేయడంతో వారి మధ్య ఓ అవగాహన కుదిరి దగ్గరవుతారు. నేర్చుకోవడం.. ఆడవారు, మగవారు ఇద్దరూ కూడా కొత్త విషయాలను నేర్చుకోవడానికి ఆసక్తి చూపిస్తారు. ఇది ఇద్దరినీ దగ్గర చేయడంలో హెల్ప్ చేస్తుంది. ఇద్దరికీ కొత్త ప్లేసెస్‌కి వెళ్లడం, కొన్ని డేర్ స్టెప్స్ చేయడానికి కార్యకలాపాలు ఇంట్రెస్ట్ చూపిస్తారు. ఆ ప్రయత్నంలో వారు చాలా క్లోజ్ అవుతారు. ఎంజాయ్ చేయడం.. రిలేషన్ షిప్ విషయంలో వినోదం, సాహసాలు చేయడంలో కూడా దంపతులు ఇంట్రెస్ట్ చూపిస్తారు. ఇలాంటి పనులు చేయడం వల్ల కూడా వారి మధ్య అనుబంధం పెరుగుతుంది. కాబట్టి, ఇద్దరు కలిసి హ్యాపీ టైమ్ ఎంజాయ్ చేయొచ్చు. క్రియేటివిటీ.. క్రియేటివిటీ కూడా మనసులని, మనుషులని దగ్గర చేయడంలో హెల్ప్ చేస్తుంది. అందుకే భార్యాభర్తలు ఇద్దరు కలిసి ఈ పనులు చేయొచ్చు. ఇద్దరు కలిసి పెయింట్స్ వేయడం, బొమ్మలు గీయడం, మ్యూజిక్ ఇలా ఏదైనా ఇష్టమైన హాబీతో ఇద్దరు ఏకమవుతారు. సో.. దగ్గరవ్వాలని భావించే కపుల్స్ వీటిన్నింటిని ఫాలో అయి మీ రిలేషన్‌ని మరింత స్ట్రాంగ్ చేయొచ్చు.

# బరువు తగ్గడంతో పాటు సమస్యలు దూరం..

యాలకులు.. మంది కూరలు, మసాలాల్లో వాడతారు. వీటిని వాడడం వల్ల చాలా లాభాలు ఉన్నాయి. మనం తినే ఫుడ్‌కి మంచి రుచి, వాసన వచ్చేందుకు యాలకులు వాడతాం. ముఖ్యంగా స్వీట్స్ చేసేటప్పుడు వీటిని వాడతారు. ఇవి మాత్రమే కాదు.యాలకుల టీ, గరం మసాలా తయారు చేసినప్పుడు యాలకులు వాడతారు. ఈ యాలకులని ఆహారంలో రుచి పెరగడమే కాకుండా నాణ్యత కూడా పెరుగుతుంది. దీంతో పాటు కొన్ని లాభాలు కూడా ఉన్నాయి. అవేంటో తెలుసుకోండి. నిద్ర సమస్యలు.. చాలా కారణాల వల్ల కొంతమందికి నిద్రపట్టదు. నిద్రలేక పోవడం వల్ల ఊబకాయంతో పాటు,

ఆరోగ్య సమస్యలు కూడా వస్తాయి. ఇలాంటి సమస్యల్ని దూరం చేసేందుకు యాలకులు బాగా పనిచేస్తాయి. అందుకోసం యాలకులు మరిగించిన నీటిని తాగితే నిద్రలేమి సమస్యలు దూరం చేసి ఆందోళనని, టెన్షన్‌ని తగ్గిస్తుంది. గ్యాస్ సమస్యలు.. కొందరికీ జీర్ణ సమస్యలు వస్తాయి. మీరు గుండెల్లో మంట, గ్యాస్ సమస్యలతో బాధపడుతుంటే యాలకులని తినొచ్చు. దీనికోసం యాలకుల నీరు త్రాగడం, యాలకులని నమిలి ఆ రసాన్ని తినండి. దీని వల్ల జీర్ణ సమస్యలు దూరమవుతాయి. బరువు తగ్గడం.. అధిక బరువు తగ్గాలనుకునేవారు మంచి రిజల్ట్స్ కోసం యాలకులని





వాడొచ్చు. వీటిని నీటిలో వేసి మరిగించి తాగొచ్చు. దీని వల్ల అదనపు కొవ్వుని కరిగిస్తుంది. బరువు తగ్గేందుకు ఓ గ్లాసు నీటిలో రెండు యాలకులు వేసి రాత్రంతా నానబెట్టాలి. ఆ తర్వాత మరుసటి రోజు పరగడపున తాగితే బరువు తగ్గడం ఈజీ అవుతుంది. రక్త ప్రసరణ.. కొందరు టీ చేసేటప్పుడు యాలకు వాడతారు. టీ మరిగేటప్పుడు యాలకులు వేయాలి. దీని వల్ల ఈ టీ తాగితే రక్త ప్రసరణ పెరుగుతుంది. మన శరీరంలోకి రక్తం సరిగ్గా ప్రసరణ జరిగితేనే శరీర పనితీరు సక్రమంగా జరుగుతుంది. రక్తం సరిగ్గా ప్రవహిస్తేనే రక్తనాళల్లో అడ్డంకులు లేకుండా ప్రవహిస్తుంది. ఇది గుండెపోటు, స్ట్రోక్ వంటి ఆరోగ్య సమస్యల్ని తగ్గిస్తుంది. మూత్ర

సమస్యలు.. మూత్ర విసర్జన సరిగ్గా





లేకపోతే అది ఆరోగ్యంపై ఎక్కువగా ఎఫెక్ట్ చూపిస్తుంది. ముఖ్యంగా కిడ్నీల ఆరోగ్యంపై. కొన్నిసార్లు మూత్రాన్ని ఆపుకుంటారు. దీనివల్ల కొన్ని సమస్యలు వస్తాయి. కిడ్నీల్లో రాళ్ళ వంటి సమస్య ఉంటే కూడా మూత్ర విసర్జన సరిగ్గా జరగదు. ఈ సమస్య దూరమవ్వాలంటే యాలకులు తినాలి. దీని వల్ల మూత్రంలో చీము వంటి ఆరోగ్య సమస్యలు వస్తాయి.

# చుండ్రు సమస్య దూరం అవుతుంది..!

శీతాకాలం చుండ్రు సమస్య ఎక్కువగా ఉంటుంది. ముఖ్యంగా శీతాకాలంలో జుట్టు విషయంలో ఎక్కువగా వేధించే సమస్య చుండ్రు. శీతాకాలం చలిగాలుల కారణంగా.. చర్మం మాదిరిగానే కుదుళ్ల భాగం కూడా పొడిగా తయారవుతుంది. దీంతో చుండ్రు సమస్య వచ్చే అవకాశం ఉంటుంది. దీని కారణంగా జుట్టు రాలిపోవడం మాత్రమే కాదు తలలో దురద, ముఖంపై చిన్న చిన్న మొటిమలు కూడా వస్తుంటాయి. చలికాలం వేధించే.. చుండ్రు సమస్యకు చెక్ పెట్టడానికి కొన్ని హెయిర్ ప్యాక్స్ సహాయపడతాయి.



మెంతి, మందారం ప్యాక్.. చుండ్రుకి కారణమయ్యే ఫంగస్‌ని తగ్గించడానికి మెంతులు ఎఫెక్టివ్‌గా పనిచేస్తాయి. మెంతులలోని బయోటిన్, విటమిన్ ఎ, బి, సిలు జుట్టుని ఆరోగ్యంగా ఉంచుతాయి. అలానే, మందారంలోని యాస్ట్రిజెంట్ లక్షణాలు జిడ్డు తత్వాన్ని, దురదను తగ్గించి చుండ్రు సమస్యకు చెక్ పెడతాయి. ఇందుకోసం మెంతి గింజల్ని రాత్రంతా నానబెట్టి మర్నాడు గుప్పెడు మందారాకులు చేర్చి మెత్తగా నూరుకోవాలి. ఈ మిశ్రమాన్ని మాడు నుంచి కురుల చివర్ల వరకు రాసి ఆరాక గాఢత తక్కువ ఉండే షాంపూతో తలస్నానం చేయండి. ఇలా వారానికి రెండు సార్లు చేస్తే.. చుండ్ర సమస్య దూరం అవుతుంది.

పెరుగు – కలబంద.. కప్పు కలబంద గుజ్జులో రెండు చెంచాల పెరుగు, అరచెక్క నిమ్మరసం కలిపి తలకు రాయాలి. ఇలా అరగంట ఉంచి తలస్నానం చేయండి. పెరుగులో ఉండే లాక్టిక్‌యాసిడ్, ప్రోబయాటిక్స్ కుదుళ్లను ఆరోగ్యంగా ఉంచుతాయి. కలబందలో హీలింగ్ ప్రాపర్టీస్, యాంటీబ్యాక్టీరియల్, యాంటీమైక్రోబియల్ గుణాలు.. చుండ్రు సమస్యకు చెక్ పెడతాయి.

పెరుగు, నిమ్మరసం.. చుండ్రు సమస్యకు చెక్ పెట్టడానికి.. పెరుగు, నిమ్మరసం ఎఫెక్టివ్‌గా పనిచేస్తాయి. ఇందుకోసం నాలుగు టేబుల్‌స్పూన్ల హెన్నా పొడిలో రెండు టేబుల్‌స్పూన్ల నిమ్మరసం వేసి కలపాలి. ఆపై ఆ మిశ్రమంలో పెరుగు వేస్తూ పేస్ట్ అయ్యేంత వరకు ఉండలు లేకుండా మృదువుగా కలుపుకోవాలి. ఈ మిశ్రమాన్ని జుట్టు కుదుళ్ల నుంచి చివర్ల వరకు అప్లై చేసుకొని అరగంట పాటు ఉంచుకోవాలి. ఇప్పుడు గాఢత తక్కువగా షాంపూతో తలస్నానం చేయండి. ఇలా వారానికి ఒకసారి చేస్తే.. చుండ్రు సమస్య దూరం అవుతుంది.



గుడ్డులోని తెల్లసొన జుట్టుకు పోషణ అందిస్తుంది. ఇది చుండ్రు సమస్యకు చెక్ పెడుతుంది. మూడు టేబుల్‌స్పూన్ల హెన్నా పొడి, టేబుల్‌స్పూన్ ఆలివ్ నూనె, రెండు టేబుల్‌స్పూన్ల బాగా బీట్ చేసిన గుడ్డు తెల్లసొన.. ఈ మూడింటినీ ఒక బౌల్‌లో తీసుకొని కొద్దికొద్దిగా నీళ్లు కలుపుతూ మృదువైన పేస్ట్‌లా తయారుచేసుకోవాలి. ఈ మిశ్రమాన్ని జుట్టు కుదుళ్ల నుంచి చివర్ల వరకు అప్లై చేసి 45 నిమిషాల పాటు ఉంచుకోవాలి. ఆపై గాఢత తక్కువగా ఉండే షాంపూతో తలస్నానం చేస్తే క్రమంగా చుండ్రు సమస్య దూరం అవుతుంది.



# మీ ఆయుష్షును పెంచే.. హిమాలయ ఔషధాలు

హిమాలయాలు.. భూతల స్వర్గం. వెండికొండల్లా కన్పించే హిమాలయాల్ని ఎంతసేపు చూసినా తనివి తీరదు ప్రకృతి ప్రేమికులకు. ఆ కొండల నడుమ కొలువైన మంచులింగాన్ని కళ్లారా చూడాలనో, మానస సరోవరాన్ని సందర్శించాలనో కలలు కంటుంటారు కోట్లమంది. హిమాలయాలు.. ప్రకృతి ధామమే కాదు.. ఔషధ మూలికల ఆలవాలం. శతాబ్దాలుగా, స్థానిక కమ్యూనిటీలు ఈ మూలికలపై ఆధారపడి ఉన్నాయి. ఈ మూలికలు.. అనారోగ్యల చికిత్సకు ఉపయోగపడటమే కాదు.. మన ఆయుష్షను పెంచే శక్తి ఈ మూలికలకు ఉంది. మన ఆరోగ్యాన్ని రక్షించి, దీర్ఘాయువును ప్రసాధించే మూలికలు ఏమిటో ఈ స్టోరీలో చూద్దాం.

అశ్వగంధ.. భారతీయ జిన్‌సెంగ్‌గా పిలిచే అశ్వగంధను వేల సంవత్సరాల నుంచీ ఆయుర్వేదంలో వాడుతున్నారు. హార్మోన్ల అసమతౌల్యంతో తలెత్తే మధుమేహ సమస్యల్నీ ఇది నిరోధిస్తుంది. కాబట్టి పీసీఓడీ, ఇతరత్రా నెలసరి సమస్యలతో బాధపడేవాళ్లకి ఇది ఎంతో మేలు చేస్తుంది. అశ్వగంధ వల్ల ఆందోళన, ఒత్తిడి వంటివి తగ్గుతాయనీ తద్వారా ఫుడ్ క్రేవింగ్ కూడా తగ్గడంతో బరువు అదుపులో ఉంటుందనీ తాజా పరిశోధనలూ చెబుతున్నాయి. నిద్రలేమినీ కీళ్లనొప్పుల్నీ తగ్గించే గుణం కూడా దీనికి ఉంది. శతావరిని ఆస్పరాగస్ అనీ అంటారు. దీనిలో ఎ, సి, కె, బి6 విటమిన్లు పుష్కలంగా ఉంటాయి. క్రోమియం అనే ఖనిజం రక్తంలో చక్కెర స్థాయులు పెరగకుండా అడ్డుకుంటుంది. రుటిన్ అనే పదార్థం పేగులకు మంచి చేస్తుంది. అండాల్లో ఈస్ట్రోజెన్ ఉత్పత్తికి సాయంచేస్తుంది. పురుషుల్లో వీర్యకణాల ఉత్పత్తికి తోడ్పడుతుంది. తల్లి పాలివ్వడంలో ముఖ్యమైన ప్రొలాక్టిన్ ఉత్పత్తిని పెంచడానికి ఇది సహాయపడుతుంది. శతావరి పొడిని తేనె, పాలతే కలిపి తీసుకోవచ్చు.

గుగ్గిలం.. గుగ్గుల్ అనేది ముకుల్ మిర్రర్ చెట్టు నుంచి వచ్చే.. జగురు పదార్థం. దీనిలో యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు ఉంటా యి. ఇది కొలెస్ట్రాల్ కరిగిం చడానికి ఎఫెక్టివ్‌గా పనిచేస్తుంది. మీరు ఉదయాన్నే గోరువెచ్చని నీటితో పావు స్పూన్ గుగ్గిలం వేసుకుని తాగితే మేలు జరుగుతుంది.

శిలాజిత్.. షిలాజిత్ అనేది హిమాలయ పర్వతాలలో కనిపించే ఒక జిగట రెసిన్. దీనిలో మినరల్స్, ఫుల్విక్ యాసిడ్ ఉంటుంది. ఇది శక్తి స్థాయిలను పెంచుతుందని, రోగనిరోధక శక్తిని మెరుగుపరుస్తుంది, దీర్ఘాయువును ప్రోత్సహిస్తుందని నమ్ముతారు. శిలాజిత్ నీటిలో వేసుకుని తాగొచ్చు.


బ్రహ్మి.. బ్రహ్మి.. అభిజ్ఞా పనితీరును మెరుగుపరుస్తుంది. మెదడు పనితీరును ప్రోత్సహిస్తుంది, ఒత్తిడిని తగ్గిస్తుంది. తద్వారా దీర్ఘాయువును ప్రసాదిస్తుంది. గోరువెచ్చని నీటిలో బ్రాహ్మి ఆకుల కషాయాలను తయారు చేసి ఉదయం పూట త్రాగాలి. తులసి..



తులసి ఆకుల్ని నోట్లో వేసుకొని నమలటం వల్ల జలుబు, ఫ్లూలు దరిచేరవు. ఇవి శరీరంలో చక్కెర స్థాయిల్ని తగ్గించగలవు. తులసి ఆకులు తరచు తీసుకుంటే.. హైపర్‌టెన్షన్ కంట్రోల్‌లో ఉంటుంది. తులసి ఆకులకు శరీరంలో కొవ్వు పెరగకుండా అడ్డుకునే శక్తి ఉంది. తరచూ ఈ ఆకుల్ని మజ్జిగలో కలిపి తాగుతుంటే.. బరువు తగ్గుతారు.

తిప్పతీగ.. తిప్పతీగను.. గిలోయ్ అనీ అంటారు. అంటే– వృద్ధాప్యాన్ని నిరోధించే అమృతం అని అర్థమట. ఈ మొక్క కాండంలోని ఫైటోకెమికల్స్ ఇన్‌ఫ్లమేషన్‌ను అడ్డుకుంటాయనీ తద్వారా కీళ్లవాపుల్ని నివారిస్తాయనీ అధ్యయనాలు పేర్కొన్నాయి. గోరువెచ్చని పాలల్లో పావు లేదా అరటీస్పూను తిప్పతీగ పొడి వేసుకుని తాగితే కీళ్లనొప్పులు తగ్గుతాయి. ఇందులోని యాంటీ ఆక్సిడెంట్ లక్షణాలు శరీరంలోని మలినాలను తొలగించి మూత్రపిండాలు పాడవకుండా చేస్తాయి.









# మీ గుండె, లివర్ ఆరోగ్యంగా ఉంటాయ్..!

పంపర పనస.. బత్తాయిలకు అన్నయ్యాల్లా ఉంటాయ్. ఈ పండ్లలో పోషకాలు పుష్కలంగా ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. ఇవి డైట్‌లో చేర్చుకుంటే అనేక ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చని నిపుణులు చెబుతున్నారు.

ఈ పండు తింటే.. మీ గుండె, లివర్ ఆరోగ్యంగా ఉంటాయ్..! పంపర పనస.. చూడటానికి బత్తాయి, నారింజకాయల్లా ఉంటుంది. కానీ దీని సైజ్ వాటితో పోలిస్తే పెద్దగా ఉంటుంది. మన తెలుగు రాష్ట్రాల్లో ఈ పండ్లు ఎక్కువగా లభిస్తాయి, అదీ సీతాకాలంలో ఇవి విరివిగా కనిపిస్తాయి. పంపర పనసలో దానిమ్మ గింజల రంగు, తెల్లని తొనలు కూడా ఉంటాయి. దీని ముత్యాలు.. తీయగా, పుల్లగా ఉండి టేస్ట్‌గా ఉంటాయి. ఈ పండులో పోషకాలు పుష్కలంగా ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. ఇందులో విటమిన్6, విటమిన్, విటమిన్, విటమిన్ సి, పొటాషియం, మెగ్నీషియం, ఫైబర్ వంటి పోషకాల పోషకాలు మెండుగా ఉంటాయి. వ్యవస్థాపకురాలు ఎండోలిస్టిక్ న్యూట్రిషనిస్ట్ ప్రియాంషీ భట్నాగర్ పంపర పనస ఆరోగ్య ప్రయోజనాల గురించి మనకు వివరించారు.

విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది.. పంపర పనసలో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఒక పండు పంపర పనసలో రోజవారీ మనకు అవసరమైన విటమిన్ సి ఉంటుంది. గాయాలు త్వరగా మానడానికి, రోగనిరోధక శక్తి పెరగడానికి, విరిగిన ఎముకలు త్వరగా అతుక్కోవడానికి విటమిన్ సి ఉపయోగపడుతుంది. కణాంతరాల్లో కొల్లాజెన్ ఏర్పడటానికి దోహదపడుతుంది. దంతాలలో డెంటిన్ అనే పదార్థం ఏర్పడటానికి సహాయపడుతుంది. విటమిన్ సి మానసిక స్థితినీ మెరుగు పరుస్తుంది. హుషారు, ఉత్సాహాన్ని కలిగిస్తుంది. విటమిన్ సి మెదడులో నాడీసమాచార వాహికల ఉత్పత్తికి తోడ్పడుతుంది.?%ంఎజూశ్రీష్ట్రవఎతీశీఱంఱంఎ ంఎజూ–ౕశీఎం%: పెద్దవారికి థైరాయిడ్ ఉంటే.. ఈ లక్షణాలు కనిపిస్తాయ్..!

గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుంది.. పంపర పనసలో పొటాషియం సమృద్ధిగా ఉంటుంది. పొటాషియం రక్తపోటును కంట్రోల్ ఉంచడానికి సహాయపడుతుంది. ఇది గుండె పనితీరును మెరుగుపరుస్తుంది, గుండె సమస్యల ముప్పును తగ్గిస్తుంది. పొటాషియం చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను కూడా తగ్గిస్తుంది. తద్వారా గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది.





బరువు తగ్గుతారు.. పంపర పనసలో కేలరీలు తక్కువగా ఉంటాయి, ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది బరువు తగ్గడానికి సహాయపడుతుంది. ఫైబర్ మిమ్మల్ని ఎక్కువసేపు నిండుగా ఉంచుతుంది. తద్వారా చిరుతిండ్లు ఎక్కువగా తినకుండా నియంత్రిస్తుంది. పంపర పనస బ్లడ్ షుగర్ లెవల్స్‌ను కూడా కంట్రోల్‌లో ఉంచుతుంది.

జీర్ణక్రియకు మేలు చేస్తుంది.. పంపర పనసలో.. ఫైబర్ కంటెంట్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. మలబద్ధకం సమస్యను నివారిస్తుంది. ఫైబర్ పేగు కదలికలను ప్రోత్సహిస్తుంది, ఆరోగ్యకరమైన జీర్ణవ్యవస్థను ప్రోత్సహిస్తుంది.





లివర్ ఆరోగ్యానికి మంచిది.. పంపర పనస పండులో.. విటమిన్‌సి, నరింగెనిన్, నారింగిన్, లైకోపీన్ వంటి శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఈ పండులో ఉండే యాంటీఆక్సిడెంట్లు... లివర్ పనితీరును మెరుగుపరుస్తాయి. ఇవి లివర్‌ని డీటాక్స్ చేయడానికి, శరీరం నుంచి వ్యర్థాలు, టాక్సిన్స్‌ను తొలగిస్తుంది. పంపర పనసలో సమృద్ధిగా ఉండే.. విటమిన్ సి గాయాలు మానడానికి తోడ్పడుతుంది. విటమిన్ సి కొల్లాజెన్ ఉత్పత్తికి సహాయపడుతుంది. అదనంగా, ఈ పండులో ఉండే యాంటీఆక్సిడెంట్లు ఇన్ఫెక్షన్లను నివారించడానికి తోడ్పడతాయి.



# ఫ్రీ బస్ ఎఫెక్ట్‌తో బస్సులు, బస్టాండ్లలో రద్దీ..

అనంతపురం: ఉమ్మడి అనంతపురం జిల్లాలో మహిళా దొంగలు రెచ్చిపోతున్నారు. రద్దీగా ఉన్న బస్టాండ్లు, బ్యాంకుల వద్ద చోరీలకు పాల్పడుతున్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఈ తరహా చోరీలు పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో అనంతపురం పోలీసులు వీటిపై ప్రత్యేక దృష్టి పెట్టారు. తమిళనాడు సరిహద్దుల నుంచి వచ్చిన మహిళలు ఈ చోరీలకు పాల్పడుతున్నట్లు గుర్తించారు.

అబ్బబ్బా.. ఏం తెలివయ్యా సామీ.. టెక్నాలజీ రోజురోజుకూ అప్ డేట్ అవుతున్న తీరుగానే దొంగలు కూడా ఎప్పటికప్పుడు అప్‌డేట్ అవుతున్నారు. మొన్నటి వరకూ సందు చివర అదును చూసి.. ఒంటరిగా ఉన్న మహిళలను టార్గెట్ చేసిన దొంగలు.. ఇప్పుడు నడివీధుల్లోనే రెచ్చిపోతున్నారు. ఊరి చివర శివారు ప్రాంతాలు, నిర్మానుష్య ప్రాంతాలను టార్గెట్ చేసిన దొంగలు ఇప్పుడు ఏకంగా బస్టాండ్లు, రైల్వేస్టేషన్లలోనే బరి తెగిస్తున్నారు. దొంగలకు ప్రభుత్వ పథకాలు కూడా సహకరిస్తూ ఉండటం విశేషం. ఏపీ ప్రభుత్వం మహిళా సాధికారత కోసం మహిళలకు ఉచిత బస్సు పథకం – స్త్రీ శక్తి పథకం అమలు ప్రారంభించిన సంగతి తెలిసిందే. ఆగస్ట్ 15వ తేదీ సాయంత్రం నుంచి మహిళలకు ఉచిత బస్సు పథకం అమల్లోకి వచ్చింది.

స్త్రీ శక్తి పథకంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఐదు రకాల బస్సుల్లలో ఎక్కడి నుంచి ఎక్కడికైనా ఉచితంగా ప్రయాణించే వీలు కల్పించింది. ఆధార్ కార్డు వంటి గుర్తింపు కార్డులు చూపించి మహిళలు ఉచితంగా ప్రయాణించవచ్చు. ఉచిత బస్సు పథకం అమలుతో ఆర్టీసీ బస్సుల్లో మహిళా ప్రయాణికుల రద్దీ పెరిగింది. గతంలో బస్సులలో మహిళా ప్రయాణికుల వాటా 40 శాతం వరకూ ఉండగా.. ఇప్పుడది 60 శాతం దాటడం విశేషం. దీంతో బస్టాపులు, బస్టాండ్లలో మహిళల రద్దీ పెరిగింది. ఈ అవకాశాన్నే కొన్నిచోట్ల దొంగలు అదనుగా చేసుకుంటున్నారు. అది కూడా మహిళా దొంగలు కావటం గమనార్హం. రద్దీగా ఉన్న బస్టాపులు, బస్టాండ్లలో మహిళలే టార్గెట్‌గా చోరీలకు పాల్పడుతున్నారు. ఈ తరహా చోరీలు ఇప్పుడు ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఎక్కువయ్యాయి.

# ఇకపై ఐదు ఎక్స్‌ప్రెస్ రైళ్లు




ఏపీ: ప్రజలకు రైల్వేశాఖ మరో శుభవార్త చెప్పింది.. పలు ఎక్స్‌ప్రెస్ రైళ్లకు కొత్తగా హాల్ట్ ఇచ్చారు. అనంతపురం జిల్లా గుత్తి, తాడిపత్రి రైల్వే స్టేషన్లలో కొన్ని రైళ్లు ఆగుతాయని అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ తెలిపారు. ఈ రైళ్లకు హాల్ట్ ఇవ్వడంతో ప్రయాణికులకు చాలా సౌకర్యంగా ఉంటుందన్నారు. గుత్తి జంక్షన్‌లో నాగర్‌కోయిల్ ఎక్స్‌ప్రెస్ (రైలు నంబరు–16351) రాత్రి 10.54 నుంచి 10.55 గంటల వరకు ఆగుతుంది. ముంబై సీఎస్ఎంటీ–నాగర్‌కోయిల్ ఎక్స్‌ప్రెస్ (రైలు నంబరు–16352) అర్ధరాత్రి 2.14 నుంచి 2.15 గంటల వరకు ఆగుతుంది.

తాడిపత్రి జంక్షన్‌లో ముంబై సీఎస్ఎంటీ–నాగర్‌కోయిల్ ఎక్స్‌ప్రెస్ (రైలు నంబరు–16352) అర్ధరాత్రి 1.29 నుంచి 1.30 గంటలకు ఆగుతుంది. తిరుపతి–ఔరంగాబాద్ వీక్లీ ఎక్స్‌ప్రెస్ (రైలు నంబరు–17622) అర్ధరాత్రి 2.09 నుంచి 2.10 గంటల వరకు ఆగుతుంది. ఎంజీఆర్ చెన్నై సెంట్రల్–అహ్మదాబాద్ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ (రైలు నంబరు–20953) తెల్లవారుజామున 4.39 నుంచి 4.40 గంటల వరకు ఆగుతుంది. అనంతపురం లోక్‌సభ పరిధిలో రైల్వేకు సంబంధించి మరికొన్ని విజ్ఞప్తులు రైల్వే బోర్డు పరిశీలనలో ఉన్నట్లు ఎంపీ అంబికా లక్ష్మీ నారాయణ తెలిపారు. త్వరలో అవి కూడా పరిష్కారం అవుతాయన్నారు. అనంతపురం, రాయలచెరువు, ఇతర రైల్వేస్టేషన్లలో పలు రైళ్లు ఆపేందుకు ప్రతిపాదనలు ఉన్నాయని.. వాటికి కూడా రైల్వేశాఖ ఆమోదం తెలిపిందన్నారు. 'గుత్తి, తాడిపత్రి ప్రాంత ప్రజల విజ్ఞప్తుల మేరకు అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ ప్రత్యేకంగా కృషి చేయగా.. రైల్వే బోర్డు స్పందించి పలు ముఖ్యమైన రైళ్లకు హాల్ట్ కల్పిస్తూ ఆమోదం తెలిపింది. రాబోయే రోజుల్లో రైళ్లు గుత్తి, తాడిపత్రి స్టేషన్లలో ఆగనుండటం ద్వారా ప్రయాణికులకు సౌకర్యం కలగనుంది' అంటూ ఎంపీ లక్ష్మీనారాయణ కార్యాలయం రైళ్లకు సంబంధించిన వివరాలను వెల్లడించింది.

# బస్సుల్లో, బ్యాంకుల్లో జాగ్రత్త.. వీళ్లు మామూలోళ్లుకాదు

ఏపీ: గత కొంతకాలంగా ఏపీ రాష్ట్రవ్యాప్తంగా దొంగలు రెచ్చిపోతున్నారు. అయితే, దొంగలను సీసీకెమెరాలు ఇట్టే పట్టించేస్తున్నాయి. బ్యాంకులు, బస్టాండ్లు, కిరణా షాపులు చోరీలకు అడ్డాలుగా మారుతున్నాయి. ఉమ్మడి అనంతపురం జిల్లాలో బస్టాండ్లలో, షాపులు, బ్యాంకుల దగ్గర చోరీలు జరుగుతున్నాయి. ఈ చోరీ సీన్ మొత్తం సీసీ కెమెరాలో రికార్డ్ అయ్యాయి. ముఖ్యంగా బస్సుల్లో రద్దీ ఉన్నప్పుడు జాగ్రత్తగా ఉండాలని సూచిస్తున్నారు పోలీసులు. నగదు, బంగారు ఆభరణాలు తీసుకొని వెళ్లేటప్పుడు మరింత అప్రమత్తంగా ఉండాలని.. బ్యాంకుల్లో నగదు డ్రా చేసుకున్నాక నేరుగా ఇళ్లకు వెళ్లడం మంచిది అంటున్నారు.

# టాప్ టెన్ బిలియనీర్ మంత్రులలో నలుగురు వాళ్లే..



ఏపీ: దేశంలోని రాజకీయ నేతల ఆస్తులు, అప్పులు, క్రిమినల్ కేసులు వంటి వివరాలను అందించే అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ రిఫార్మ్స్ తాజాగా మరో నివేదికను వెల్లడించింది. నేషనల్ ఎలక్షన్ వాచ్ తో కలిసి ఏడీఆర్ ఈ రిపోర్టు వెల్లడించింది. ఏడీఆర్ – న్యూ నివేదిక ప్రకారం.. దేశంలోనే అత్యధిక మంది బిలియనీర్ మంత్రులను (రూ.100 కోట్లకు పైగా) కలిగిన రాష్ట్రంగా కర్ణాటక ఉంది. ఆ తర్వాతి స్థానంలో ( రెండో స్థానం) ఆంధ్రప్రదేశ్ కొనసాగుతూ ఉండటం విశేషం. అలాగే దేశంలో ఎక్కువమంది బిలియనీర్ మంత్రులు ఉన్న పార్టీల జాబితాలో తెలుగుదేశం రెండో స్థానంలో నిలిచింది.

ఆంధ్రప్రదేశ్ శాసనసభ విషయానికి వస్తే.. రాష్ట్రంలోని 25 మంత్రులలో ఆరుగురు బిలియనీర్లేనని నివేదిక వెల్లడించింది. ఏపీ మంత్రివర్గంలో సీఎం చంద్రబాబుతో కలిపి టీడీపీకి 21 మంది మంత్రులు ఉన్నారు. జనసేనకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌తో పాటుగా ముగ్గురు మంత్రులు ఉండగా.. భారతీయ జనతా పార్టీకి సత్యకుమార్ యాదవ్ ఒక్కరే మంత్రివర్గంలో కొనసాగుతున్నారు. అయితే టీడీపీకి ఉన్న 21 మంది మంత్రులలో ఐదుగురికి రూ.100 కోట్లకుపైగా ఆస్తులు ఉన్నట్లు ఏడీఆర్ నివేదిక వెల్లడించింది. జనసేన మంత్రులలో ఒకరు బిలియనీర్ అని వెల్లడించింది.

ఏడీఆర్ రిపోర్టు ప్రకారం దేశంలోనే అత్యధిక మొత్తంలో ఆస్తులు ఉన్న మంత్రిగా.. ఏపీకి చెందిన కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ఉన్నారు. అత్యధిక మొత్తంలో అప్పులు కూడా ఆయనకే ఉండటం విశేషం. అలాగే దేశంలోని టాప్ టెన్ బిలియనీర్ మంత్రుల జాబితాలో నలుగురు ఏపీకి చెందిన వారు కావటం విశేషం. పెమ్మసాని చంద్రశేఖర్‌తో పాటుగా.. సీఎం నారా చంద్రబాబు నాయుడు, మంత్రులు నారా లోకేష్, పొంగూరు నారాయణ ఈ జాబితాలో ఉన్నారు. కేంద్ర మంత్రివర్గంలోని ఇద్దరితో కలిపి టీడీపీ మంత్రులలోని 96 శాతం మందిపై క్రిమినల్ కేసులు ఉన్నట్లు ఏడీఆర్ నివేదిక తేల్చింది. ఇది దేశంలోనే అత్యధికమని పేర్కొంది. టీడీపీకి చెందిన మంత్రులలో టీజీ భరత్ మినహా మిగతా అందరిపై క్రిమినల్ కేసులు నమోదైనట్లు నివేదిక వెల్లడించింది. ఎన్నికల సమయంలో అభ్యర్థులు సమర్పించిన అఫిడవిట్ల ఆధారంగా అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ రిఫార్మ్స్ ఈ నివేదిక వెల్లడించింది.

27 రాష్ట్రాల్లోని మంత్రులు , మూడు కేంద్ర పాలిత ప్రాంతాలు, కేంద్ర మంత్రులు మొత్తం 643 మంది సమర్పి ంచిన అఫిడవిట్లను పరిశీలించిన అనంతరం ఈ నివేదిక వెల్లడిం చారు. ఎన్నికల సమయంలో తమపై నమోదైన కేసుల వివరాలతో పాటుగా ఆస్తులు, అప్పులు, చదువుకు సంబంధించిన వివరాలను అభ్యర్థులు అఫిడవిట్లో పొందుపరచాల్సి ఉంటుంది. ఈ అఫిడవిట్లను పరిశీలించిన అనంతరం ఏడీఆర్ ఈ నివేదికను వెల్లడించింది.

టీడీపీకి చెందిన రాష్ట్ర మంత్రులు 21 మందితో పాటుగా కేంద్ర మంత్రులు కింజరాపు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్‌లను కూడా కలుపుకుంటే మొత్తం 23 మంది అవుతారు. 23 మందిలో 22 మందిపై క్రిమినల్ కేసులు నమోదైనట్లు ఏడీఆర్ నివేదిక తెలిపింది. 13 మందిపై సీరియస్ అభియోగాలు ఉన్నట్లు తెలిపింది. ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గంలోని బీజేపీ మంత్రిపై ఎలాంటి కేసులు లేవని వెల్లడించింది. రాష్ట్ర మంత్రివర్గంలో టీడీపీకి చెందిన ఒక మంత్రి, బీజేపీకి చెందిన ఒక మంత్రి, జనసేనకు చెందిన ఒక మంత్రిపై ఎలాంటి కేసులు లేవని ఏడీఆర్ నివేదిక వెల్లడించింది.

# భయానికి కేరాఫ్ అడ్రస్‌గా మారిన తురకపాలెం..



ఏపీ: భయం.. రోగానికంటే ప్రమాదకరమైంది.. రోగం క్రమక్రమంగా చంపితే.. భయం అప్పటికప్పుడు చంపేస్తుంది.. అదేదో సినిమాలో డైలాగ్. సినిమాల్లో డైలాగ్ చెప్పడం ఈజీనే కానీ.. జీవితంలో మాత్రం చాలా కష్టం. చుట్టూ ఉన్న వాళ్లు, తెలిసిన మనుషులు, అప్పటిదాకా మనతో పాటు తిరిగిన వారు అనుకోని విధంగా మనల్ని వదిలి వెళ్తుంటే.. అందుకు కారణాలు కూడా స్పష్టంగా తెలియకుంటే.. ఏం జరుగుతుందోననే ఆందోళన చుట్టుముడుతుంటే.. తిన్నా తిన్నట్లు ఉండదు.. పడుకున్నా నిద్ర ఉండదు.. బతుకు, చావుల మధ్య ఊగిసలాడుతున్న ఆ స్థితే.. భయం.. ఆ భయాన్ని ఆ ఊరి జనం గత కొన్నిరోజులుగా అనుభవిస్తున్నారు. గత కొన్ని రోజులుగా తమ కళ్ల ముందు జరుగుతున్న ఘటనలు వారిని మరింత భయపెడుతున్నాయి. వాస్తవమేదో, వదంతులేవో దేవుడెరుగు.. మమ్మల్ని బతుకించు దేవుడా అంటూ ఆ ఊరి జనం మొరపెట్టుకుంటున్నారు.. ఆ ఊరే తురకపాలెం.... మూడు నెలల వ్యవధిలో ఆ ఊరిలోని 23 మంది వరకూ చనిపోవటం ఊరిజనాన్ని నిలువెల్లా వణికిస్తోంది. ఆ భయం ఎంత వరకూ వెళ్లిందంటే చివరకు ఊరవతల రాయిని కూడా అనుమానించేలా పరిస్థితి వచ్చింది. తురకపాలెంలో సంభవిస్తున్న వరుస మరణాల వెనుక మెలియాయిడోసిస్ లక్షణాలు కనిపిస్తున్నాయనే వార్తలు వచ్చాయి. అయితే అధికారులు వీటిని ధ్రువీకరించడం లేదు. మెలియాయిడోసిస్ ఇన్ఫెక్షన్ ఆనవాళ్లు కనిపించడం లేదని.. మరికొన్ని పరీక్షల ఫలితాలు వస్తేనే క్లారిటీ వస్తుందంటున్నారు. మరోవైపు ఇప్పటి వరకూ చనిపోయినవారిలో 9 మందికి మాత్రమే మద్యం తాగే అలవాటు ఉంది. భయం ఈ రేంజులో ఉండటంతో ఈ మరణాలకు పొలిమేర రాయి కారణమనే వదంతులు వచ్చాయి.. గ్రామస్థుల భయాన్ని తొలగించేందుకు అధికారులు కూడా ఆ రాయిని సరిచేశారంటే.. తురకపాలెం ప్రజల భయం ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. ఊరి జనం చెప్తున్న వివరాల ప్రకారం తురకపాలెంలోని ఓ కాలనీలో సుమారుగా మూడు నెలల కిందట పదిమంది మరణించారు. దీంతో వారి కుటుంబ సభ్యులు పూజలు నిర్వహించారు. పూజల తర్వాత నాలుగువైపులా పొలిమేరల్లో రాయిని ప్రతిష్ఠించారు. అయితే ఇందులో ఓ రాయిని సరిగా నిర్మించలేదని.. అందులో అక్షరం తప్పుగా రాశారని గ్రామస్థులు చెప్తున్నారు. ఇదే మరణాలకు కారణమని పుకార్లు బయల్దేరాయి. ఈ పొలిమేర రాయిని సాధారణ స్థితిలో ఏర్పాటుచేస్తే పరిస్థితి సాధారణంగా మారుతుందని కొంతమంది నమ్ముతున్నారు. దీంతో అధికారులు కూడా వారిలో ధైర్యం నింపేందుకు ఈ పొలిమేర రాయిని గురువారం సరిచేయించారు. దీంతో తురకపాలెంలోని ఓ వర్గం ఊపిరి పీల్చుకుంది.

గుంటూరు జిల్లా తురకపాలెంలో మంత్రి సత్యకుమార్ యాదవ్ పర్యటించారు. ప్రజలతో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితులను తెలుసుకున్నారు. బాధితులకు తక్షణ వైద్య సహాయం అందించాలని, వారి ఆరోగ్యంపై నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని అధికారులను ఆదేశించారు. గ్రామంలోని ప్రతి వ్యక్తికి తక్షణ ఆరోగ్య పరీక్షలు (కిడ్నీ, షుగర్, బీపీ టెస్టులు మొదలైనవి) నిర్వహించాలని సూచించారు. ఇప్పటికే ప్రారంభమైన వైద్య చర్యల ప్రగతిపై ఎప్పటికప్పుడు అప్‌డేట్ ఇవ్వాలని ఆదేశించారు.

# విశాఖపట్నానికి బుల్లెట్ రైలు రాకుండా అడ్డుకున్నారా..



ఏపీ: మీదుగా బుల్లెట్ రైలు ప్రతిపాదనలు వచ్చిన సంగతి తెలిసిందే. హైదరాబాద్ నుంచి చెన్నైకు బుల్లెట్ రైలు రాబోతోందని కొద్దిరోజులుగా ప్రచారం జరుగుతోంది.. అయితే ఇటీవల ఏపీ మీదుగా వచ్చే ఈ బుల్లెట్ రైలు రూట్ అమరావతి మీదుగా ఉండేలా ప్లాన్ చేస్తున్నట్లు వార్తలొచ్చాయి. ఈ క్రమంలో సోషల్ మీడియా వేదికగా ఓ ప్రచారం జరుగుతోంది. వాస్తవానికి బుల్లెట్ రైలు విశాఖమీదుగా ప్లాన్ చేశారని.. కానీ ముఖ్యమంత్రి చంద్రబాబు మాత్రం సౌత్ కారిడార్ ప్లాన్ నుంచి విశాఖపట్నంను తొలగించి .. అమరావతి మీదుగా వెళ్లేలా చూడాలని కేంద్రానికి రిక్వెస్ట్ చేసినట్లుగా కొందరు ప్రచారం చేస్తున్నారు.

బుల్లెట్ రైలు విషయంలో సోషల్ మీడియా వేదికగా జరుగుతున్న ఈ ప్రచారంపై ఆంధ్రప్రదేశ్ ఫ్యాక్ట్ చెక్ టీమ్ స్పందించింది. 'బుల్లెట్ ట్రైన్ సౌత్ కారిడార్ ప్లాన్ నుంచి విశాఖను తీసేసి అమరావతిని పెట్టారని సోషల్ మీడియాలో ఒక వర్గం వారు ఉద్దేశపూర్వకంగా చేస్తున్న ప్రచారం పూర్తిగా అవాస్తవం. ఈ తప్పుడు వార్తను ప్రచారం చేయడానికి అమరావతి మునిగిపోయినట్లు ఒక ఫేక్ ఫొటోను కూడా వాడారు. దురుద్దేశ్యంతో ఇలా తప్పుడు ప్రచారాలు చేయడం సబబు కాదు. వాస్తవానికి కేంద్ర సహకారంతో దక్షిణాది రాష్ట్రాలు కలుపుతూ ఒక ప్రతిపాదన సిద్ధమవుతున్నది. ఇందులో ఆయా రాష్ట్ర రాజధానుల కలిపే ప్రతిపాదన మాత్రమే ఉన్నది. హైదరాబాద్, అమరావతి, బెంగళూరు, చెన్నై ఈ కారిడార్ లో ఉంటాయి. అంతే తప్ప విశాఖను తీసేయడం అనే ప్రశ్నే ఉత్పన్నం కాదు. దురుద్దేశ్యంతో ప్రాంతీయ విభేదాలు సృష్టించాలనే తలంపుతో ఇలాంటి తప్పుడు పోస్టులు పెట్టడంపై చట్టపరంగా చర్యలు తీసుకోబడతాయి' అంటూ హెచ్చరించారు.

కేంద్రం దక్షిణాదిలో ఉన్న ఆయా రాష్ట్రాల రాజధానుల్ని కలుపుతూ బుల్లెట్ రైలు ప్రతిపాదనల్ని తీసుకొచ్చిందని.. ఈ క్రమంలోనే అమరావతి మీదుగా ప్లాన్ చేసినట్లు క్లారిటీ ఇచ్చారు. కేంద్రం తీసుకున్న నిర్ణయం విషయంలో విశాఖపట్నాన్ని తొలగించే అంశమే ఉత్పన్నం కాదని ఫ్యాక్ట్ చెక్ టీమ్ క్లారిటీ ఇచ్చింది. ఈ ప్రచారాన్ని నమ్మొద్దని.. తప్పుడు ప్రచారం చేసేవారిపై చర్యలు తప్పవన్నారు.

# గండికోటలో రాత్రిపూట సిగ్గు లేకుండా ఇదేం పని..



కడప: ఏపీలోని కడప జిల్లా గండికోటకు చారిత్రక ప్రదేశంగా ప్రాముఖ్యత ఉంది. ప్రతిరోజూ ఇక్కడికి పర్యాటకులు తరలివస్తుంటారు. ఇటీవల గండికోట ప్రాంతంలో జరిగిన ఓ హత్య కలకలం రేపింది.. ఇంటర్ విద్యార్థిని హత్యకేసు ఇప్పటికీ మిస్టరీగానే ఉంది. ఈ క్రమంలో తాజాగా జరిగిన ఓ ఘటన కలకలం రేపింది. గండికోటలో ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకే సందర్శకులకు అనుమతి ఉంది. సినిమా షూటింగ్‌లు, ఫొటోషూట్‌లకు పురావస్తు శాఖ అధికారుల అనుమతి తప్పనిసరి. కానీ కొందరు మాత్రం నిబంధనలు ఉల్లంఘించారు.

గండికోట పర్యాటక ప్రాంతానికి తెలంగాణ నుంచి వచ్చిన కొందరు వ్యక్తులు షార్ట్‌ఫిల్మ్ షూట్ చేశారు. నిబంధనల ప్రకారం సాయంత్రం 6 తర్వాత అక్కడ ఉండకూడదు.. కానీ రాత్రి వేళల్లోకూడా షూటింగ్ కొనసాగింది. గండికోటలో రాత్రి 9 గంటల సమయంలో అనుమతులు ఉన్నాయంటూ షూటింగ్ చేసినట్లు తెలుస్తోంది. అయితే వారు గండికోటలో షార్ట్‌ఫిల్మ్ షూటింగ్ కోసం ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 వరకు అనుమతి తీసుకున్నారని జిల్లా పురావస్తు శాఖ అధికారి దాకారెడ్డి చెబుతున్నారు. రాత్రిళ్లు ఎవరికీ అనుమతులు ఇవ్వలేదన్నారు. కానీ వీరు మాత్రం నిబంధనలు ఉల్లంఘించి రాత్రిపూట కూడా షూటింగ్ చేశారనే విమర్శలు వస్తున్నాయి. జులై 14న ఓ ఇంటర్ విద్యార్థిని హత్యకు గురైన ప్రాంతంలోనే ఇలా షూటింగ్ చేయడం ఏంటనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి.

గండికోటలో సినిమా షూటింగ్‌లు, ఫొటోషూట్‌ల కోసం చాలామంది వస్తుంటారు. అందుకే ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు అనుమతిస్తున్నారు. కానీ కొందరు మాత్రం రూల్స్‌ని పాటించడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. కొంతమంది రాత్రి వేళల్లో అనుమతులు లేకుండా షూటింగ్‌లు చేస్తున్నారని చెబుతున్నారు. ఇటీవల హత్య జరిగిన ప్రాంతంలో ఇలా అనుమతులు లేకుండా ఇష్టం వచ్చినట్లుగా తిరగడం సరికాదంటున్నారు. ఇంటర్ విద్యార్థిని హత్య తర్వాత పోలీసులు అలర్ట్ అయ్యారు.. గండికోటకు సమీపంలో చెక్‌పోస్ట్ ఏర్పాటు చేశారు. అక్కడికి వచ్చే పర్యాటకుల వివరాలు నమోదు చేసుకుంటున్నారు. ఇటీవల యూపీకి చెందిన ఓ యువతి రీల్స్ షూట్ చేసుకోవడానికి గండికోటకు వచ్చింది. పోలీసులు ఆమె వివరాలు సేకరించి.. ముందస్తు జాగ్రత్తగా భద్రత కూడా కల్పించారు. ఆమె రీల్స్ షూట్ చేసుకునే వరకు నిఘా ఉంచారు.. ఆ తర్వాత అక్కడి నుంచి పంపించారు. ఈ ఏడాది జులైలో ఇంటర్ చదువుతున్న విద్యార్థిని దారుణ హత్యకు గురైంది.. ఈ కేసులో పలువురు అనుమానితుల్ని ప్రశ్నిస్తున్నారు. ఈ హత్యకు పాల్పడింది ఎవరో తేల్చే పనిలో ఉన్నారు. ఈ ఘటన తర్వాత పోలీసులు గండికోట దగ్గర నిఘాను పెంచారు.

# అసెంబ్లీ సమావేశాలకు మహూర్తం ఫిక్స్..



ఏపీ: అసెంబ్లీ వర్షాకాల సమావేశాలకు ముహూర్తం ఖరారైంది. సెప్టెంబర్ 18వ తేదీ నుంచి ఏపీ అసెంబ్లీ సమావేశాలు జరగనున్నాయి. ఈ మేరకు ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్ గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేశారు. సెప్టెంబర్ 18వ తేదీ ఉదయం 9 గంటలకు ఏపీ అసెంబ్లీ సమావేశాలు, అదే రోజు ఉదయం 10 గంటలకు శాసనమండలి సమావేశాలు ప్రారంభమవుతాయి. మొదటి రోజు సమావేశం తర్వాత.. రెండు సభల బీఏసీ సమావేశాలు జరుగుతాయి. ఈ బీఏసీ సమావేశంలో అసెంబ్లీ సమావేశాలను ఎన్ని రోజులు నిర్వహించాలి.. ఎజెండా వంటి అంశాలపై నిర్ణయం తీసుకుంటారు.

మరోవైపు ఏపీ అసెంబ్లీ సమావేశాలకు ఈ సారైనా వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, వైసీపీ ఎమ్మెల్యేలు హాజరవుతారా లేదా అనే అంశంపై ఆసక్తి నెలకొంది. వైసీపీకి ప్రతిపక్ష హోదా ఇస్తేనే సభకు వస్తామని వైసీపీ నేతలు చెప్తుండగా.. ప్రతిపక్ష హోదా అనేది ప్రజలు ఇవ్వాలని ప్రభుత్వం చెప్తోంది. రూల్స్ ప్రకారం వైసీపీకి ప్రతిపక్ష హోదా రాదని ఏపీ ప్రభుత్వం వాదన. ఈ నేపథ్యంలో ఈసారి సమావేశాలకు కూడా వైఎస్ జగన్, వైసీపీ ఎమ్మెల్యేలు హాజరయ్యే అవకాశాలు కనిపించడం లేదు. మరోవైపు వరుసగా 60 అసెంబ్లీ పని దినాల పాటు శాసనసభకు హజరు కాకపోతే, అనర్హత వేటు పడుతుందని ఏపీ డిప్యూటి స్పీకర్ రఘురామకృష్ణంరాజు ఇప్పటికే స్పష్టం చేశారు.

# ఆ ప్రభుత్వ ఉద్యోగులకు పవన్ కళ్యాణ్ మరో శుభవార్త..




ఏపీ: పంచాయతీరాజ్ శాఖలో ప్రమోషన్లు కల్పించారు. ఒకేసారి 211 మంది అధికారులకు పదోన్నతులు లభించాయి.. ఈ మేరకు వేర్వేరుగా ఉత్తర్వులు జారీ చేశారు. 53 మంది ఎంపీడీవోలకు డీఎల్‌డీవోలుగా ప్రమోషన్ వచ్చింది. మరో 158 మంది డిప్యూటీ ఎంపీడీవోలుగా, జిల్లా పరిషత్, డివిజనల్ పంచాయతీ కార్యాలయాల్లో పరిపాలనా అధికారులుగా పదోన్నతులు పొందారు. ఎన్నికల తర్వాత ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం ఉద్యోగుల్లో ఆనందం నింపింది. ప్రమోషన్ల విషయాన్ని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ కృష్ణతేజ తెలిపారు.

ఏపీ ప్రభుత్వం 156 మంది డిప్యూటీ ఎంపీడీవోలు, పరిపాలన అధికారులకు ఎంపీడీవోలుగా పదోన్నతులు కల్పించింది. పంచాయతీరాజ్ శాఖలో పదేళ్లలో ఇంత భారీ సంఖ్యలో పదోన్నతులు ఇవ్వడం ఇదే మొదటిసారి. రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ వీఆర్ కృష్ణతేజ ఈ ఉత్తర్వులు జారీ చేశారు. 94 మంది డిప్యూటీ ఎంపీడీవోలు, మండల పరిషత్, జిల్లా పరిషత్తు, జిల్లా పంచాయతీ అధికారి, డివిజనల్ పంచాయతీ అధికారి కార్యాలయాల్లోని 62 మంది పరిపాలన అధికారులు ఎంపీడీవోలుగా పదోన్నతులు పొందారు. గతంలో చాలా మంది ఎంపీడీవోలకు డివిజనల్ డెవలప్‌మెంట్ అధికారులుగా (డీఎల్‌డీవో) పదోన్నతులు కల్పించారు. ఆ ఖాళీలను డిప్యూటీ ఎంపీడీవోలకు, పరిపాలన అధికారులకు పదోన్నతుల ద్వారా భర్తీ చేశారు. పదేళ్ల తర్వాత ఒకేసారి ఇంత మందికి పదోన్నతులు కల్పించడం విశేషం.

ఏపీ పంచాయతీరాజ్ గెజిటెడ్ అధికారుల సంఘం నేతలు, ప్రమోషన్లు పొందిన ఉద్యోగులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రమోషన్లు కల్పించడంలో కీలకంగా వ్యవహరించిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ , పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శికి కూడా ధన్యవాదాలు తెలిపారు. డిప్యూటీ సీఎం ఓఎస్డీ వెంకట కృష్ణను కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

53 మంది ఎంపీడీవోలకు డీఎల్‌డీవోలుగా పదోన్నతులు కల్పించినందుకు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వ ఆశయాలకు, ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఇతర ఉన్నతాధికారులకు వారు కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రజలకు మేలు చేసేందుకు తమ వంతు కృషి చేస్తామన్నారు.



# ఫ్యాన్స్‌కి కిక్కిచ్చే న్యూస్!

సూపర్ స్టార్ రజనీకాంత్ కెరీర్‌లోనే కాదు, దక్షిణాది సినిమా చరిత్రలో నిలిచిపోయిన అద్భుత మైలురాళ్లలో 'పడయప్ప' (తెలుగులో ' నరసింహ ') సినిమా ఒకటి. 1999లో విడుదలైన ఈ చిత్రం సంచలన విజయాన్ని నమోదు చేసి, రజనీకాంత్ మాస్ ఇమేజ్‌ను మరో స్థాయికి తీసుకెళ్లింది. ఇప్పుడు ఈ క్లాసిక్ మూవీ విడుదలై 25 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా, అలాగే రజనీకాంత్ పుట్టినరోజు కానుకగా డిసెంబర్ 12న 'నరసింహ'ను ప్రపంచవ్యాప్తంగా మళ్లీ థియేటర్లలో రీ-రిలీజ్ చేయడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈసారి 4K డిజిటల్ ప్రింట్, డాల్బీ అట్మాస్ సౌండ్‌తో సినిమాను విడుదల చేయనుండటం విశేషం. దీంతో విజువల్, సౌండ్ అనుభూతి పూర్తిగా కొత్త లెవల్‌లో ఉండనుందని అభిమానులు భావిస్తున్నారు.కొత్త సినిమా విడుదలకు ఏమాత్రం తీసిపోకుండా, 'నరసింహ' రీ-రిలీజ్‌ను భారీ స్థాయిలో ప్లాన్ చేస్తున్నట్లు సినీ వర్గాలు చెబుతున్నాయి. ప్రస్తుతం ఈ చిత్రం ఏ డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లోనూ అందుబాటులో లేకపోవటంతో పెద్ద తెరపై మళ్లీ ఈ క్లాసిక్‌ను చూడాలని అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. రజనీ స్టైల్ డైలాగ్స్, మాస్ ఎంట్రీలు, భావోద్వేగ సన్నివేశాలు, పవర్‌ఫుల్ క్లైమాక్స్ అన్నీ కలసి మరోసారి థియేటర్లలో పండగ వాతావరణాన్ని సృష్టించనున్నాయి.

ఈ రీ-రిలీజ్ సందర్భంగా రజనీకాంత్ ఇచ్చిన వీడియో ఇంటర్వ్యూ ఇప్పుడు తమిళ సినీ పరిశ్రమలో హాట్ టాపిక్‌గా మారింది. ఆ ఇంటర్వ్యూలో ఆయన అనూహ్యంగా 'పడయప్ప 2' (నరసింహ 2) గురించి ప్రస్తావించడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది. ఈ సినిమాకు సీక్వెల్ తీసే అవకాశం ఉందని, అయితే అది తనకంటే ఎక్కువగా రమ్యకృష్ణ పోషించిన నీలాంబరి పాత్ర చుట్టూనే కేంద్రీకృతమై ఉంటుందని ఆయన చెప్పడం సంచలనంగా మారింది. నీలాంబరి పాత్ర గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. రమ్యకృష్ణ చేసిన ఆ నెగటివ్ షేడ్ పాత్ర తమిళ, తెలుగు సినీ చరిత్రలోనే ఓ ఐకానిక్ విలన్ పాత్రగా నిలిచిపోయింది. ఆమె నటన, హావభావాలు, డైలాగ్ డెలివరీ ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకున్నాయి. అయితే మొదటి భాగంలో నీలాంబరి పాత్ర చనిపోతుంది. అలాంటప్పుడు సీక్వెల్‌లో ఆ పాత్ర ఎలా తిరిగి వస్తుంది? ఇది ఫ్లాష్‌బ్యాక్ ఆధారిత కథనా? లేక కొత్త కోణంలో కథను మలుస్తారా? అనే ప్రశ్నలు మొదలయ్యాయి.ఇక ఈ సీక్వెల్ విషయంలో దర్శకుడెవరు అనే అంశం కూడా ఆసక్తికరంగా మారింది. 'పడయప్ప'ను తెరకెక్కించిన దర్శకుడు కె.ఎస్. రవికుమార్ ప్రస్తుతం సినిమాలకు దూరంగా ఉన్నారు. అలాంటి ఒక క్లాసిక్ సీక్వెల్‌ను హ్యాండిల్ చేసే దర్శకుడిని ఎంపిక చేయడం చాలా కీలకమని సినీ వర్గాలు భావిస్తున్నాయి. అందుకే రజనీకాంత్ చేసిన ఈ ప్రకటన నిజంగా సీక్వెల్‌కు సంబంధించినదా? లేక రీ-రిలీజ్‌కు హైప్ తీసుకొచ్చే భాగమా? అనే చర్చలు జోరుగా సాగుతున్నాయి. ఈ వార్త తెలిసిన వెంటనే నెటిజన్లు పోస్టర్లు క్రియేట్ చేస్తూ హంగామా చేస్తున్నారు.ఏది ఏమైనా, ఐదు దశాబ్దాల రజనీకాంత్ సినీ ప్రయాణంలో ఎన్నో బ్లాక్‌బస్టర్లు ఉన్నా, 'నరసింహ' లాంటి సినిమాలు ఆయన్ని లెజెండ్‌గా మలిచాయని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు. ఇప్పుడు అదే మాస్ మ్యాజిక్ మరోసారి పెద్ద తెరపై సందడి చేయనున్న వేళ థియేటర్లలో భారీ సెలబ్రేషన్లు జరగడం ఖాయంగా కనిపిస్తోంది.

# శశిరేఖ పాటపై పేలుతున్న ఫన్నీ మీమ్స్



మెగాస్టార్ చిరంజీవి, నయనతార జంటగా నటించిన 'మన శంకర వరప్రసాద్ గారు' సినిమాలోని 'శశిరేఖ' పాట విడుదలైంది. ఈ పాట ప్రోమోలో వారిద్దరి సంప్రదాయ లుక్స్ ఆకట్టుకున్నాయి. అయితే, 'లిటిల్ హార్ట్స్' సినిమాలోని 'కాత్యాయని' పాటతో పోల్చుతూ నెటిజన్లు ఫన్నీ మీమ్స్ క్రియేట్ చేస్తున్నారు. 'మీసాల పిల్ల' పాటలాగే ఇది కూడా హిట్ అవుతుందని అభిమానులు భావిస్తున్నారు.

మెగాస్టార్ చిరంజీవి, నయనతార భార్యా భర్తలుగా నటిస్తున్న సినిమా 'మన శంకర వరప్రసాద్ గారు'. అనిల్ రావిపూడి డైరెక్ట్ చేస్తున్న ఈ ఫ్యామిలీ ఎంటర్టైనర్ లో విక్టరీ వెంకటేష్ స్పెషల్ క్యామియో చేస్తున్నారు. ఇప్పటికే ఈ చిత్రం నుంచి వచ్చిన 'మీసాల పిల్ల' సాంగ్ చార్ట్ బస్టర్ హిట్టయింది. ప్రచారంలో భాగంగా 'శశిరేఖ' అనే సెకండ్ సాంగ్ రిలీజ్ చేశారు. ఇలా పాట వచ్చిందో లేదో అలా మీమ్స్ రెడీ అయిపోయాయి. ఇప్పుడు సోషల్ మీడియాలో ఎక్కడ చూసినా 'శశిరేఖ' సాంగ్ మీమ్సే కనిపిస్తున్నాయి.

'శశిరేఖ' సాంగ్ ప్రోమోలో చిరంజీవి, నయనతార జోడీ ఆకట్టుకుంది. ఇద్దరూ సంప్రదాయ దుస్తుల్లో కొత్త జంటగా అందంగా కనిపించారు. పడవల్లో ప్రయాణిస్తూ ఇద్దరూ మాట్లాడుకున్నట్లుగా ఈ పాటని రూపొందించారు అనిల్ రావిపూడి. "శశిరేఖా ఓ మాట చెప్పాలి.. చెప్పాక ఫీల్ కాక" అని చిరు అంటుంటే.. "ఓ ప్రసాదూ, మొహమాటం లేకుండా చెప్పేసేయ్, ఏమి కాదు" అని నయన్ చెప్పడం ఈ ప్రోమోలో కనిపించింది. ఇది మెగా అభిమానులు ఆకట్టుకుంటుంటే.. ఎప్పటిలాగే యాంటీ ఫ్యాన్ ట్రోల్ చేస్తున్నారు. మీమ్ వీడియోలు చేసి వైరల్ చేస్తున్నారు.

మెగాస్టార్ చిరంజీవి, నయనతార భార్యా భర్తలుగా నటిస్తున్న సినిమా 'మన శంకర 'లిటిల్ హార్ట్స్' సినిమాలో కాత్యాయని సాంగ్ ఎంత పాపులర్ అయిందో చెప్పాల్సిన పనిలేదు. "కాత్యాయని భోంచేశావా" అని మౌళి.. "ఒరేయ్ అఖిల్.. ఇదేమి పాటరా" అంటూ శివానీ నాగారం పాడుకునే ఈ పాట థియేటర్లలో ప్రేక్షకులను పొట్టచెక్కలయ్యేలా నవ్వించింది. నిబ్బా నిబ్బీలు ఇలానే పాడుకుంటారంటూ సోషల్ మీడియాలో ఈ సాంగ్ ని తెగ వైరల్ చేశారు. ఇప్పుడు ఇదే పాటతో శశిరేఖ సాంగ్ ని కంపేర్ చేస్తూ.. మీమ్ రాయుళ్లు ఫన్నీ మీమ్స్ క్రియేట్ చేయడం స్టార్ట్ చేశారు.

చిరంజీవి, నయనతార ఇద్దరూ "కాత్యాయని భోంచేశావా" అని పాడుకున్నట్లుగా ఎడిట్ చేసిన ఈ ఫన్నీ వీడియోలు నవ్వు తెప్పిస్తున్నాయి. ఇక్కడ ఫన్నీ విషయం ఏంటంటే.. ఈ పాట శశి రేఖ సాంగ్ కి సరిగ్గా మ్యాచ్ అయింది. నిజంగానే చిరు, నయన్ కాత్యాయని పాట పాడుకుంటున్నట్లుగానే ఉంది. అందుకే ఇప్పుడు నెట్టింట ఎక్కడ చూసిన 'శశిరేఖ ఐ కాత్యాయని' వీడియోలే కనిపిస్తున్నాయి.

నిజానికి 'మీసాల పిల్ల' పాట విడుదలైనప్పుడు కూడా ఇదే విధంగా మీమ్స్ వచ్చాయి. చిరంజీవి ఇలాంటి సాంగ్ లో నటించడం ఏంటని ట్రోలింగ్ చేశారు. కట్ చేస్తే, ఆ పాట పెద్ద హిట్టయింది. యూట్యూబ్ లో కొన్ని వారాల పాటు ట్రెండింగ్‌లో ఉంది.



# సత్తా చాటిన ప్రగతి..


నటి ప్రగతి, నటనతో పాటు పవర్ లిఫ్టింగ్‌లోనూ సత్తా చాటుతున్నారు. టర్కీలో జరిగిన ఏషియన్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్‌లో ఇండియా తరపున నాలుగు మెడల్స్ గెలుచుకుని అంతర్జాతీయ స్థాయిలో మెరిశారు. డెడ్ లిఫ్ట్‌లో గోల్డ్, బెంచ్, స్క్వాడ్‌లలో సిల్వర్ సాధించి అందరినీ ఆశ్చర్యపరిచారు. 50 ఏళ్ల వయసులో ఆమె సాధించిన ఈ విజయాలు ఎందరికో స్ఫూర్తిదాయకం. నటి ప్రగతి గురించి సినీ అభిమానులకు ప్రత్యేక పరిచయాలు అవసరం లేదు. సౌత్ సినిమాలో క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా ఆమె తనకంటూ మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. ఎన్నో సినిమాల్లో వైవిధ్యమైన పాత్రల్లో నటించారు. తల్లిగా, అత్తగా, భార్యగా, సోదరిగా.. ఇలా అనేక సహాయ పాత్రల్లో మెప్పించారు. అయితే ఆమె ఓ వైపు యాక్టింగ్ చేస్తూనే, మరోవైపు క్రీడా రంగంలోనూ రాణించారు. పవర్ లిఫ్టింగ్‌లో అద్భుతమైన ప్రతిభ కనబరుస్తూ జాతీయ స్థాయిలో అదరగొట్టారు. ఇప్పుడు అంతర్జాతీయ స్థాయిలో సత్తా చాటారు.టర్కీలో జరిగిన ఏషియన్ ఓపెన్ అండ్ మాస్టర్స్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్-2025లో పాల్గొన్న ప్రగతి.. ఇండియా తరపున ఏకంగా నాలుగు మెడల్స్ సాధించారు. ఈ విషయాన్ని ప్రగతి ఇన్‌స్టా వేదికగా తెలియజేస్తూ పోస్ట్ పెట్టారు. డెడ్ లిఫ్ట్‌లో గోల్డ్ మెడల్.. బెంచ్, స్క్వాడ్ లిఫ్టింగ్‌లో రెండు సిల్వర్ మెడల్స్ గెలుచుకున్నారు. ఓవరాల్ గేమ్స్‌లో సిల్వర్ మెడల్ సాధించినట్లు ప్రగతి తెలిపారు. ప్రగతి పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. నెటిజన్లు ఆమెను అభినందిస్తూ శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.

"84 కిలోల పవర్ లిఫ్టింగ్ విభాగంలో, ప్రగతి గారు భారతదేశం తరపున రజత పతకం గెలుచుకున్నారు. ఇది నిజంగా మనందరికీ గర్వకారణమైన విషయం. ఆమె కేవలం నటి మాత్రమే కాదు. ఆమె చాలా మందికి, ముఖ్యంగా నేటి యువ తరానికి ఎంతో స్ఫూర్తిదాయకం. ఆమె అంకితభావం, కృషి, స్థిరత్వం, ఈ స్థాయికి చేరుకోవడానికి ఆమె ఎదుర్కొన్న కష్టాలు నిజంగా మమ్మల్ని గర్వపడేలా చేస్తాయి. హృదయపూర్వక అభినందనలు ఛాంపియన్ ప్రగతి గారు. మీరు మరింత బలాన్ని, మరింత శక్తిని చేకూర్చుకొని, మరెన్నో అద్భుతమైన విజయాలను సాధించాలని కోరుకుంటున్నాను" అని జబర్దస్త్ కమెడియన్ గెటప్ శ్రీను సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టాడు.

ఆంధ్రప్రదేశ్ ప్రకాశం జిల్లా ఒంగోలు ప్రాంతానికి చెందిన ప్రగతి.. డబ్బింగ్ ఆర్టిస్ట్‌గా కెరీర్ ప్రారంభించారు. 1994లో కె.భాగ్యరాజా స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిన 'వీట్ల విశేషంగా' అనే చిత్రంలో హీరోయిన్‌గా నటించారు. ఆ తర్వాత కొన్ని తమిళ, మలయాళ చిత్రాల్లో అలరించారు. తెలుగులో క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా బిజీగా మారిపోయారు. యాక్టింగ్ చేస్తూనే ఫిట్‌నెస్‌పై ఫోకస్ పెట్టారు ప్రగతి. రెగ్యులర్‌గా జిమ్‌లో వర్కౌట్స్ చేస్తూ ఉండేవారు. ఈ క్రమంలోనే పవర్ లిఫ్టింగ్ పై దృష్టి సారించారు. 2023లో పవర్ లిఫ్టింగ్ లోకి అడుగుపెట్టిన ప్రగతి.. అతి తక్కువ సమయం లోనే అసాధారణ విజయాలు సాధించారు. హైదరాబాద్ జిల్లా స్థాయి పోటీల్లో స్వర్ణ పతకం.. తెలంగాణ రాష్ట్ర స్థాయి ఛాంపియన్‌షిప్‌లో బంగారు పతకాన్ని కైవసం చేసుకున్నారు. బెంగళూరులో జరిగిన నేషనల్ లెవెల్ బెంచ్ ప్రెస్ ఛాంపియన్‌షిప్‌లో స్వర్ణం గెలుచుకున్నారు. ఆ తర్వాత 2024లో సౌత్ ఇండియన్ పవర్‌లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్‌లో రజత పతకం సాధించారు.

# మా పరిస్థితి అర్థం చేసుకోండి..

గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ , దర్శకుడు బోయపాటి శ్రీను కలయికలో తెరకెక్కిన భారీ చిత్రం ' అఖండ 2 ' అన్ని అడ్డంకులు తొలగించుకుని విడుదలకు సిద్ధమైంది. డిసెంబరు 5న థియేటర్లలో విడుదల కావాల్సిన ఈ సినిమా ఫైనాన్స్ సమస్యల కారణంగా అకస్మాత్తుగా వాయిదా పడటం అభిమానులను నిరాశపరిచింది. అయితే ఆర్థిక సమస్యలన్నింటినీ అధిగమించిన నిర్మాతలు తాజాగా డిసెంబర్ 12న వరల్డ్ వైడ్ రిలీజ్ చేయబోతున్నామని అధికారికంగా ప్రకటించారు. ఈ రిలీజ్ డేట్ ఫిక్స్ కావడంతో కొన్ని చిన్న సినిమాలు తమ విడుదలను వాయిదా వేసుకున్నాయి. భారీ సినిమాకు థియేటర్లు దొరకాలంటే చిన్న చిత్రాలు త్యాగం చేయాల్సి వచ్చిన పరిస్థితి ఇది. రిలీజ్ వాయిదా పడటంతో 'అఖండ 2' సినిమా మీద ఉన్న ఆసక్తి మరింత పెరిగిందని ట్రేడ్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.



డిసెంబర్ 12 రిలీజ్‌కు ముందు, డిసెంబర్ 11 రాత్రి 9 గంటలకు రెండు తెలుగు రాష్ట్రాల్లో పైడ్ ప్రీమియర్స్ భారీ స్థాయిలో ప్లాన్ చేశారు. మేకర్స్ మరికాసేపట్లో అడ్వాన్స్ బుకింగ్స్ కూడా ఓపెన్ చేయనున్నట్టు సమాచారం. ఇప్పటికే సాంగ్స్, టీజర్, ట్రైలర్‌కు వచ్చిన స్పందనతో సినిమాపై ఎక్స్‌పెక్టేషన్స్ నెక్స్ట్ లెవల్‌కి చేరాయని చెప్పాలి. బాలకృష్ణ పవర్‌ఫుల్ అవతారం, బోయపాటి మార్క్ మాస్ సీన్స్ ఈ సీక్వెల్‌లో ఇంకా ఎక్కువగా ఉంటాయన్న టాక్ అభిమానుల్లో ఉత్సాహాన్ని పెంచుతోంది. ఇదిలా ఉండగా, ఓవర్సీస్ మార్కెట్‌లో అఖండ 2కి కాస్త కఠిన పరిస్థితులు ఎదురవుతున్నాయి. ముందుగా డిసెంబరు 5 రిలీజ్‌ను దృష్టిలో పెట్టుకుని బుక్ చేసిన థియేటర్లను, విడుదల వాయిదా పడడంతో ఇతర హాలీవుడ్ సినిమాలకు కేటాయించేశారు. ఇప్పుడు డిసెంబర్ 12 రిలీజ్‌కు వచ్చేసరికి చాలా తక్కువ స్క్రీన్స్ మాత్రమే అందుబాటులో ఉన్నాయట. ఈ నేపథ్యంలో ఓవర్సీస్ డిస్ట్రిబ్యూటర్ అయిన మోక్ష మూవీస్ ప్రేక్షకులను ఉద్దేశించి కీలక ట్వీట్ చేసింది.

డిసెంబర్ 12 రిలీజ్‌కు ముందు, డిసెంబర్ 11 రాత్రి 9 గంటలకు రెండు తెలుగు రాష్ట్రాల్లో పైడ్ ప్రీమియర్స్ భారీ స్థాయిలో ప్లాన్ చేశారు. మేకర్స్ మరికాసేపట్లో అడ్వాన్స్ బుకింగ్స్ కూడా ఓపెన్ చేయనున్నట్టు సమాచారం. ఇప్పటికే సాంగ్స్, టీజర్, ట్రైలర్‌కు వచ్చిన స్పందనతో సినిమాపై ఎక్స్‌పెక్టేషన్స్ నెక్స్ట్ లెవల్‌కి చేరాయని చెప్పాలి. బాలకృష్ణ పవర్‌ఫుల్ అవతారం, బోయపాటి మార్క్ మాస్ సీన్స్ ఈ సీక్వెల్‌లో ఇంకా ఎక్కువగా ఉంటాయన్న టాక్ అభిమానుల్లో ఉత్సాహాన్ని పెంచుతోంది.

ఇదిలా ఉండగా, ఓవర్సీస్ మార్కెట్‌లో అఖండ 2కి కాస్త కఠిన పరిస్థితులు ఎదురవుతున్నాయి. ముందుగా డిసెంబరు 5 రిలీజ్‌ను దృష్టిలో పెట్టుకుని బుక్ చేసిన థియేటర్లను, విడుదల వాయిదా పడడంతో ఇతర హాలీవుడ్ సినిమాలకు కేటాయించేశారు. ఇప్పుడు డిసెంబర్ 12 రిలీజ్‌కు వచ్చేసరికి చాలా తక్కువ స్క్రీన్స్ మాత్రమే అందుబాటులో ఉన్నాయట.



# సీరియస్ మోడ్‌లోకి అనుదీప్...

కామెడీ చిత్రాలతో గుర్తింపు తెచ్చుకున్న దర్శకుడు కె.వి. అనుదీప్, తొలిసారిగా సీరియస్ కథాంశంతో సినిమా తెరకెక్కించేందుకు సిద్ధమవుతున్నట్టు సమాచారం. పిట్టగోడ, జాతి రత్నాలు లాంటి చిత్రాలతో హాస్య దర్శకుడిగా పేరు తెచ్చుకున్న ఆయన, ప్రస్తుతం విశ్వక్ సేన్ హీరోగా తెరకెక్కుతున్న ఫంకీ సినిమా పనుల్లో ఉన్నారు. ఈ సినిమా విడుదల అనంతరం, అనుదీప్ సీరియస్ డ్రామాపై దృష్టి పెట్టనున్నారని తెలుస్తోంది. ఈ ప్రాజెక్ట్‌లో నేషనల్ క్రష్ రష్మిక మందన్న లీడ్ రోల్‌లో నటించే అవకాశముందని ప్రచారం జరుగుతోంది.

టాలీవుడ్‌లో ప్రస్తుత జనరేషన్లో నవ్వుల పర్వానికి కొత్త నిర్వచనం ఇచ్చిన దర్శకుల్లో కె.వి. అనుదీప్ పేరు తప్పకుండా చెప్పుకోవాల్సిందే. తొలి ప్రయత్నంగా 'పిట్టగోడ' లాంటి సాఫ్ట్, డీసెంట్ కథతో దర్శకుడిగా పరిచయమైన అనుదీప్, ఆ తర్వాత తీసిన 'జాతిరత్నాలు' ద్వారా ఒక్కసారిగా ఇండస్ట్రీ దృష్టిని తన వైపు తిప్పుకున్నారు. ఆ సినిమా సృష్టించిన హాస్యపు ప్రభంజనం బాక్సాఫీస్‌ను షేక్ చేయడమే కాకుండా, ప్రేక్షకుల మదిలో ఇప్పటికీ తాజాగానే నిలిచిపోయింది. డైలాగ్ రైటింగ్, సిట్యుయేషనల్ కామెడీ, క్యారెక్టర్ బిహేవియర్ అన్నిట్లోనూ అనుదీప్ చూపించిన స్టైల్ అతడిని కామెడీకి కేరాఫ్ అడ్రస్‌గా నిలబెట్టింది. 'జాతిరత్నాలు' విజయానంతరం భారీ అంచనాలతో శివ కార్తికేయన్‌తో తెరకెక్కించిన 'ప్రిన్స్' ఆశించిన స్థాయిలో ఆకట్టుకోలేకపోయింది. ఆ ఫలితం అనుదీప్ కెరీర్‌పై ప్రశ్నార్థకంగా మారకపోయినా, తదుపరి ప్రాజెక్ట్ విషయంలో ఆయన మరింత జాగ్రత్తగా వ్యవహరిస్తున్నారనే మాట వినిపించింది. ప్రస్తుతం విశ్వక్ సేన్, కయాదు లోహర్ జంటగా తెరకెక్కుతున్న ' ఫంకీ ' సినిమాని అనుదీప్ తెరకెక్కిస్తున్నాడు. ఈ సినిమా క్రిస్మస్ కానుకగా విడుదల అవుతుందనే ప్రచారం జరిగినా, సరైన ప్రమోషన్స్ లేకపోవడంతో రిలీజ్ వాయిదా పడినట్లు సమాచారం. అయితే త్వరలోనే ఈ సినిమా విడుదల తేదీ ఖరారయ్యే అవకాశం ఉందని సినీ వర్గాలు చెబుతున్నాయి. ఈ ప్రాజెక్ట్‌కు మరింత బజ్ తెచ్చింది నేషనల్ క్రష్ రష్మిక మందానా పేరు. అనుదీప్ దర్శకత్వంలో తెరకెక్కే ఈ సీరియస్ సినిమాలో రష్మిక లీడ్ రోల్ పోషించనుందనే సమాచారం టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా మారింది. టాలీవుడ్‌తో పాటు బాలీవుడ్‌లోనూ బిజీగా ఉన్న రష్మిక, గ్లామర్ పాత్రలకే పరిమితం కాకుండా, బలమైన ఎమోషనల్ షేడ్స్ ఉన్న క్యారెక్టర్స్‌ను ఎంచుకుంటూ ముందుకెళ్తోంది. ఇటీవల చేసిన పాత్రలు, పెర్ఫార్మెన్స్ పరంగా ఆమె స్థాయిని మరో మెట్టు పైకి తీసుకెళ్లాయి. ఇప్పుడు కామెడీ డైరెక్టర్‌గా గుర్తింపు పొందిన అనుదీప్, తన తొలి సీరియస్ సినిమా కోసం రష్మిక లాంటి టాలెంటెడ్ ఆర్టిస్ట్‌ను ఎంచుకోవడం కలిసిరా వొచ్చని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు.





Udayam :- printed.Editor ,Pblished and owendBy M.chandrasekher.plat no12journalistcolany.near B.t.r.Nagar.vartha office Back said k.g.Road.kurnool.andrapradesh.pin518001.Printed At Uttejitha printers.Kurnool.Ap cell.9000313849. RNI Aptel2015/62159.